ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, జనవరి 23, 2014

13 వ శా. స. XII – III సమావేశం, వాల్యూం -- VII నంబరు -- 6

శక సంవత్సరం – 1935, మాఘం – 3

**THURSDAY, THE 23rd JANUARY, 2014**

**13 L.A. XII - III SESSION, VOL— VII No. - 6**

**3 - Magha, 1935 - S.E.**

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి ఆర్. వనితా రాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా.( శ్రీమతి) వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవ రావు<br>శ్రీ కె. వెంటేశ్వర రావు<br>శ్రీ డి. జగన్ మోహన్ రావు<br>శ్రీ బి. ప్రభాకర రావు<br>శ్రీమతి కె. భారతి<br>శ్రీమతి డి. విజయ కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

## ఆంధ్రప్రదేశ్  శాసన సభ  చర్చలు

## అధికార  నివేదిక

**( 13వ శాసన సభ )**

**(12వ  సమావేశపు మూడవ సమావేశము :   పందొమ్మిదవ రోజు)**

**గురువారము, జనవరి 23, 2014**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు
3. భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (కొనసాగింపు)
4. సభా కార్యక్రమము
5. భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (కొనసాగింపు)
6. ప్రకటన
భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నుండి వచ్చిన సమాచారం గురించి
7. సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

-------

NI/ASV

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**గురువారం, జనవరి 23, 2014**

* * *

(ఉదయం 9.00 గంటలకు సభ సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(వైఎస్ఆర్‌సిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి We demand voting for Telangana, విభజన బిల్లుపై వెంటనే ఓటింగ్ నిర్వహించాలి అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః వాయిదా తీర్మానాలు

సమైక్యాంధ్ర, తెలంగాణా ఉద్యమాల నేపద్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చర్చను కోరుతూ శ్రీకె. నారాయణరెడ్డిగారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

రాష్ట్ర విభజన బిల్లుపై సభ్యుల అభిప్రాయం కోరూతూ వెంటనే ఓటింగ్ నిర్వహించడం గురించి శ్రీమతి వై.ఎస్. విజయమ్మగారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైంది.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు విభజన బిల్లుపై ఓటింగ్ నిర్వహించాలి, we want voting, ఓటింగ్‌పై స్పష్టత ఇవ్వాలి అని నినాదాలు చేయసాగారు.)

ఈ రోజు సభ్యులందరికీ మాట్లాడే అవకాశం కల్పించాలనే ప్రయత్నం చేస్తున్నాము. దయచేసి సహకరించాలి. మీ అభిప్రాయాలను రెండు, మూడు నిమిషాలలో వ్యక్తపరచండి. అదనంగా సమాచారం ఇవ్వాలనుకుంటే వ్రాతపూర్వకంగా ఇవ్వండి. అవి కూడా పరిగణనలోకి తీసుకుంటాము. Please resume your respective seats.

మీ సభ్యులు కూడా చర్చలో పాల్గొనండి. మీ సభ్యులకు కూడా అవకాశం దొరుకుతుంది. ప్రతి రోజూ ఈ విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు.

(పోడియం వద్దనున్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు We want voting, ఓటింగ్‌పై స్పష్టత ఇవ్వాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

Every day you should not obstruct House like this. ప్రతి రోజూ కావాలని సభను ఈ విధంగా అడ్డుకోవడం కరెక్ట్ కాదు. This is not correct. Let the discussion go on. Kindly resume your seats.

MR. SPEAKER: Now, the House is adjourned for 15 minutes.

**(The House then adjourned at 9-03 AM for 15 minutes)**

ఉ.9.30 BVR-NI

**(AFTER THE BREAK, THE HOUSE REASSEMBLED AT 9.30 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

MR.SPEAKER: All the Papers included in the agenda are deemed to have been laid on the Table.

"A copy of the Action Taken Report on the Recommendations of the Third State Finance Commission, as required under Section 241 (2) of the Andhra Pradesh Panchayat Raj Act, 1994.

MR. SPEAKER: Yes – now in order to accommodate every member in the debate over the Bifurcation Bill, I want to give an opportunity to each Member of the House. Just like in Zero Hour, every Member should complete his speech within two to three minutes. Please cooperate with the Chair.

(Interruptions)

గౌరవ సభ్యులు ఎవరైతే చర్చలో పాల్గొనలేకపోయారో వాళ్లందరికీ క్లుప్తంగా రెండు లేక మూడు నిమిషాల అవకాశం ఇవ్వాలని వివిధ పక్షాల నేతలతో నేను మాట్లాడాను. ఆ విధంగా అవకాశం ఇస్తాను.

## భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ

శ్రీ ఎమ్. విజయ ప్రసాద్ (విశాఖపట్నం-పశ్చిమం): అధ్యక్షా, ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. గౌరవ రాష్ట్రపతిగారి ద్వారా పంపబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ -2013 చట్టానికి సంబంధించిన ముసాయిదా బిల్లును గౌరవ సభాపతి గారు సభ ముందు ఉంచిన నేపథ్యంలో సమైక్యాంధ్రప్రదేశ్ స్ఫూర్తికి కట్టుబడి ఉన్న వ్యక్తిగా ఈ ముసాయిదా బిల్లును వ్యతిరేకిస్తున్నాను. మా ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, ఈ రాష్ట్ర విభజన బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. 13వ శాసనసభలో నేను సభ్యునిగా ఉన్న సమయంలో ఈ బిల్లు రావడం చాలా బాధాకరము, దురదృష్టకరము. ఈ బిల్లులో రాష్ట్ర ప్రజల మనుగడకు, అభివృద్ధికి ఆటంకం కలిగించే అంశాలున్న నేపథ్యంలో దీనిని ఎంతమాత్రం నేను సమర్థించలేను. ఎప్పుడైనా ఒక రాష్ట్ర విభజన జరగాలంటే అది వివక్షతకు గురి అయితే మాత్రమే విభజన జరుగుతుంది. ఉత్తరాంధ్రలో విశాఖపట్నంలోని పశ్చిమ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న

శాసనసభ్యుడిగా ఉన్నాను. అక్కడ స్వాతంత్ర్యం రాక ముందు పరిస్థితులు ఏవైతే ఉన్నాయో ఆ పరిస్థితులు మాత్రమే ఉన్నాయని అక్కడ ఈనాటి వరకు ఏ అభివృద్ధి సాధించలేదు. దానికి కారణం పాలకులే.

ప్రధానంగా సీమాంధ్రలో 972 కిలోమీటర్ల కోస్ట్ ఉంది. అందులో ఉత్తరాంధ్ర 450 కిలోమీటర్ల కోస్ట్ విషయంలో ఎటువంటి దృష్టి పెట్టలేదు. అందువల్ల అక్కడ అభివృద్ధి లేదు. అలాగే ఇప్పటికీ రైతులు వర్షాధారం మీద ఆధారపడి పంటలు పండిస్తున్నా. సుజల స్రవంతి అనే ప్రాజెక్ట్ ఇరిగేషన్ వాళ్లు తయారు చేయడం జరిగింది. ఈ రోజు వరకు ఆ ప్రాజెక్టుకు సంబంధించి ఎటువంటి పనులు ప్రారంభం కాలేదు. హాస్పిటల్స్ విషయంలో ఎటువంటి అభివృద్ధి లేదు. ఏరకమైన అభివృద్ధి లేకుండా వివక్షతకు గురికావడం చాలా బాధాకరము. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా ఒక రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయమని రిప్రజంటేషన్స్ ఇవ్వడం జరిగింది. దీని విషయమై ఎమ్‌పిలు, ఎమ్ఎల్ఎలు స్వయంగా ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడడం జరిగింది. కాని ఈ రోజు వరకు రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసే పరిస్థితి లేదు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఎగ్జామ్స్‌కు సంబంధించి విద్యార్థులు భువనేశ్వర్ వెళ్లి పరీక్ష వ్రాయవలసి వస్తోంది. అక్కడికి మన వాళ్లు వెళితే భువనేశ్వర్ వాళ్లు రాళ్లతో కొట్టిన పరిస్థితి నెలకొంది. దానిని పరిగణనలోనికి తీసుకొని రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. ఇప్పటి వరకు అమలు జరగలేదు. ఉత్తరాంధ్ర ప్రాంతం అనేక రకాలుగా వెనుకబడి ఉంది.

అంతేకాక పోర్టు కూడా స్వాతంత్ర్యానికి పూర్వమే వచ్చింది. శ్రీ కె. తారక రామారావు మాట్లాడుతూ విశాఖపట్టణానికి ఒక రోడ్డు కూడా సరిగా లేదని అన్నారు. ఇటు నుండి ఒక లారీ వెళితే, అటు నుండి ఒక లారీ కూడా రాదని ఆయన అన్నారు. సరైన రోడ్లు లేవు, కాని పోర్టు ఉంది. ఆ వివక్షత వల్ల అక్కడున్న ప్రజలందరం కూడా వెనుకబడి ఉన్నాము. మాకు న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని మా మనోభావాలను గౌరవించే విధంగా మమ్ములను ఇబ్బంది పెట్టకుండా ఉండాలి.

హైదరాబాద్ మన రాష్ట్ర కేంద్ర బిందువని పొలిటికల్‌గానే కాకుండా, ప్రపంచంలోనే అత్యంత సుందరమైన సిటీగా పేరొందింది. అలాంటి హైదరాబాద్ ఆ పరిస్థితికి రావడానికి కారణం ఎనిమిదిన్నర కోట్ల ప్రజానీకం హైదరాబాదు మీద దృష్టి పెట్టడడమే. ఇప్పుడు ఎవరు ఎక్కడైనా ఉండవచ్చని అంటున్నారు. మన వాళ్లు బెంగుళూరులో, ఢిల్లీలో, ముంబాయిలో , యు.ఎస్.లో ఉన్నారు. మన ఇంటిలో మనం ఉంటే ఎలా ఉంటుంది, అద్దె ఇంట్లో ఉంటే ఎంత తేడా ఉంటుందో అలాగే ఉంటుంది. ఇప్పుడు రాష్ట్రంలోని సీమాంధ్ర ప్రజానీకం హైదరాబాదు మాది అని హైద్రాబాద్‌కి వస్తున్నారు. అలాగే తెలంగాణ వాళ్లు కూడా విశాఖపట్నం మాది, మా బీచ్‌లో ఎంజాయ్ చేద్దామనే ఉద్దేశ్యంతో వస్తుంటారు. విభజన జరిగితే ఆ విధమైన భావన ఇరు ప్రాంత

ప్రజల్లో ఉండదు. బెంగుళూరు, చెన్నై వెళితే ఎలాంటి భావన ఉంటుందో విభజన జరిగితే రేపు ఆ విధమైన భావనే ఉంటుంది.

విభజన బిల్లులో అనేక లోపాలున్నాయి. ఎక్కడా క్లారిటీ లేదు. క్లారిటీ లేనప్పుడు ప్రజలకు మేము ఏమి సమాధానం చెప్పాలి? ప్రజలడిగే ప్రశ్నలకు మేము సమాధానం చెప్పే పరిస్థితిలో లేము. అందుకని రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలని మీ ద్వారా కోరుతున్నాను. మాకు ప్రధానంగా కొన్ని డిమాండ్సు ఉన్నాయి. మీరు టైమ్ ఇవ్వడం లేదు. అవి వ్రాతపూర్వకంగా అందిస్తాము. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని కొనసాగించాలని కోరుతూ, సమైక్యాంధ్రప్రదేశ్‌కు కట్టుబడి ఉంటూ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. ఈ ముసాయిదా బిల్లుపై నా అభిప్రాయాలను సభాధ్యక్షుల వారికి వ్రాతపూర్వకంగా తెలియ చేస్తున్నాను. వాటిని కూడా పరిగణనలోనికి తీసుకోవాలని కోరుతున్నాను.

(ఈ దశలో వైఎస్ఆర్‌సిపి సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAER: Yes your views in the form of written statement will be formed part of the proceedings.

(Interruptions)

(At this juncture, the Members of YSRCP, came to the Podium and started raising the slogans such as "We want Voting")

You con't do like this repeatedly do this. I will give an opportunity to your Leader. I know the procedure. I will give mike to Smt. Y.S. Vijayamma. Yes. K.Taraka Rama Rao garu.

(Interruptions)

Even before you came to the House, Sri K. Taraka Rama Rao garu has raised some Point of Order.

SRI K.TARAKA RAMA RAO(Sirisilla): Mr. Speaker, Sir, I would like to seek your ruling. I am quoting the Sub Clause (2) Rule 325 of the Rules of Procedure and Conduct of Business in the House – except in the exercise of right of reply or as otherwise provided by these rules no Member shall speak more than once on any motion except with the permission of the Speaker. మీ నుండి నేను కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న ప్రసంగాన్ని ప్రారంభించారు. మీరు ఇప్పుడు విజయప్రసాద్‌గారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. అంటే, ఇప్పుడు ముఖ్యమంత్రిగారి ప్రసంగం పూర్తి అయిందని అర్థం చేసుకోవాలా? ఇంకో రకంగా అర్థం చేసుకోవాలా అనే దానిపై వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి ప్రసంగం పూర్తి అయింది, వేరే సభ్యులు ప్రసంగించవచ్చు అంటే తప్పకుండా క్లారిఫికేషన్ అడగడానికి మాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, I have made an announcement to the House that I will facilitate all the Members who are not hither to participated at all in this debate. వాళ్లకు అవకాశం ఇస్తాము. చాలా మంది సభ్యులు మాట్లాడడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఎక్కువ మంది సభ్యులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము.

(Interruptions)

The Chief Minister will continue his speech.

శ్రీమతి వై.ఎస్. విజయలక్ష్మి (పులివెందుల): వ్యక్తిగతంగా తీర్మానం ఇచ్చాను. ముఖ్యమంత్రిగారు తీర్మానం పెట్టినా కూడా ఓటింగ్‌కు అలౌ చేస్తామని అన్నారు. ఓటింగ్‌కు అలౌ చేస్తున్నారా, లేదా? ఈ రోజు సమావేశాల ఆఖరి రోజు అని అంటున్నారు. ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ వస్తుందో లేదో కూడా తెలియని పరిస్థితి. లోపల ఏమి జరుగుతుందో బయటి వారికి అసలు తెలియడం లేదు. దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. రూల్ –77, 78 క్రింద కూడా మీకు ఇచ్చాము. దాని మీద కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాము.

ఉ.9.40 RSS/MAR

MR.SPEAKER: From the TDP Prabhakar garu..

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "ప్రభుత్వాన్ని స్పష్టతనివ్వమనండి సార్" అంటూ తమ స్థానాల్లో నిలబడి అంతరాయం కలిగించసాగారు)

మీరు కూర్చోండి నేను సమాధానం చెబుతాను.

శ్రీమతి భూమా శోభా నాగి రెడ్డి : (మైక్ లేకుండా) శాసనసభలో స్పష్టత లేదు సార్.

మిస్టర్ స్పీకర్ : స్పష్టత ప్రతీ సభ్యుడికీ ఉంది. బీఏసీలో ఉన్న సభ్యులందరికీ ఒక నోట్‌ను సర్క్యులేట్ చేశాము. ఈ విషయాన్ని సభలో ఏ విధంగా చర్చించాలనే విషయంలోనూ తదనంతరం సభ్యుల యొక్క హక్కుల గురించి, ఇతర రాష్ట్రాల్లో జరిగిన ప్రాక్టీసుల గురించి, అన్నీ విషయాలను సమగ్రంగా ఒక నోట్ రూపంలో మీకు అందజేయడం జరిగింది. దయచేసి ఆ నోట్‌ను మీరు చదువుకోండి. ఇంకా దీని పైన ఎటువంటి అనుమానాలున్నా కూడా ప్రతి రోజు మీ అనుమానాలను నివృత్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. అయినా ఇంకా మీకు అనుమానాలు ఉన్నాయంటే I can't help more than this. Yes Prabhakar garu…

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి సభలో అంతరాయం)

SRI K.TARAKA RAMA RAO : Thank you sir.

(అంతరాయం)

(శ్రీమతి వై.ఎస్.విజయలక్ష్మి గారికి అవకాశం ఇవ్వాల్సిందిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

శ్రీ కాపు రామచంద్రారెడ్డి : (మైక్ లేకుండా) సిఎం గారి స్పీచ్ పూర్తయిన తర్వాత అందరికీ మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు, మాకు కూడా అవకాశం ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ : అప్పుడు సభలో మీరు లేరు కదా! సభలో కూర్చోండి, సభలో ఉండి చర్చలో పార్టిసిపేట్ చేయడం మీరు అలవాటు చేసుకోండి.

విజయమ్మ గారు అడిగిన పాయింట్ మీద మరొకసారి నేను స్పష్టంగా చెబుతాను, మీరు దయచేసి మీ స్థానాల్లో కూర్చోండి.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

I have already advised the members. బీఏసీలో అన్ని పక్షాలకు సంబంధించిన సభ్యులందరం కూర్చొని ఈ విషయాలపై చర్చించాము. అన్ని విధాలా ఆలోచించి సమగ్రమైన సమాచారంతో శాసనసభ నుండి ఒక నోట్‌ను మీకు అందిజేయడం జరిగింది. మీకు ఎటువంటి అనుమానాలు ఉన్నప్పటికీ, ఆ అనుమానాలను నివృత్తి చేయడానికి అనేక సందర్భాల్లో నేను ప్రయత్నం చేశాను. సభలో ఉన్న సభ్యులందరికీ కూడా, వాళ్లకు ఉన్న హక్కులు, వారికి ఉన్న వెసులుబాటును గురించి సభ్యులందరూ తెలుసుకున్నారు, దయచేసి మీరు కూడా తెలుసుకోండి. ఏ సందర్భంలో మీ హక్కులను ఉపయోగించుకోవాలనే దాని పైనా ఇంకా సమగ్రంగా తెలుసుకోవాలంటే ఒకసారి శాసనసభ కార్యదర్శి గారి దగ్గర గానీ, ఇతర నాయకుల దగ్గర గానీ వెళ్లి కూర్చోవచ్చు. ఇటువంటి సమాచారం సభ్యులందరికీ అందుబాటులో ఉంటుంది. కాబట్టి ఇటువంటి అనుమానాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెచ్చుకోకండి. సభా సమయాన్ని వృధాకాకుండా మీరు కూడా చర్చల్లో పాల్గొనండి. అందరికీ అవకాశం దొరుకుతుంది.

SRI T.PRABHAKARA RAO (Nandigama): In the inception, I am quite against the A.P.Re-Organization Bill, 2013. One American Journalist by name, Morris George Pope in the year 1902 said, “United we stand, divided we fall”. The great enthusiar of a nation said, “the union of lakes and the union of States and the unity of hearts and the unity of heads kept us united”.

We have to re-think over this matter or over these few lines. What the late poet said and one of the dynamic poets of our nation said “where the mind is without fear and the head is held high where knowledge is free and where the world has not been broken, where words come out from the depth of truth into the heaven of freedom.........”

(INTERRUPTIONS)

What is the spirit of these two poems? If we think over the two poems “United we stand, divided we fall”. We have seen China War in the year 1962 and also Pakistan war. If it is necessary, we have to donate tonnes of blood and flesh for the country. So, I want to quote a view of a linguistic State. All these views are engraved in a book “The Social Philosophy of Dr.Ambedkar”. What he said, “The structure and organization of the State should be based on facts or the actual circumstances which are prevalent in a society. The State should consider as to what is wrong and what is right in the existing social conditions. In fact, the State and the Government become intense, concepts only in relation to the actual conditions of society. Ambedkar after a realistic analysis of the problem of linguism and its implications arrived at some definite conclusion considering the structure and organization of States the component units of the Indian federation. So, our next task is to seek to understand this aspect of his political thoughts. What is the social philosophy regarding the State?

(INTERRUPTIONS)

MR.SPEAKER: Prabhakar Garu, anything you want to add, you please give your speech in writing. You can send your speech in writing. That will go into the record.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

You want this to continue or not, you tell me. If Members help the Chair only, the Chair can run the House. We have agreed that every Member would speak for 3-4 minutes at the maximum. I have requested the Member to please give his views in writing and it will form part of the proceedings.

SRI T.PRABHAKAR RAO: There are so many lapses and lacunae in the Bill. It should be thrown away. This Bill should be sent back to the President of India. Sir, Seemandhra people depend upon water and their main source is water. The Brijesh Kumar Tribunal gave verdict against us. So, without water we cannot live. Our agriculture and our livelihood mainly depends upon water and the Bill is quite against the wishes of the Seemandhra people. So, Sir we are totally against this Bill which is irrational, unconstitutional and undemocratic.

MR.SPEAKER: Anything you want to add Prabhakar Garu, you please send it in writing. Yes, Komatireddi Venkat Reddy Garu.

ఉ. 9.50 KV/RSS

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః అధ్యక్షా, ఈ బిల్లును రాష్ట్రపతి గారు మనకు రెఫర్ చేయడం జరిగింది. వారు పంపిన లేఖలో ఉన్న సారాంశమేమిటంటే the Bill has been referred by the President to the Legislature of the State for expressing its views. అలాగే కాన్స్టిట్యూషనల్‌లో లెజిస్లేచర్ అంటే ఆర్టికల్ -168లో స్పష్టంగా చెప్పిన ప్రకారం గవర్నర్, ఉభయ సభలు. అదే విధంగా కాన్స్టిట్యూషన్‌లోని ఆర్టికల్-189 ప్రకారం voting both in the

Houses, powers of Houses, the Act notwithstanding the vacancies and quorum. It has been clearly stated in this.

"Save as otherwise provided in the Constitution all questions at any sitting of a House of the Legislature of a State shall be determined by the majority of the votes of the Members present and voting other than the Speaker or the Chairman…..

MR.SPEAKER: You have already read it several times.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: అధ్యక్షా, మేం అప్పీల్ చేసేది ఏమిటంటే మా సహచరులైన వై.ఎస్.ఆర్.సి.పి సభ్యులు రోజూ సభకు రావడం, ఇక్కడ కాసేపు మాట్లాడటం, తరువాత సభ నుంచి వెళ్లిపోవడం, ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు సభ్యులమైన మనకు ఉన్నాయి. మనం సభలో ఉండి పట్టుబట్టాలి గానీ, సభ నుంచి ప్రతిరోజూ వెళ్లిపోయి ఈ రకంగా చేయొద్దని వారిని కోరుతున్నాను. నేను నా సహచర సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. ఈ బిల్లు రాష్ట్ర విభజనకు సంబంధించిన అత్యంత ప్రాధాన్యత కలిగిన బిల్లు కాబట్టి అన్ని పార్టీల సభ్యులు సభలో కూర్చొని ఎవరైతే ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉన్నారో వారి వారి వాదనలను వినిపించి రాష్ట్రపతి గారు పంపించిన బిల్లును ఓటింగ్ కోసం పట్టుబట్టి ఓటింగ్‌లో పాల్గొనాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, Komatireddi Venkat Reddy Garu.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి(నల్గొండ): అధ్యక్షా, ఈ బిల్లుపై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ 2013 పునర్వ్యవస్థీకరణ ముసాయిదా బిల్లును సమర్థిస్తూ దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి, అలాగే యూపీఏ ఛైర్‌పర్సన్, మా నాయకురాలైన సోనియాగాంధీ గారికి మా తెలంగాణ ప్రజల పక్షాన అదే విధంగా మా నల్గొండ జిల్లా ప్రజల పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సభలో ఉన్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, అలాగే ముఖ్యమంత్రి గారు, వై.ఎస్.ఆర్.సి.పి సభ్యులు మరియు మిగిలిన ప్రతిపక్ష సభ్యులు ఈ బిల్లుకు సహకరించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించాలని మిమ్మల్నందరినీ కోరుకుంటున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్న సభలో మాట్లాడుతూ విభజన బిల్లును వ్యతిరేకిస్తున్నానన్నారు. వారు ఆ మాటను ముఖ్యమంత్రి గారి హోదాలో చెప్పారా, లేదంటే పీలేరు ఎమ్మెల్యేగా చెప్పారా అనేది స్పష్టం చేయాలని మా మిత్రుడు జానారెడ్డి గారు అడిగిన విషయాన్నే నేను కూడా అడుగుతున్నాను. ఎందుకంటే ప్రజలకు తప్పుడు సమాచారం పోతున్నది. మేం ఇందులో బాధ్యులం కాదల్చుకోలేదు. మేం చాలా సందర్భాలలో కిరణ్ కుమార్ రెడ్డి గారు సీమాంధ్రకు మాత్రమే ముఖ్యమంత్రి, తెలంగాణకు ముఖ్యమంత్రి లేదని చెబుతున్నాము.

మిస్టర్ స్పీకర్: దయచేసి బిల్లుపైన మాట్లాడండి. బిల్లుపై అందరు సభ్యులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని అనుకున్నాం.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి: అధ్యక్షా, డిసెంబర్,9వ తేదీన తెలంగాణ గురించి ప్రకటన వచ్చి ఆగిపోయిన తరువాత మా సోదరుడు శ్రీకాంతాచారి మొదలుకొని ఎంతో మంది తెలంగాణ యువకులు బలిదానాలు చేసుకున్నారు. తెలంగాణ విభజనను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నదనే అభిప్రాయంతో నేను నా మంత్రి పదవిని కూడా వదులుకున్నాను. అందువల్ల నాకు మాట్లాడేందుకు కొంచెం ఎక్కువ సమయం ఇవ్వాలి. నేను టెక్నికల్ విషయాలల్లోకి పోను. ఎందుకంటే మా చీఫ్‌విప్ గారు, రాజేందర్ గారు, కె.తారక రామారావు గారు మాట్లాడినప్పుడు సంబంధిత లెక్కలన్నీ చెప్పారు.

MR.SPEAKER: Venkat Reddy Garu, I have already announced from the Chair. చాలా మంది సభ్యులు ఆవేదనతో ఉన్నారు. వారి అభిప్రాయాలను వ్యక్తపర్చలేకపోతున్నారు కాబట్టి ప్రతి ఒక్క సభ్యుడికి మూడు నిమిషాల సమయం కేటాయించుకునే విధంగా నిర్ణయం తీసుకున్నాం. దయచేసి మీరందరూ సహకరించండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి: అధ్యక్షా, త్వరగానే ముగిస్తాను. నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మా తెలంగాణ ప్రాంతానికి చెందిన నిజామాబాద్, కరీంనగర్, మరియు మెదక్ జిల్లాల ఎంపీలు 1952లో మాట్లాడిన విషయాల గురించి చెప్పారు. రూల్స్ ప్రకారం ఒక హౌస్‌లో మాట్లాడిన అంశాలను ఇంకొక హౌస్‌లో రెఫర్ చేయకూడదు. అప్పటి పరిస్థితులను బట్టి ఆరోజు రాష్ట్రం కలిసుండాలని కోరుకోవచ్చు కానీ సీమాంధ్రులు మమ్మల్ని దోచుకుంటారు, మోసం చేస్తారని వారు ఊహించకపోవచ్చు. ఇప్పుడు పైలోకంలో ఉన్న వారి ఆత్మలు ఘోషిస్తుంటాయి. దానితోబాటుగా ఉద్యోగులకు సంబంధించి అన్నీ తప్పుడు లెక్కలు చెప్పారు, దానిని మేమందరం ఖండిస్తున్నాం.

నాగార్జునసాగర్ డ్యాం కట్టడానికి నల్గొండ జిల్లా ప్రజలు, శ్రీశైలం డ్యాం కట్టడానికి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు 70,000 ఎకరాల భూమిని కోల్పోయారు. తెలంగాణ ప్రజలు మంచివారు కాబట్టే వారి భూములను కోల్పోయారు. మా నల్గొండ జిల్లా ప్రజల మీద ప్రేమతో ఒక సభాపతిగా మీరెన్నో సార్లు మా జిల్లాను పర్యటించి మాకు రీసెర్చ్ సెంటర్లను మంజూరు చేయించారు, మా నల్గొండ జిల్లా ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ మర్చిపోరు.

ఇప్పటికి కూడా మా నల్గొండ జిల్లాలోని ఏ గ్రామానికి వెళ్లి చూసినా 30 సంవత్సరాల వయసు ఉన్నవారు కూడా 70, 80 సంవత్సరాల వయసు ఉన్నవారి మాదిరిగా కనబడతారు. అంతే కాకుండా వారి కాళ్లు, చేతులు కూడా వంకర్లుపోతున్నాయి. వారు కూలీ పని కూడా

చేసుకోలేని పరిస్థితి. ప్రపంచంలోని ఏ దేశానికైనా వెళ్లి 'మాది నల్గొండ జిల్లా' అని చెబితే ఫ్లోరైడ్ జిల్లానా అని అంటారు.

నేను నల్గొండ జిల్లా నుంచి మూడు సార్లు ఎన్నికై మంత్రిగా కూడా పనిచేసినందుకు నేను సిగ్గుతో తలదించుకుంటున్నాను. హైదరాబాదు పక్కన ఉండే నల్గొండ జిల్లాకు తాగునీరు ఇవ్వలేని సీమాంధ్ర పాలకులు మా తెలంగాణకు ఏం చేస్తారని అడుగుతున్నాను. ఇప్పటికి కూడా మర్రిగూడెం, నాంపల్లి మండలాలలో ప్రజలు ఫ్లోరైడ్‌తో బాధపడుతున్నారు. మీరు మళ్లీ ఒకసారి మా జిల్లాను పర్యటించి స్వయంగా సమస్యల గురించి తెలుసుకోవాలని కోరుతున్నాను. ముందుగా ప్రజలకు త్రాగునీరు ఆ తరువాత అన్నం పెట్టాల్సిన బాధ్యత పాలకులదే.

శ్రీశైలం డ్యాం నిర్మాణానికి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల భూములు సేకరించి నిర్మాణం పూర్తయిన తరవాత పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు 180 టి.ఎం.సిల నీటిని తీసుకునే విధంగా కాలువలు తవ్వుకొని, ఆ జిల్లాను పాలమూరు జిల్లా అని బిరుదిచ్చారు. మా నల్గొండ జిల్లాకేమో ఫ్లోరైడ్ జిల్లా బిరుదునిచ్చారు. పాలమూరు జిల్లాలోని రైతులందరూ కూలీలుగా మారిపోయి కూలీల జిల్లాగా తయారయింది. ఈ విషయాలన్నింటినీ సీమాంధ్ర పాలకులే ఒప్పుకుంటున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ హైదరాబాదు నగరం చుట్టూ కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. హైదరాబాదు కాబట్టి వస్తున్నాయి, దానికి మేం చాలా సంతోషిస్తున్నాం. స్థాపించబోయే కంపెనీలకు సంబంధించిన భూములన్నీ మా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారివే అయినప్పటికీ ఆ కంపెనీలలో ఉద్యోగులు మాత్రం తెలంగాణ వారు లేరు. నేను ఎయిర్‌పోర్టు శాఖా మంత్రిగా ఉన్నప్పుడు జి.ఎం.ఆర్ ఎయిర్‌పోర్టులోని ఉద్యోగుల లెక్కలు చూశాను. ఎయిర్‌పోర్టు కోసం 5,000 ఎకరాల భూమిని మా తెలంగాణ ప్రాంత ప్రజలు పోగొట్టుకున్నారు. సింగపూర్ సిటీ అనగానే చంద్రబాబు నాయుడి గారి పేరు చెబుతాము.

ఉ.10.00 mms/dvl.

ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారికి మరియు హైదరాబాద్ నగరాన్ని సింగపూర్ సిటీగా మార్చినట్టుగా చెబుతున్న గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి చెబుతున్నాను. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఉన్న ఉస్మానియా మరియు నిజాం ఆసుపత్రుల విషయానికొస్తే నిత్యం ఆ ఆసుపత్రుల్లో ఒకే బెడ్ మీద ముగ్గురు రోగులు ఉండటం, క్రింద కారిడార్‌లో కూడా రోగులు నేల మీద పడుకుని వైద్యం తీసుకుంటున్న సంఘటనలు మనకు కనబడతాయి. ఐదు సంవత్సరాల క్రితమే నల్లగొండ జిల్లా భువనగిరి వద్ద నిమ్స్ ఆసుపత్రి ఏర్పాటు కావింపబడింది. ఆ ఆసుపత్రికి అవసరమైన రూ.1,000.00 కోట్లు ఇవ్వకపోవడం వల్ల ఆసుపత్రి ఈనాడు ఒక క్లబ్‌గా మారిపోయే పరిస్థితి

నెలకొంది. గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్న, మొన్న చిత్తూరు జిల్లాకు వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.7,300.00 కోట్లు మంజూరు చేసి, మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. భువనగిరి నందలి నిమ్స్ ఆసుపత్రికి నిధుల మంజూరు కోసం మంత్రి వర్గ సహచరులు అనేక పర్యాయాలు క్యాబినెట్ సమావేశంలో కోరడం జరిగింది. క్యాబినెట్ మినిట్స్‌లో అంశం గురించి పొందుపర్చబడి ఉంటుంది. ఆ విషయాన్ని కావాలంటే మీరు చెక్ చేయొచ్చు. నేను రాష్ట్ర మంత్రిగా ఉన్న కాలంలో దాదాపు ఇరవై పర్యాయాలు క్యాబినెట్‌లో నిమ్స్ ఆసుపత్రికి నిధుల మంజూరు కొరకు మంత్రివర్గ సహచరులందరం కోరడం జరిగింది. ఆనాడు మేం బిక్షమెత్తుకోవడం ఒకటే తక్కువ. పాలకులు ఈనాడు మామీద  ఉదారత్వం చూపించే ప్రయత్నం చేస్తున్నారు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే సభలో గతంలో "తెలంగాణ ప్రాంతానికి ఒక పైసా కూడా ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకోపో" అని శ్రీ టి.హరీష్‌రావుతో అన్న మాటలు ఇప్పటికీ గుర్తున్నాయి. అంటే శ్రీ టి.హరీష్ రావు గారు తెలంగాణ ప్రాంత ప్రజాప్రతినిధి కాదా? ఆయన నియోజక వర్గంలో నాలుగు లక్షల మంది ప్రజానీకం ఉంది నిజం కాదా?  ఆ ప్రజానీకంతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి వారు కాదా?  ముఖ్యమంత్రి గారు వారి  మనసులోని భావనను ఆనాడు బయటపెట్టుకోవడం జరిగింది. ఆ విషయం మొన్న చిత్తూరు జిల్లాకు మంజూరు చేసిన నిధులను బట్టే ఆ విషయం అర్థమౌతుంది. నాలుగు సంవత్సరాల క్రితం నల్లగొండ జిల్లాలోని జిల్లా కేంద్రం, మిర్యాలగూడ మరియు నిజామాబాద్ నందు భూగర్భ డ్రైనేజ్ పనులు పూర్తయి, సివరేజ్ ట్రీట్‌మెంట్  ప్లాంట్స్ లేనందున మూడు మునిసిపాలిటీలకు గాను నేను మంత్రిగా ఉన్న కాలంలో గానీ, ఎమ్మెల్యేగా ఉంటున్న కాలంలో గానీ రూ.100.00-120.00 కోట్లు మంజూరు చేయమని చాలా పర్యాయాలు గౌరవ ముఖ్యమంత్రి గారిని ప్రాధేయపడటం జరిగింది. కానీ వారు స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ మూడు మునిసిపాలిటీల్లో భూగర్భ డ్రైనేజ్ పనులను పూర్తిచేయడం జరిగింది. అదే సమయంలో సీమాంధ్ర ప్రాంతంలో కొత్తగా ఏర్పడిన మునిసిపాలటీలకు కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి షేర్ గ్రాంట్స్‌ను విడుదల చేయడం జరిగింది. ఆ విషయమై మేం కోర్టులో వ్యాజ్యం కూడా వేయడం జరిగింది. ఈ విధంగా చెప్పుకుంటూపోతే చాలా విషయాలున్నాయి.

MR.SPEAKER: Please express your views on the Bill. Please conclude.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:  అధ్యక్షా, మా అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా మీకు అందించడం జరిగింది. కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మీరు ఇంకో సందర్భంలో  అంశాలను ప్రస్తావించండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అబద్ధాలడుతున్నారు. నాయకులను చూసి ప్రజలు గౌరవించాల్సి ఉంటుంది. అదే విధంగా ప్రజలను చూసి మనం కొంచెం

నేర్చుకోవాల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ ప్రతిపక్షనాయకుడిని చూసిన తరువాత మనం నేర్చుకోవాలి. ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆర్టికల్ 3 ప్రకారం మీరు రాష్ట్రాన్ని విభజించుకోండి, మాకు ఇచ్చే శక్తిలేదని, అడ్డుకునే శక్తి మాకు లేదని సమాధుల దగ్గర ప్రమాణం చేసిన తరువాత కూడా వారిరువురు మాటను మార్చడం జరిగింది. ఇది చాలా బాధాకరం. రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనేందుకు నల్లగొండ, కరీంనగర్‌కు వెళ్లిన సందర్భంలో ముఖ్యమంత్రి గారే సభాముఖంగా ప్రజల సమక్షంలో చెప్పడం జరిగింది. కేంద్ర నిర్ణయం త్వరలోనే వస్తుంది, అందుకు అందరం కట్టుబడి ఉండాలనే మాటను ముఖ్యమంత్రి గారు ఇదే సభలో గత శాసన సభ సమావేశాల్లో చెప్పడం జరిగింది. కానీ ఈనాడు మాట మార్చే ప్రయత్నం చేస్తున్నారు. శాసనసభలో తీర్మానం ముమ్మాటికీ అవసరం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మేం వ్యతిరేకం కాదు, ఈ సమయంలో ముఖ్యమంత్రిగా ఉండటం దురదృష్టకరమనే విధంగా నిన్న ముఖ్యమంత్రి గారే సభలో చెప్పడం జరిగింది.

అధ్యక్షా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి, ముఖ్యమంత్రిగా వారికి ఏమైనా పరిజ్ఞానం ఉంటే ఆ విధంగా మాట్లాడరు. కానీ ఆ మాటలను వారు పదవికి రాజీనామ చేసి మాట్లాడాల్సి ఉండేది. తెలంగాణ ఉద్యమానికి అన్యాయం జరుగుతుంటే మేం కూడా రాజీనామా చేసి గౌరవ గవర్నర్ గారిచే ఆమోదింపచేసుకున్నాం. కాంగ్రెస్ పార్టీ సభ్యులే కాదు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు కూడా శాసనసభ్యులుగా రాజీనామాలు చేసి రాష్ట్ర గవర్నర్ గారితో ఆమోదింపచేసుకున్నారు. ఆ సందర్భంలో ఉద్యమంలో పాల్గొని అరెస్ట్ కావడం కూడా జరిగింది. పదవుల్లో ఉంటూ ఆ విధంగా మాట్లాడం గౌరవ ముఖ్యమంత్రి గారికి మంచిది కాదు. మనం విలువల్ని గౌరవించి పాటించాల్సిన అవసరముంది. గత ఏడు మాసాల కాలంగా వారానికొకసారి ప్రెస్‌మీట్ పెట్టడం, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం ముఖ్యమంత్రి గారికి పరిపాటైంది. గత మూడేళ్ల కాలం నుంచి ముఖ్యమంత్రి గారు చేసిన ఫైల్ క్లియరెన్స్, ఈమధ్య కాలంలో చేస్తున్న ఫైల్ క్లియరెన్స్ విషయాన్ని కూడా మాట్లాడుకోవాల్సిన అవసరముంది. కానీ సమయాభావం వల్ల లోతుగా నేను వెళ్లదలచుకోలేదు. వ్యక్తిగతంగా ఈ విధంగా చెప్పుకుంటూపోతే చాలా అంశాలున్నాయి. కానీ కాలమే నిర్ణయిస్తుందనే సిద్ధాంతంలో మేమున్నాం. ఎవరైనా సరే ఒక హోదాలో ఉన్నప్పుడు ఆ హోదాను గౌరవించి మాట్లాడాల్సి ఉంటుంది.

అధ్యక్షా, నల్లగొండ జిల్లా ప్రజల తరఫున గానీ, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానీకం తరఫున గానీ నేను కోరుకునేదేమిటంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన ముసాయిదా బిల్లుకు అన్ని పార్టీల సభ్యులు అంగీకారాన్ని తెలిపి భారత రాష్ట్రపతి గారు ఉంచిన గడువులోపల శాసనసభలో తీర్మానం చేసి పంపవల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, నేను కూడా మూడు పర్యాయాలు నల్లగొండ శాసనసభ్యులుగా గత పదహేనేళ్లుగా ప్రజానీకం మధ్యలో ఉన్నాను. రాష్ట్ర మంత్రిగా కూడా నేను పనిచేశాను. సీమాంధ్రలో తెలంగాణ

ప్రాంతం ఉన్నట్లైతే ఎటువంటి న్యాయం జరగదనే విషయాన్ని నేను గ్రహించాను. తెలంగాణ ప్రాంతంలోని నాలుగు కోట్ల ప్రజానీకం ఆకాంక్ష నెరవేర్చడానికి నా వంతు ప్రయత్నం చేశాను. అతి త్వరలోనే ఆకాంక్ష నెరవేరే సమయం ఆసన్నమైంది.

గౌరవ ప్రతిపక్షనాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 'సమన్యాయం' పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మీకు నేను మొదట్లోనే చెప్పడం జరిగింది.

MR.SPEAKER: Leave it at that. వెంకట్‌రెడ్డి గారు నేను కూడా మీకు ప్రసంగం మొదట్లోనే చెప్పాను. మీరు ఇంకో సందర్భంలో ప్రస్తావించండి. కేవలం ముసాయిదా బిల్లుపైనే మీ అభిప్రాయాన్ని చెప్పండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, సమన్యాయం పేరుతో 2008వ సంవత్సరంలో గౌరవ ప్రతిపక్షనాయకుడు కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగింది. "రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన తీర్మానం సభలో మీరు పెడతారా, మేం పెట్టాలా" అనే మాటలను ప్రతిపక్షనాయకుడు ఇదే సభలో చెప్పడం జరిగింది. అవసరమని మీరు భావిస్తే రికార్డ్ తిరగేయండి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన కేంద్ర ప్రభుత్వం నుంచి వెలువడగానే రూ.4.00 లక్షల కోట్ల ప్యాకేజీ కొత్త రాజధాని ఏర్పాటు కోసం ప్రతిపక్షనాయకుడు ప్రతిపాదించడం జరిగింది. ఆ తరువాత ప్రజల నుంచి ప్రతిఘటన రావడంతో ప్రతిపక్షనాయకుడు దేశ రాజధాని ఢిల్లీలో దీక్ష చేపట్టడం జరిగింది. ఆనాడు ఇంగ్లీష్ మరియు తెలుగు టి.వి.చానల్స్ దీక్ష గురించి పలురకాల కథనాలను ప్రసారంచేశాయి. ప్రజల నుంచి ఎటువంటి డిమాండ్ లేకున్నా ఆనాడు ౹౹ [•]

శ్రీ ఇ.దయాకర్‌రావు: అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి దయాకర్ రావు గారు. వెంకట్ రెడ్డి గారు మీకు సమయం అయిపోయింది దయచేసి కూర్చోండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, డిమాండ్ లేకున్నా ఎవరైనా దీక్ష చేపడతారా?

MR.SPEAKER: Please leave it at that. దయచేసి కూర్చోండి వెంకట్ రెడ్డి గారు.

శ్రీ ఇ.దయాకర్ రావు: సమన్యాయం అని వెంకట్ రెడ్డి మా నాయకుడి గురించి ప్రస్తావిస్తున్నారు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER: That will not go on record. Please sit down Dayakar Rao garu. Venkat Reddy garu, please conclude ….

---

[•] Expunged as ordered by the Chair

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: గౌరవ ప్రతిపక్షనాయకుడు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారు. కానీ ఏ విధంగా పనిచేశారో అర్థం కావడం లేదు. సమన్యాయం పేరుతో ప్రతిపక్ష నాయకుడు తెలంగాణకు చెందిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను రెచ్చగొట్టుకుంటూ కాలం గడుపుతున్నారు. చంద్రబాబు నాయుడు గారిని ఒకటే డిమండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి వెంకట్ రెడ్డి గారు. సభ్యులందరికీ మాట్లాడే అవకాశం కల్పించడానికి గాను నేను ఒక చిన్న ప్రయత్నం చేస్తున్నాను కానీ ఈ విధంగా సభా సమయం వృధా కావడం బాధాకరం. త్వరగా ప్రసంగాన్ని ముగించండి వెంకట్ రెడ్డి గారు.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ బిడ్డలు ఉద్యమంలో చనిపోతే సీమాంధ్ర ప్రాంత నాయకులు జోక్‌గా ఆ విషయాన్ని తీసుకుంటున్నారు. ఆ విషయాన్ని చంద్రబాబు నాయుడు గారు పెద్ద ఇష్యూగా చేస్తున్నారు. కానీ రాబోయే కాలంలో ప్రజలే వారికి బుద్ధిచెబుతారు. అట్లాంటి నాయకుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఉన్నందుకు గాను ఆ పార్టీ నాయకులు సిగ్గుపడాల్సి ఉంది. తెలంగాణ ప్రజానీకం తరఫున ముసాయిదా బిల్లుకు నా సంపూర్ణ ఆమోదాన్ని తెలియజేస్తున్నాను. కొంత సమయం ఇవ్వండి సార్. కంక్లూడ్ చేస్తాను.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి: అధ్యక్షా, వెంకట్ రెడ్డి గారికి సమయం ఇవ్వండి.

శ్రీ కె.జానా రెడ్డి: అధ్యక్షా, మరి కొంత సమయం వెంకట్ రెడ్డి గారికి ఇవ్వండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి: అధ్యక్షా......

MR.SPEAKER: Please sit down Venkat Reddy garu. మీకు మైక్ లేదు దయచేసి కూర్చోండి.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) (భీమవరం): అధ్యక్షా, గౌరవనీయులైన భారత రాష్ట్రపతి గారి నుండి పంపబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన 2013 చట్టానికి సంబంధించిన ముసాయిదా బిల్లును గౌరవనీయులైన మన సభాపతి గారు సభ ముందుంచిన నేపథ్యంలో సమైక్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర స్ఫూర్తికి కట్టుబడి ఉన్న వ్యక్తిగా ఈ ముసాయిదా బిల్లును వ్యతిరేకిస్తున్నాను. మా ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా నా వ్యక్తిగతంగాను రాష్ట్ర పునర్విభజన బిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. 13వ శాసనసభలో నేను సభ్యుడిగా ఉన్న

సమయంలో ఇటువంటి విభజన ముసాయిదా బిల్లు చర్చకు రావడం చాలా బాదాకరం. చాలా దురదృష్టకరం.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: కొంత సమయం ఇవ్వండి అధ్యక్షా. నా ప్రసంగాన్ని ముగిస్తాను.

(ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ.దయాకర్‌రావు గారు వారి స్థానంలో నిల్చొని మైక్ ఇవ్వవల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ ఇ.దయాకర్ రావు: అధ్యక్షా.............

మిస్టర్ స్పీకర్: దయాకర్ రావు గారు, వెంకట్‌రెడ్డి గారు ఇద్దరూ దయచేసి కూర్చోండి. ముసాయిదా బిల్లుపైన మీ సవరణలను ఇప్పటికే నాకు పంపించారు. బిల్లుపైన మీ అభిప్రాయాలను వ్యక్తపర్చడానికి మాత్రమే నేను మీకు ఈ అవకాశం కల్పిస్తున్నాను. This cannot be a political battle. No, this is not correct. సభ్యులందరికీ మాట్లాడే అవకాశం ఇద్దామనుకున్నాను. కానీ ఈ విధంగా చర్చ పక్కదారి పడుతుందని ఊహించలేదు. రామాంజనేయులు గారు మీరు ప్రసంగాన్ని కొనసాగించండి.

ఉ.10.10 DVL / KKR.

శ్రీ పులపర్తి రామాంజనేయులు : అధ్యక్షా, ఈ బిల్లులో రాష్ట్ర ప్రజల మనుగడకు అభివృద్ధికి ఆటంకం కలిగించే అంశాలున్న నేపథ్యంలో దీనిని ఎంతమాత్రం సమర్థించలేకపోతున్నాను. ఈ రాష్ట్రాన్ని విభజించాలన్న ఆలోచన రావటం చాలా దరదృష్టకరం. ఎందుకంటే మనం విజన్ 20-20లో ఉన్నాం, ఎంతో అభివృద్ధి చెందాం, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్‌ఫర్మేషన్, రోడ్స్ మొదలైన అన్నీ రంగాల్లో మనం అభివృద్ధి చెందాం. గత 50 సంవత్సరాల కిందట ఏదైనా ఒక సమాచారాన్ని మారుమూల గ్రామాలకు పంపించాలంటే 10నుండి 15 రోజుల సమయం పట్టేది. సమాచారాన్ని మారుమూల గ్రామాలనుండి తెప్పించుకోవాలంటే 30రోజుల సమయం పట్టేది. ఈ రోజు అమెరికాలో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలంటే నిమిషాల్లో వచ్చిచేరే పరిస్థితిని మనం చూస్తున్నాం. భారతదేశంలో ఏమూలన ఏమిజరుగుతుందో మనం చూస్తున్నాం. ఇంతగా సైన్స్ అభివృద్ధి అయిన తరువాత కూడా చిన్న రాష్ట్రాల ఏర్పాటు అనే అలోచన రావడం జాతీయ పార్టీలకు కలగడం చాలా దురదృష్టకరం. ఇటువంటి ఆలోచన జాతీయ పార్టీలు విరమించుకోవాలి.

దేశంలో ఏ రాష్ట్రం కూడా చిన్న రాష్ట్రంగా ఉండటానికి వీలులేదు. ఎంతో అభివృద్ధి చెందుతున్నాం, అందులోనూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో నంబర్ వన్ గా ఎదిగే ఈ తరుణంలో చిన్న రాష్ట్రాలుగా ఏర్పాటు చేసినట్లైతే మన అభివృద్ధి ఆగిపోతుంది, మనం వెనుకబడిపోతాం. చిన్న రాష్ట్రాలుగా ఏర్పడినట్లైతే మనం పోలవరం ప్రాజెక్ట్ కట్టుకోడానికి

సాధ్యపడదు, ఇది చాల ఇబ్బందికరమైన విషయం. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని విడదీయడానికి వీలు లేదని ప్రతిపక్ష నాయకులందరినీ కోరుకుంటున్నాను. ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌నే కొనసాగించాలని కోరుకుంటూ, సమైక్యాంధ్రప్రదేశ్‌కే నేను కట్టుబడి ఉంటానని చెబుతూ, ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఈ ముసాయిదా బిల్లుపై నా అభిప్రాయాన్ని గౌరవనీయులైన సభాధ్యక్షులు వారికి రాతపూర్వకంగా కూడా తెలియజేస్తున్నాను. వాటిని కూడా పరిగణలోకి తీసుకోవల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. అన్ని పక్షాలవారు కూడా ఈ రాష్ట్రం సమైక్యంగా ఉంచుటం కోసం కృషి చేయాలని చెప్పి, అందరం సమైక్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. " జై సమైక్యాంధ్ర"

MR.SPEAKER: Yes, Nagendar garu..

శ్రీ డి.నాగేందర్ (కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖా మంత్రి): సార్ తమద్వారా సహచర సభ్యులకు మనవి, నేను క్వశ్చన్ చేస్తున్నాను అని మీరు అనుకోవద్దు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గత మూడు రోజులుగా ఓటింగ్ పెట్టండి అని అడుగుతున్నారు. సభ్యులందరికి మూడు మూడు నిమిషాలు చొప్పున మాట్లాడాల్సిందిగా మీరు సూచనలు చేశారు. ఆ మూడు నిమిషాల సమయంలో బిల్లును కొందరు సభ్యులు సమర్థిస్తున్నామని, మరికొందరు సమర్థించడం లేదు అని మాట్లాడుతున్నారు. It is nothing but voting. Voting లెక్కనే జరుగుతుంది. నా మనవి ఏమనగా చాలామంది హైదరాబాదు గురించి మాట్లాడుతున్నారు వారికి హైదరాబాదు అని పిలువబడే పేరు కంటే ముందుగా హైదరాబాదుకు ఏం పేరుందో తెలియదు, అంతకంటే ముందు ఏం పేరు ఉందో తెలియదు. నేను ఏమంటున్నానంటే నాకు అవకాశం ఇచ్చిన మూడు నిమిషాల్లో ఇక్కడ నుండి నేను నాంపల్లి స్టేషన్‌కు కూడా చేరుకోలేను. ఆ పరిస్థితి ఉంది కాబట్టి so give me ample time so that I can elaborate on issues of Hyderanad.

MR. SPEAkER : Yes Ramesh garu..

శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ): అధ్యక్షా ముందుగా నాకు మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, నన్ను ఇక్కడికి పంపించినటువంటి మా వేములవాడ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు మనం చర్చించుకుంటున్నటువంటి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు సంపూర్ణంగా, హృదయపూర్వకంగా మద్దతు తెలుపుతున్నాను. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లు నాలుగున్నర కోట్ల తెలంగాణా ప్రజల యొక్క ఆకాంక్షలను వారి యొక్క పోరాటాలను సఫలీకృతం చేసే దిశలో వచ్చినటువంటి బిల్లు కాబట్టి, ఇది నిజంగా ప్రజాస్వామ్యం గెలిచినటువంటి రోజు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై ఎన్నో త్యాగాలు చేసిన అనంతరం ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు మాపార్టీ తరఫున నా తరఫునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, బిల్లు వచ్చింది ఇది వరకు మా పార్టీ నాయకులు కేసీఆర్ గారు

మరియు ఇతరులు ఎన్నో సందర్భాలలో చెప్పినట్లుగా ఈ బిల్లులో చాలా లోపాలు ఉన్నాయి అధ్యక్షా. నా దృష్టిలో అయిదు ముఖ్యమైన లోపాలున్నాయి అవి మనకు తెలిసినవే. వాటిని నా ప్రతిపాదనలుగా ఈ సభముందు ఉంచదలచుకున్నాను.

అందులో ముఖ్యంగా గవర్నెన్స్ అంటే ఇప్పుడు మనకు తెలిసినవే తెలంగాణాలో ఉన్నటువంటి ప్రజలలో సుమారు మూడవ వంతుల మంది ప్రజలు హైదరాబాదు మెగాసిటీలో నివశిస్తున్నారు. దానికి సంబంధించిన శాంతిభద్రతలను గవర్నర్‌గారి చేతిలో ఉంచడమనేది చాలా సమస్యలతో కూడుకున్నటువంటి విషయం. ఈ రోజు రేపు ప్రపంచంలో అన్నిచోట్ల అన్ని సమస్యల పరిష్కారానికి లోకల్ గవర్నెన్స్ అవసరం. ఎంతగా లోకల్‌గా ఉన్న స్టేట్‌హోల్డర్స్ సమస్యల పరిష్కారానికి ఇన్వాల్వ్ చేస్తే అంత తొందరగా ప్రజలకు భద్రత సంక్షేమం ఏర్పడే అవకాశం ఉంటుంది. ఢిల్లీలోకూడా మనం చూస్తున్నాం శాంతిభద్రతల పర్యవేక్షణ అక్కడ స్థానికుల చేతిలోనే ఉండాలంటున్నారు, అటువంటి డిమాండ్ దేశ రాజధానిలోనే కాకుండా దేశంలో అన్నిచోట్ల ఉంది. హైదారాబాదు పెద్ద మెగాసిటీ కాబట్టి ఇక్కడ శాంతి భద్రతలను ఏర్పడబోయో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉంచాల్సిందిగా కోరుతున్నాను. ఇది నా మొట్టమెదటి ముఖ్యమైన సలహా అధ్యక్షా.

Assets and liabilities గురించి బిల్లులో ఉంది. గత 40,50 సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ఏన్నో ప్రాజెక్ట్స్ వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ సంస్థల ద్వారా కానీ యునైటెడ్ నేషన్స్‌తో కానీ మరెవరి ద్వారా అయినా ప్రాజెక్ట్‌లు, ఏ ఇతరత్రా ప్రోగ్రామ్స్ చేపట్టినా కూడా దానికి సంబంధించిన లబ్ధిదార్లును ముందుగా గుర్తించడం కష్టమేమి కాదు. కాబట్టి ఆయా ప్రాజెక్ట్‌కు సంబంధించినటువంటి లబ్ధిదార్లు ఎక్కడ ఉన్నారో వారిని గుర్తించి, ఆ అప్పులను వారు ఉన్నచోటనే ఉంచడం ద్వారా సమన్యాయం జరుగుతుంది. కానీ జనాభా ప్రాతిపదిక ప్రకారం అప్పులను ఉంచినట్లైతే తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతుంది. కచ్చితంగా దీనిని అమలు చేయాల్సిందిగా నా రెండవ ప్రతిపాదన.

నీటి విషయం గురించి చెప్పాలంటే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలైంది మొట్టమొదటగా నీటి గురించే. ఆనీటి వనరులపై ఏర్పడబోయే తెలంగాణా రాష్ట్రానికి నీటిపై యాజమాన్యం ఉండాలని కోరుతున్నాను. ఆ ప్రధానమైన డిమాండ్ కొరకే తెలంగాణా ఉద్యమం వచ్చింది. నీటిపై హక్కులను నీటి బోర్డులకు అప్పగించడం అంటే నిజంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పడినప్పటికీ తెలంగాణాకు ఇంకా అన్యాయం కొనసాగుతున్న భావన మాకు ఉంటుంది. కాబట్టి నీటి బొర్డులకు నీటిపై అధికారం ఇవ్వకుండా ఏర్పడబోయో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికే నీటిపై అధికారం ఉండాల్సిందిగా కోరుతూ అందుకు అవసరమైన సవరణను ఈ బిల్లు ద్వారా జరిపించాలని నా ద్వారా మా పార్టీ ద్వారా సూచిస్తున్నాను.

ఉ.10.20 JNV

అదే విధంగా ఉద్యోగస్తులను వారి నేటివిటీ ఆధారంగా డివైడ్ చేసే విధంగా ఉండాలి, జనరల్‌గా డివైడ్ చేయడం వల్ల మళ్లీ తెలంగాణాకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా పెన్షన్స్ విషయంలో కూడా వారి యొక్క ఆరిజిన్ ప్రకారమే డివైడ్ చేసినట్లయితే, కొన్ని వేల కోట్ల డబ్బు తెలంగాణాపై భారం పడకుండా ఉంటుంది కాబట్టి ఈ విధంగా ఈ సూచనలన్ని తప్పకుండా చేసి ఈ బిల్లుకు నిజమైన ప్రాణం పోసి, తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చే విధంగా అందరూ సహకరిస్తారని భావిస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి బంగారు ఉషారాణి (పాలకొల్లు): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు గురించి చర్చలో శాసన సభలో పాల్గొనడానికి అవకాశం కల్పించినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఉన్నత సంస్కృతి, సాంప్రదాయాల నిలయమై, రాజ్యాంగ ఆలయమై దశాబ్దాలుగా వర్ధిల్లుతున్న రాష్ట్ర శాసన సభ ముక్కలు చెక్కలు కావడాన్ని ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజానీకం జాతి, కుల, మాతాలకు అతీతంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నది. ఈ సమయంలో నేను ఈ గౌరవ సభలో బరువెక్కిన హృదయంతో మాట్లాడుతున్నందుకు చాలా బాధాకరంగా ఉంది. అయినా ఒక తెలుగింటి ఆడపడుచుగా నన్ను రాజకీయంగా పెంచి, పోషించి ఈ స్థితికి తీసుకొచ్చిన పశ్చిమ గోదావరి జిల్లాలో ఏడున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన నా నియోజక వర్గ ప్రజల మనోవేదనను మీ ముందు ఉంచుతున్నాను. ఇది నా విద్యుక్తధర్మంగా భావిస్తున్నాను.

జాతిపిత మహాత్మాగాంధీ, మన భారత ప్రథమ రాష్ట్రపతి డా. బాబు రాజేంద్ర ప్రసాద్, ప్రథమ ప్రధాని డా. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మన భారత తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వంటి వారి ఆశయాలకు విరుద్ధంగా ఇటువంటి కఠోర నిర్ణయాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని తుంగలో తొక్కినట్లవుతున్నదని భావిసున్నాను.

తెలుగు ప్రజలంతా ఒకటి కావాలని ఒకటిన్నర శతాబ్దాలుగా జరిగిన పోరాటాలకు అతీతంగా కేంద్రం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం చాలా బాధాకరమైనది. 58 రోజులు కఠోర నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, తెలుగు మాట్లాడే వారందరికి ఒక రాష్ట్రం ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత మూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు, అలాగే టంగుటూరి ప్రకాశం పంతులు, బూర్గుల రామకృష్ణారావు గారు, మేడపాటి హనుమంతరావు, నీలం సంజీవ రెడ్డి, డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి, నందమూరి తారక రామారావు, శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి వంటి మన ప్రియతమ నాయకుల కలలను వమ్ము చేసి రాష్ట్ర విభజన చేయడం తెలుగు ప్రజలను మోసం చేయడంగా నేను భావిస్తున్నాను. అంతే కాదు, దేశంలో ఉన్న ఏ భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఆ ప్రాంత ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా రాజ్యాంగ చట్ట నిర్ణయాలను, మెజారిటీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఏ ప్రభుత్వాలైనా నిర్ణయాలు చేయవని నా అభిప్రాయం.

సీమాంధ్రలో నివసించే ప్రతి కుటుంబంలో నుంచి ఒక వ్యక్తి అయినాఉద్యోగం కోసం హైద్రాబాద్ రావడం పరిపాటి. ఆరోగ్య సమస్యల నిమిత్తమై, హైదరాబాదుకు వచ్చి వైద్యం చేయించుకోవడం పరిపాటయ్యింది. ఇంచుమించుగా 30 ఆరోగ్య సంస్థలు ఇక్కడ ఉన్నాయి. మరి మన రాష్ట్ర విభజన జరిగితే గనుక, మళ్లీ ఎన్ని సంవత్సరాలకు ఇవి అభివృద్ధి జరుగుతాయన్న విషయాన్ని మనం బేరీజు వేసుకోవాలి అధ్యక్షా.

మన ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత రీత్యా ముందడుగులో ఉంది. అభివృద్ధి రీత్యా శరవేగంతో దూసుకు వెళుతుంది. ఇటువంటి సమయములో కేవలం కొందరు స్వార్థపరశక్తులు విచ్ఛిన్నవాదుల ఒత్తిళ్లకు, బెదిరింపులకు లొంగి రాష్ట్రాన్ని అతలాకుతలం చేయడం మంచి పద్ధతి కాదు. జనాభా రీత్యా, అభివృద్ధి రీత్యా, భాషాపరంగా మన రాష్ట్రం పది సంఖ్యలోపులోనే పురోగమాభివృద్ధిగా ప్రగతిపథం వైపు పయనిస్తున్న సమయంలో ఇలా విచ్ఛిన్నం చేయడం నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుందని భావించాల్సి వస్తుంది. అందువల్ల విజ్ఞత కలిగిన ఈ సభలోని సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ ఉభయ సభల్లో ఉన్న మన ప్రాంత తెలుగు సోదరులందరూ దీనిని ముక్త కంఠంతో వ్యతిరేకించి మరోసారి రాష్ట్రాన్ని ఈ సుడిగుండ రాజకీయాల నుండి కాపాడాలని మనసా, వాచా, కర్మణ, భగవద్గీత సాక్షిగా, రాజ్యాంగం సాక్షిగా నా నియోజక వర్గ ప్రజల మనోభావాల సాక్షిగా కోరుతున్నాను ఇది ప్రజల నిర్ణయంగా భావిస్తూ, వారి తరపున ప్రమాణం చేస్తున్నాను.

తెలుగు మనసులను, తెలుగు మనుష్యులను, తెలుగు భాషను ఏకంచేసే దిశగా మనమంతా కృషి చేయాలని ఒక సోదరిగా హృదయపూర్వక నమస్కారాలతో విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ శాసన సభ స్పీకర్, మన సభా నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి, సహచర శాసన సభ్యులందరికీ కూడా విజ్ఞప్తి తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చివరిగా, ఆంధ్ర రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లుపై దయచేసి ఓటింగ్ నిర్వహించాలని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీమతి కొర్ల భారతి (టెక్కలి) : అధ్యక్షా, గౌరవనీయులైన రాష్ట్రపతిగారి ద్వారా పంపబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ 2013 చట్టానికి సబంధించిన ముసాయిదా బిల్లును గౌరవనీయులైన మన సభాపతి గారు సభ ముందు ఉంచిన నేపథ్యంలో, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్ఫూర్తికి కట్టుబడి ఉన్న వ్యక్తిగా ఈ ముసాయిదా బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. మా ప్రాంత ప్రజల మనో భావాలకు అనుగుణంగానూ, నా వ్యక్తిగతంగానూ, రాష్ట్ర విభజన బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. 13వ శాసనసభలో నేను సభ్యురాలుగా ఉన్న సమయంలో ఇటువంటి ముసాయిదా బిల్లు రావడం చాలా బాధాకరం, దురదృష్టకరం. ఈ బిల్లులో రాష్ట్ర ప్రజల మనుగడకు, అభివృద్ధికి ఆటంకం కలిగించే అంశాలు ఉన్న నేపథ్యంలో దీనిని ఎంత మాత్రం సమర్థించలేము.

అధ్యక్షా, మా శ్రీకాకుళం చాలా వెనకబడి ఉన్న ప్రాంతం, ఆ ప్రాంతలో ఉన్న ప్రజలందరూ పేద ప్రజలు. వారిని దృష్టిలో పెట్టకొని ఈ బిల్లును గురించి ఆలోచించవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను. ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అని శ్రీకృష్ణ కమిటి చెప్పింది. హైదరాబాదు అభివృద్ధిలో మా ప్రాంత భాగస్వామ్యం కూడా ఉంది. పేదరికం ప్రాతిపదికన రాష్ట్రం విడదీస్తే మాకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలి. కాని ఇది ప్రజలకు మంచిది కాదు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయ్యాలి. రాష్ట్ర విభజన అడ్డుకుంటానని నేను సభు ముందు తెలియజేస్తూ, మా శ్రీకాకుళం జిల్లా పేద ప్రజలందరు, మా నియోజక వర్గంలోని ప్రజలందరూ ఈ బిల్లును వ్యతిరేకించాలని కోరుకుంటున్నారు. మా నియోజక వర్గంలోని ప్రజలందరూ విద్యా రంగంలో కానీ, వైద్య రంగంలో కానీ ఎంతో వెనకబడి ఉన్నారు వారందరి గురించి ఆలోచించాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం కల్పించినందుకు సభాధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ (పత్తికొండ): అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2013 నేను వ్యతిరేకిస్తున్నాను. ఇప్పుడే కొందరు మిత్రులు చెప్పడం జరిగింది.. ఇది తెలంగాణా వారికి ముసాయిదా బిల్లు అయి ఉండచ్చేమోగానీ, సీమాంధ్ర వారికి ఇది కసాయి బిల్లు. ఈ రీ-ఆర్గనైజేషన్ వల్ల రాయలసీమ ఏ విధంగా నష్టపోతుంది అనే విషయం రాయసీమ తరవున మాట్లాడిన వాళ్లందరుకూడా చెప్పడం జరిగింది. నేను వివరాల్లోకి వెళ్లను గానీ, విశాలాంధ్ర ఏర్పడినప్పుడు కర్నూలు రాజధానిని త్యాగం చేస్తే, దాన్ని కూడా ఇక్కడ కొందరు వక్రీకరించే విధంగా మాట్లాడడం జరిగింది. ఇది చాలా దారుణమైన విషయం, అంటే.. అక్కడ మౌలిక సదుపాయాలు లేవు అందుకోసం హైదరాబాదుకి రాజధానిని మార్చాలని నిర్ణయించిమార్చడం జరిగింది. అయితే అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రాని మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉంటాయి? ఇప్పటికీ మీరు చూస్తే ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలో లేని గవర్నమెంట్ క్వార్టర్స్ ఒక కర్నూలు నగరంలోనే ఉన్నాయి, ఆ విషయం మరిచిపోకూడదని నేను సభ్యులకు మనవి చేస్తున్నాను. మరి ఆ రోజు కర్నూలులో రాజధాని ఉంటే, అక్కడ విధులన్నీ మద్రాస్ నుంచి నిర్వహించడం జరిగింది అలా చేయడం కష్టమవుతుంది కాబట్టి, రాజధానిని కర్నూలు నుంచి హైదరాబాదుకు మారుస్తే బాగుంటుందన్నారు. అధ్యక్షా నేను ఒకటే అడుగుతున్నా, ఇంత మోడరన్ సిటీగా హైదారాబాద్ అభివృద్ధి మీరు మీ విధులను ఇక్కడ నుంచి కాక ఢిల్లీ నుంచి వచ్చే ఆదేశానుసారం నిర్వరిస్తున్నారని, దాన్ని మీరు గుర్తుంచుకోవాల్సిందిగా నేను తెలియజేస్తున్నాను.

ఉ. 10.30 కె.యు./వై.ఎం.ఆర్.

(గౌరవ ఉప సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మీరు పొండి, విడిపోండి, కొత్త రాజధానిని కట్టుకోండి అని కొందరు సభ్యులు చెప్పడం జరిగింది. ఆధునిక టెక్నాలజీ వచ్చింది, ఒక సవంత్సరంలోపలే మీరు రాజధానిని కట్టుకోవచ్చు. నా నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయితే ఇంతవరకు బిల్లులు రాలేదు. కొత్త రాజధానిని

కట్టుకోవటానికి ఆర్థిక వనరులు ఎక్కడ నుంచి వస్తాయని నేను అడుగుతున్నాను. ఈరోజు హైదరాబాదు కార్పోరేషన్ ఆదాయం ఎంత? అదే విధంగా కర్నూలు రాజధానిగా ఉండి ఉంటే ఆదాయం ఎలా ఉండేదో ఒక్కసారి ఆలోచించండి. ఇంత త్యాగం చేస్తే, మీరు వెళ్లిపోండి అని మాట్లాడటం ఎంతవరకు సాధ్యం అని నేను అడుగుతున్నాను. రాయలసీమ ప్రాంతంలో చాలామంది ముఖ్యమంత్రులుగా పని చేశారని చాలామంది సభ్యులు అన్నారు. మరి మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు గదా అని కొంతమంది సభ్యులు అడిగారు. మా నాయకులు, మా ప్రజా ప్రతినిధులు ఎవరూ కూడా ఇంత సంకోచితంగా ఆలోచన చేయలేదు. అప్పుడు అన్ని ప్రాంతాలూ సమానమనే ఉద్దేశంతోనే హైదరాబాదును, మిగతా ప్రాంతాలన్నిటినీ అభివృద్ధి చేయడం జరిగింది. ఒక్క వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు తప్ప, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, ఫోర్‌లైన్ రోడ్డును పులివెందులకు వేసుకోవడం తప్పా, శ్రీ సంజీవరెడ్డి గారు, శ్రీ విజయభాస్కర్ గారు గానీ, మిగతా పెద్దలు ఎవరూ కూడా మా రాయలసీమ ప్రాంతాన్ని ఏ విధంగా కూడా అభివృద్ధి చేయలేదు. శ్రీ విజయ భాస్కర్ రెడ్డి గారు రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నా, కర్నూలు నగరానికి ఒక 'విజయ వనం' అనే చిన్న వనం తప్ప, మరేమి చేసిన ధాఖలాలు లేవని నేను తెలియజేస్తున్నాను. మా సీమాంధ్ర ఉద్యమాన్ని డొల్ల ఉద్యమం అని కించపరుస్తూ సభ్యులు మాట్లాడటం జరిగింది. భారతదేశ చరిత్రలో ఎప్పుడూ జరగనంత ఉద్యమం ఇప్పుడు సీమాంధ్రలోనే ఉద్యమం జరిగింది అని మీకు తెలియజేస్తున్నాను. స్కూల్లో రెండవ, మూడవ తరగతి చదువుకొంటున్న పిల్లలు సైతం తరగతులకు పోతే వాళ్ల పుస్తకాల సంచుల్లో ఈఈ • ఫొటోను తీసుకుని క్లాస్ రూంలో కింద వేసి తొక్కుతున్నారంటే, వాళ్ల హృదయాలు ఏవిధంగా కదిలిపోయాయో ఒక్కసారి ఆలోచించండి. అదే విధంగా శ్రీ కె.సి.ఆర్. గారిని అయితే పదిహేను రోజులకొకసారి..

(శ్రీ కె.సి.ఆర్. గారి పేరును లేవనెత్తే హక్కు మీకు లేదని, టి.ఆర్.ఎస్.తో పొత్తు ఎందుకు పెట్టుకున్నారని, తెలంగాణ రాష్ట్రసమితి పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, పిల్లలు ఏ విధంగా చేశారని నేను చెబుతున్నాను. స్వయంగా నా కళ్లతో చూశాను కాబట్టి నేను చెబుతున్నాను. రోజూ ఈ పేపర్లు ఎక్కడికి పోతున్నాయని నేను ఆరా తీస్తే, పిల్లలు తరగతి గదుల్లోకి పోయి, వాళ్లకది ఆటలాగ కింద పడేసి కాళ్లతో తొక్కుతూ, చెప్పులతో కొడుతూ.. నిజంగా ఈఈ తెలుగు వచ్చినట్టయితే, ఆ సీమాంధ్ర తల్లులు, చెల్లెళ్లు, వాళ్లు పెట్టే శాపనార్థాలకి ఎప్పుడో ఆత్మహత్య చేసుకునేది అని నేను మీకు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Prabhakar garu please conclude.. Please sit down. ఆరేపల్లి మోహన్ గారూ మాట్లాడండి.

• Expunged as ordered by the Chair

©శ్రీ ఆరేపల్లి మోహన్ (మానకొండూరు): అధ్యక్షా, రాష్ట్ర పునర్విభజన బిల్లుపై మాట్లాడే అవకాశాన్ని కలుగజేసిన మీకూ, మనకొండూరు నియోజక వర్గ ప్రజలకు, కరీంనగర్ జిల్లా తెలంగాణ ప్రజలందరి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు గల కారణాలను, ఈ రాష్ట్ర విభజన అవసరాలను, ఇప్పటివరకు జరిగిన తెలంగాణ వ్యతిరేక విధానాల విషయమై చాలా మంది మాట్లాడారు. తెలంగాణాను ఎంతో అభివృద్ధి చేశామని ఇప్పటివరకు చాలా మంది తెలంగాణావాదు, సీమాంధ్ర నాయకులు చెప్పారు. నేను వివరంగా పోను గానీ, రెండు అంశాలను చెప్పదలుచుకున్నాను. ఇదే సభలో ఉన్న ముఖ్య నాయకులు తెలంగాణాను అభివృద్ధి చేశామని చెబుతూనే, కొన్ని ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని అనే మాట ద్వంద్వ వైఖరితో మాట్లా డుతున్న నాయకులను దయచేసి సరిచేసుకోమని చెబుతున్నాను. సోదరులారా, ఈ శాసనసభలో యు.పి.ఎ. ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారి నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఒక ముసా యిదా బిల్లును ఈ రాష్ట్ర శాసనసభలో, శాసనమండలిలో చర్చించి వారి అభిప్రాయాలను పంపమని వచ్చిన దానికి చాలామంది చాలా రకాలుగా తిప్పి మాట్లాడి, ఒక రకమైన రాద్ధాంతాన్ని సృష్టించే వారందరినీ అభ్యర్థిస్తూ ఉన్నాను. దయచేసి ముసాయిదా బిల్లులోని అంశాల పట్ల, మీ వ్యతిరేకతను గాని, మీ ప్రాంతానికి కావలసిన అవసరాలను చెప్పవలసిన బాధ్యతను మరిచి, అనేక అంశాలను సభలో లేనివి, ముసాయిదాలో లేనివి, సభకు అవసరం లేనివి సభలో పెట్టి, మాట్లాడి చరిత్ర చెబు తున్నారు. ఒక్క మాట చెప్పదలుచుకున్నాను అధ్యక్షా, శ్రీ నండూరి రామ్మోహన్‌రావు గారు మాన వుడు కోతి నుంచి వచ్చాడు అని చెప్పారు. ఈ రోజు కోతి వలె తోకలు పెట్టుకుని తిరుగుతున్నామా అనేది ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. కాబట్టి మార్పు అనేది సహజం. 'వెయ్యేళ్లు ఉన్నా వేరు తప్పదు – వందేళ్లు ఉన్నా చావు తప్పదు' తెలుగులో ఒక సామెత ఉంది. ప్రపంచంలో అగ్రరాజ్యం అనుకున్న బ్రిటిష్ రాజ్యం ఈనాడు ఏమైంది? చాలా దేశాలుగా విడిపోవడం జరిగింది. అందులో భాగంగా భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భార తదేశంలో ఎన్ని రాష్ట్రాలు ఉండేవి? ఈనాడు ఎన్ని రాష్ట్రాల విభజన జరిగింది? తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంతమందికి ఎందుకు ఇంత ఆక్రోశం? ఇంత ఆనాలోచన, కావాలని అడ్డుకొంటున్నారు, వ్యతిరేకిస్తున్నామని అంటున్నారు. మీరు వ్యతిరేకిస్తున్నారని వ్యక్తి గతంగా తప్పు పట్టటం లేదు. కానీ, ఒక ముసాయిదా బిల్లుపై చర్చా విధానం గానీ, బిల్లులోని అంశాల పైన గానీ దయచేసి ప్రస్తా వించాలని కోరుతున్నాను. ఫైవ్ పాయింట్ ఫార్ములా, సిక్స్ పాయింట్ ఫార్ములా, ట్వంటీ పాయింట్ ఫార్ములా, 610 జీ.ఒ.లలో రకరకాల ఉల్లంఘనలు జరగడంతోపాటు, 'జెంటిల్‌మెన్ అగ్రిమెంట్' లో కూడా సీమాంధ్ర మిత్రులు, ఏ పార్టీ వారైనా దానిని తుంగలో తొక్కారు కాబట్టి, తెలంగాణలో ఒక ఉద్యమం వచ్చింది. నాలుగున్నర కోట్ల ప్రజల మనోభావాలను గుర్తించి, ఇక్కడ ప్రజల అవసరాలను గుర్తించి, చాలా కాలంగా తెలంగాణ వెనుకబడి ఉందనే అంశాన్ని గుర్తించి, ఈనాడు కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముసాయిదా బిల్లును పంపినందుకు కేంద్రప్రభు త్వాన్ని, శ్రీమతి సోనియాగాంధీ గారిని అభినందిస్తున్నాను. అధికంగా సామాజికంగా, ఆర్థికంగా

© An asterisk before the name indicates confirmation by the Member.

అన్యాయం జరిగింది కాబట్టి 'వేర్పాటు ఉద్యమం' మొదలైంది. 'జెంటిల్‌మెన్ అగ్రిమెంట్' ప్రకారం తెలంగాణ ప్రాంతానికి ఖర్చు పెట్టవలసింది ఎంత? ఆంధ్రా ప్రాంతానికి ఖర్చు పెట్టవలసింది ఎంత? నిజంగా ఏ ప్రభుత్వం అయినా ఆ విధంగా ఖర్చు పెట్టి ఉంటే ఈ ఉద్యమం వచ్చి ఉండేదా అని ఒక్క సారి మనస్ఫూర్తిగా ఆలోచించమని కోరుతున్నాను. 1969–1972, నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపు1400 మంది విద్యార్థులు చనిపోయారు. వారి ప్రాణ త్యాగం, వారి సంకల్పం, వారి ఆలో చన, వారి స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేంద్రం ఒక సముచితమైన నిర్ణయం తీసుకునిన.. ఈ ముసాయిదా బిల్లును మేం పూర్తిగా సమర్థిస్తున్నాం. ఈ బిల్లు లోని అంశాల పైనా కూడా కొన్ని సూచనలు, అభిప్రాయాలు ఉన్నాయి. వాటిని రాతపూర్వకంగా పంపడం జరిగిందని ఈ సంద ర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. మహానాయకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు... రాజ్యాంగంలోని ఆర్టికల్–3 గురించి చాలామంది సభ్యులు మాట్లాడటం జరిగింది. అందులో ఏముందంటే ఒక రాష్ట్ర విభజన గాని, ఒక రాష్ట్రం యొక్క హద్దులును మార్చాలని అనుకున్నప్పుడు, కేంద్రానికే ఆ అధికారం ఉంటుందనే మాటను చెప్పబడింది. దానికి అనుకూలంగా ఆర్టికల్–3 ప్రకారం ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలి అనే ఆలోచనతోపాటు, సమర్థిస్తున్న, సహకరిస్తున్న అన్ని పార్టీలకు ధన్యవాదాల్ని తెలియజేస్తున్నాను. అలాగే గతంలో తమిళనాడు విడిపోయిన నాడు తెలంగాణ వారిని అడిగారా? కాబట్టి ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ముసాయిదా బిల్లులోని అంశాల పట్ల శాసనసభ్యులుగా మీ ప్రాంతాల అభీష్టం చెప్పవలసిన అవసరం ఉంది.
ఉ10.40 GRV

అందులో 'అభిప్రాయం' అనే మాట వాడటం జరిగింది. చాలా మంది మిత్రులు వారి వారి ఆలోచనల ప్రకారం చేసి 'ఓటింగ్' అంటూ రకరకాల భావనలను వ్యక్తపరుస్తున్నారు. అధ్యక్షా, దయచేసి అభిప్రాయాలను మాత్రమే మీరు స్వీకరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. ఆనాడు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం మొదలైంది. అధికారంలో ఉన్న అన్ని పార్టీలు అభివృద్ధి విషయంలో తెలంగాణ పట్ల పక్షపాత వైఖరితో వ్యవహరించాయి కాబట్టే, తెలంగాణ రాష్ట్రం కావాలనే ఆలోచన ప్రజల్లో ఏర్పడింది. అయితే కొంతమంది మాట్లాడేటప్పుడు తెలంగాణ ఏర్పడితే, అది బలహీనపడుతుంది అంటున్నారు. బ్రిటీష్ వారి చేతుల్లోంచి విడిపోయినప్పుడు, భారత దేశం బలహీనపడుతుంది అనుకునే స్వాతంత్ర్యం తీసుకున్నామా? బలహీలపడుతుందని మీరు భావిస్తే, మీకు మానవతా దృక్పథం ఉంటే, మేము బలపడడానికి సూచనలు చేయండి. మేము ఏర్పడిన తరువాత 'మీకు అవసమైతే ఆర్థిక సహాయం చేస్తాం, సూచనలు చేస్తాం' అని చెప్పండి. కానీ ఏర్పడితే బలహీనపడతారని మాత్రం మాట్లాడవద్దని తెలియజేస్తున్నాను. 'అందరూ కోడిగుడ్డు తినని వాళ్ళే ఉన్నారు గానీ కోడిగుడ్డే మాయమయింది' అన్నట్టు, ఇక్కడున్న అన్ని పార్టీలు కూడా ఆరోజు తెలంగాణకు అనుకూలంగా లెటర్ ఇచ్చిన మాట వాస్తవం. అయినా, ఈరోజు సభకి బిల్లు వచ్చిన తర్వాత, ఆ బిల్లును వ్యతిరేకిస్తాం, దానిలో తప్పున్నది, పెద్ద అక్షరాలు ఉండాలి, చిన్న అక్షరాలు ఉన్నాయి.... what is this? నేను ఈ సందర్భంలో ఒక సామెత చెప్తాను 'ఒక అమ్మకు ఒక ఉత్తరం వచ్చిందట. చదవడం వచ్చు అనుకొని ఒక వ్యక్తికి ఆమె ఆ ఉత్తరం చూపించిందట. ఆయన ఆ ఉత్తరాన్ని పట్టుకుని ఏడుస్తూ ఉన్నాడట. అరే... ఏడుస్తున్నాడేంటి? అయితే ఇందులో ఏదో

సీరియస్ మేటర్ ఉన్నదని, ఆ ఉత్తరాన్ని వేరొక వ్యక్తికి చూపించిందట. ఆ ఉత్తరాన్ని పట్టుకుని ఆయన కూడా ఏడుస్తూ ఉన్నాడట. అరే... ఇద్దరూ ఏడుస్తున్నారే అని, ప్రక్కనే పోతున్న మరొకతనికి ఆ ఉత్తరం చూపించిందట. అందులో ఏమున్నదంటే-'నేను మంచిగున్నా, మీరు మంచిగున్నరా, లేదా?' అని ఉన్నదట. ఈ విధంగా అటు పక్షంలో గానీ, ఇటు పక్షంలో గానీ కొంత మంది సభ్యులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. నేను అందరినీ ఒకటే కోరుతున్నాను. 'నేను 13వ శాసనసభలో ఉండడం నేరం... బాధాకరం ... ఇక్కడేదో.... మీరేదో చేసి(ను...' ఏంటి అధ్యక్షా ఇది? దయచేసి శక్తి వంతమైన శాసన సభ్యులుగా ఈ ముసాయిదా బిల్లుపైన చర్చించి, మీ ప్రాంత ప్రజల గురించి మాట్లాడండి. కానీ, ఒక హోదాలో ఉండి కూడా, బిల్లు పట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తూ, మన ప్రభుత్వం తెచ్చిన ఈ బిల్లుపైన మనం అనుకున్నట్లుగా చర్చ జరుగుతున్న సందర్భంలో ఈ బిల్లును వ్యతిరేకించడం మానవత్వం కాదు అనిపిస్తోంది. ఈ సభలో ఉన్న టి.డి.పి. టి.ఆర్.ఎస్.పార్టీ, కాంగ్రెస్ పార్టీలు సభలో ఉన్నవాళ్ళందరూ కూడా ఈ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమ సుముఖతను వ్యక్తం చేశారా? లేదా? ఒకసారి అలా వ్యక్తం చేశాక, విభజన బిల్లును అడ్డుకుంటామనడం సబబు కాదని తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Please conclude....

శ్రీ ఆరేపల్లి మోహన్: అధ్యక్షా, ఒక్క నిముషం. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన, కరీంనగర్ జిల్లా ప్రజల పక్షాన, 'మానకొండూరు' నియోజక వర్గ ప్రజల పక్షాన కేంద్ర ప్రభుత్వానికి, శ్రీమతి సోనియా గాంధీ గారికి, ప్రత్యేకంగా మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రత్యేక రాష్ట్ర ముసాయిదా బిల్లు విషయంలో ఈ సభలోని సభ్యులందరూ సహకరించాలని కోరుతూ, ఈ బిల్లుకు నేను పూర్తిగా మద్దతు పలుకుతున్నాను. విద్యా పరంగా, వైద్య పరంగా, ఇరిగేషన్ పరంగా నేను చేయదలచిన కొన్ని సూచనలను వ్రాతపూర్వకముగా మీకు అందించడం జరుగుతుందని చెప్తూ, ఈ బిల్లుపై ఈ సభలో మాట్లాడే అవకాశం నాకు కలుగజేసినందుకు, తెలంగాణ ప్రజలందరి పక్షాన మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. థ్యాంక్యూ.

శ్రీ కె.వి. నాగేశ్వర రావు (తణుకు): అధ్యక్షా, గౌరవనీయులైన రాష్ట్రపతి గారి ద్వారా పంపబడిన ఈ ఆంధ్ర రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు-2013కు సంబంధించిన ముసాయిదా బిల్లును గౌరవనీయులైన మన సభాపతి గారి ముందు ఉంచిన నేపథ్యంలో సమైక్య అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్ఫూర్తికి కట్టుబడి ఉన్న వ్యక్తిగా ఈ ముసాయిదా బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. మా ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా, ఐక్యతగా రాష్ట్ర విభజన బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. 13వ శాసన సభలో నేను సభ్యునిగా ఉన్నటువంటి రోజుల్లో ఈ రాష్ట్ర విభజన కొరకు ముసాయిదా బిల్లు రావడం చాలా బాధాకరం. చాలా దురదృష్టకరం. ఈ బిల్లు రాష్ట్ర ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా ఉండటంతో, ఈ బిల్లును ఎంత మాత్రం సమర్థించలేము. ఈ బిల్లులో చాలా తప్పులున్నాయి. తప్పుల తడకగా వచ్చిన ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఇవాళ సీమాంధ్ర ప్రాంతంలో నాయకత్వం లేకుండా ప్రతీఒక్కరూ కూడా రోడ్డుమీదకు వచ్చి, ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలి, ఈ రాష్ట్రం సమైక్యంగా ఉంటేనే, ప్రజల మనోభావాలు బాగుంటాయి, అభివృద్ధి

బాగుంటుంది అంటూ ముక్తకంఠంతో ప్రతీ ఒక్కరూ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. నా నియోజక వర్గ ప్రజలందరూ కూడా ప్రతి క్షణం రోడ్డు మీదే ఉంటున్నారు. ఈ రాష్ట్రం సమైక్యంగానే ఉండాలని వాళ్ళందరూ కోరుతున్నారు. ఈ 13వ శాసన సభలో శాసన సభ్యునిగా ఈ ముసాయిదా బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. అధ్యక్షా, ఇవాళ సీమాంధ్ర ప్రజలందరూ కూడా 'ఈ హైదరాబాద్ మనది, ఈ రాష్ట్రం మనది' అనుకుంటున్నారు. భారత దేశంలో ప్రత్యేక రాష్ట్రం కోరింది రాజధాని లేని ప్రాంతంలోనే గానీ, రాజధానిని కలిగి ఉన్న ప్రాంతంలో కాదు. ఈ రాష్ట్ర రాజధానైన హైదరాబాద్, తెలంగాణలోనే ఉంది. అంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజల్లో ఇంటికొకరు చొప్పున మన హైదరాబాద్‌లో సెటిలై ఉన్నారు. హైదరాబాద్‌లో జాబ్ చేస్తున్నారంటే, అక్కడున్న పిల్లనిచ్చిన మామ, ఒక ఎకరమో, అర ఎకరమో అమ్మి, ఇక్కడ స్థలం కొని, ఒక ఇల్లు కట్టించి, 'మన హైదరాబాద్‌లో, మన రాజధానిలో మా అల్లుడు ఉన్నాడని, మన రాజధానిలో మా కూతురు ఉందని' అందరూ గొప్పగా అనుకుంటూ బ్రతుకుతున్నారు. లక్షలాది మంది ఇక్కడ పనులు చేసుకోవడానికి శ్రీకాకుళం జిల్లా నుండి వలసలు వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాద్ రాజధాని కాబట్టే, ఎన్నో ఇండస్ట్రీస్ ఇక్కడ వచ్చాయి. సాఫ్ట్‌వేర్ రంగం, ఆల్విన్, బిహెచ్ఇఎల్, డిఫెన్స్ ఫ్యాక్టరీల వంటివెన్నో ఇండస్ట్రీలు ఈ చుట్టుప్రక్కల ఉండడం చేత, ప్రజలు ఎక్కడెక్కడినుండో వచ్చి ఇక్కడ జాబ్ చేసుకొని బ్రతుకుతున్నారు. ఉన్నపళంగా ఈ రాష్ట్రాన్ని ముక్కలు చేస్తే, వాళ్ళు ఎక్కడికెళ్ళి బ్రతకాలి? 'చాలా ఇండస్ట్రీస్‌లో ఆంధ్ర వాళ్ళు ఎంత మంది పనిచేస్తున్నారు? తెలంగాణ వాళ్ళు ఎంత మంది పనిచేస్తున్నారు? అన్న వివరాలు సేకరిస్తున్నందున, ఈ రాష్ట్రం విడిపోగానే వీళ్ళందరూ వెళ్ళిపోవాల్సి వస్తుందనే విధంగా భయభ్రాంతులు కల్పిస్తున్నట్లు' మా ప్రాంత వాసులు ఎంతో మంది వాపోతున్నారు. వాళ్ళ బ్రతుకులు ఏమవ్వాలి? మా బిడ్డల బ్రతుకులు ఏమవ్వాలి? మా రాజధాని అనే ఉద్దేశ్యంతోనే అందరూ కలిసి హైందాబాద్ అభివృద్ధి చేశారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన సీమాంధ్ర వారికి కూడా పక్షపాతం లేదు. పక్షపాతం ఉండి ఉంటే నేటి పరిస్థితి ఇలా ఉండేది కాదు. మా బిడ్డల పరిస్థితి ఇలా ఉండేది కాదు. గతంలో 9 సంవత్సరాల పాటు పరిపాలించిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, విశాఖపట్నంలో, విజయవాడలో, చిత్తూరు జిల్లాలో కొన్ని, కొన్ని పరిశ్రమలు ఆంధ్రా ప్రాంతాలలో నెలకొల్పి ఉంటే నేడు ఇటువంటి పరిస్థితి ఉండేది కాదు. మా బిడ్డలందరూ 'అలో లక్ష్మణా' అంటూ పొట్ట చేతబట్టుకొని భయభ్రాంతులతో బ్రతుకుతున్నారు.

ఉ.10.50 KRR-KSV

శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో కొన్ని సీమాంధ్రలో కొన్ని ఫ్యాక్టరీలు పెట్టుంటే నేడు మా ప్రాంత పిల్లల పరిస్థితి ఈ రకంగా ఉండేది కాదు. ఈ రోజు లక్షలాది మంది భయబ్రాంతులతో బ్రతుకుతున్నారంటే వారి పరిస్థితి అరణ్యారోదనగా ఉంది. ఈ రోజు చాలామంది సభ్యులు తెలంగాణ వారిని దోపిడీ చేశారంటున్నారు. ఎక్కడ దోపిడీ జరిగింది? హైదరాబాదులో ఐదు వేల రూపాయలకు ఉద్యోగం చేస్తున్నారంటే, మా అల్లుడు హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నాడని, బాగా ఉన్నాడని, ఐదు ఎకరాల పొలాన్ని కట్నంగా ఇచ్చి పెళ్ళి

చేస్తే, ఆయన దానిని అమ్ముకొని, ఇక్కడ స్థలం కొని ఇళ్లు కట్టుకొంటే, దాన్ని దోపిడీ అంటారా? ఈ రోజు మా సీమాంధ్రలో ఉన్న వారందరూ, నోరు కట్టుకొని, వారి భార్యాపిల్లలను వదలేసి, దేశమంతా తిరిగి కోట్లాది రూపాయలు సంపాదించుకొని, వారి ప్రాంతాలలో గుడిసెలు, పెంకుటిల్లు ఉంటే వాటిని అమ్ముకొని, ఇక్కడ పెద్ద, పెద్ద బిల్డింగులు కట్టుకొంటే మాది దోపిడీనా అని అడుగుతున్నాను. కోట్లాది రూపాయలు తీసుకొచ్చి హాస్పిటల్స్, ఫ్యాక్టరీలు, ఎన్నో ఇండస్ట్రీస్ పెట్టారు. ఇవన్నీ ఎక్కడ పెట్టారు? ఇవన్నీ సీమాంధ్రలో పెట్టామా? వైజాగ్‌లో పెట్టామా? విజయవాడలో పెట్టామా? చిత్తూరులో పెట్టామా? ఇవన్నీ సీమాంధ్రలో పెట్టివుంటే, మా పిల్లల పరిస్థితి ఇలా ఉండేది కాదు. అక్కడ పెట్టలేదు కదా!

MR.DY.SPEAKER: Please conclude.

శ్రీ కె.నాగేశ్వర రావుః అధ్యక్షా, నా ప్రసంగాన్ని పూర్తి చేయనీయండి. సీమాంధ్ర వారు కోట్లాది రూపాయలు తీసుకొని వచ్చి హైదరాబాదు చుట్టుపక్కన పెట్టడమే మా దోపిడీనా? సీమాంధ్రకు చాలా అన్యాయం జరిగింది. రాష్ట్రం సమైక్యంగా ఉంటేనే బాగుంటుంది. నేను ఎం.ఎల్.ఏ.గా నా నియోజకవర్గ ప్రజల తరఫున, సీమాంధ్ర వారి తరఫున ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలని ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

MR.DY.SPEAKER: K. Sammaiah garu keep it mind, it is only 2 to 3 minutes.

శ్రీ కె. సమ్మయ్య (సిర్‌పూరు)ః అధ్యక్షా, మొట్టమొదటగా ఈ పదమూడవ శాసనసభ సమావేశాలలో మాట్లాడడానికి నాకు సమయమిచ్చినందుకు చాలా ధన్యవాదాలు. అదిలాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం రాష్ట్రంలోని మొదటి నియోజకవర్గం. ముఖ్యంగా, ఈ రోజు సభలో జరుగుతున్న సమావేశాలను బట్టి, సమైక్యవాదులు ఏ విధంగా తెలంగాణ దోపిడీ చేస్తున్నారో వివరిస్తాను. మా తెలంగాణ ప్రజలు చాలా అమాయకులు. శ్రీ నందమూరి తారక రామారావు గారి పాలనలో మా ప్రాంతంలో ఒకతను 8 సంవత్సరాలు ఎం.ఎల్.ఏ గా, చీఫ్‌విప్‌గా ఉన్నారు. నాకన్నా ముందు కమ్మ అతను ఎం.ఎల్.ఏ గా ఉన్నారు. మా ప్రాంతంలో సమైక్యవాదులను మేము ఎం.ఎల్.ఏలుగా చేశాం. మీ సీమాంధ్ర ప్రాంతంలో మా తెలంగాణ వారు ఒక్కరైనా కనీసం మునిసిపల్ ఛైర్మన్‌గా అయినా ఉన్నారా? ఒక్క వార్డ్ మెంబర్‌గా అయినా ఉన్నారా? అని అడుగుతున్నాను. మేము ఎంత మంచివారమో చెప్పండి. మా మంచితనాన్ని సీమాంధ్ర వారు ఉపయోగించుకొని మా వనరులు దోచుకోపోయి, మమ్ములను మోసం చేస్తే, మేము మీకు ఎందుకు మద్దతు ఇవ్వాలి? మేము ఈ విభజన బిల్లుకు మద్దతునిస్తున్నాం. మా తెలంగాణ రాష్ట్రం మాకు కావాలి. మా పిల్లల భవిష్యత్తు బాగుండాలి. 1100 మంది తెలంగాణ కోసం చనిపోయినా వీరికి కనికరం లేదు. బిల్లుకు నేను పూర్తిగా మద్దతిస్తున్నాను. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ బిల్లు ఎట్టి పరిస్థితుల్లో ఆగదు. నా నియోజనవర్గంలో నాగేష్ అనే పిల్లవాడు, అతని తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. తల్లి కూలి పని చేసి ఆ పిల్లవానికి పీ.జీ వరకు చదివించింది. ఈ సమైక్య రాష్ట్రంలో

ఉద్యోగం దొరకనందున "జై తెలంగాణ" అని అరుస్తూ రైలుకు ఎదురెళ్లి చనిపోయాడు. కనీసం వారి కుటుంబానికి సానుభూతి తెలిపేవారు లేరు. తెలంగాణ బిల్లుకు మద్దతు పలుకుతూ, మీరిచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. "జై తెలంగాణ".

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, నేను గౌరవ సభ్యులు మాట్లాడిన తరువాత వారి రికార్డ్ సరిచేయడానికి తమ ద్వారా ఒక సమాచారం సభ్యులకు చెప్పదలచుకున్నాను. శ్రీ పి.వి.నరసింహా రావు గారు రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచి భారతదేశానికి ప్రధానమంత్రిగా పని చేశారు. దీన్ని బట్టి ఆంధ్రప్రదేశ్‌లో అందరం ఒక్కటే, అందరం ఒక కుటుంబసభ్యులమనే భావనతోనే మెలిగాం, ఇప్పుడూ మెలగాలనే అందరి ఆకాంక్ష.

శ్రీ టి.హరీశ్ రావు(మైకు లేకుండా): అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్, చిన్న సబ్మిషన్.

(ఈ దశలో శ్రీ దేవినేని ఉమమహేశ్వర రావు గారు తనకు మైక్ ఇవ్వవలసిందిగా అధ్యక్ష స్థానాన్ని కోరసాగారు)

శ్రీ దేవినేని ఉమమహేశ్వర రావు (మైలవరం): నీరు, పదవులు దోచుకున్నారని భాద్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. రాష్ట్ర విభజన జరిగితే మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ లకు, అదే విధంగా ఎస్ఎల్‌బిసి, నల్గొండకు నీళ్ళు ఏ విధంగా తెస్తారో సోదరులను చెప్పమనండి. ప్రకాశం జిల్లాలో వెలుగొండకు ఏ విధంగా నీళ్ళు వస్తాయి? గాలేరు-నగరి, హంద్రీ-నీవా విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు చాలా అన్యాయం జరిగిందని బ్రిజేష్ ట్రిబ్యునల్‌లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రాబోయే రోజుల్లో కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాలు ఎడారవుతుంది. నాగార్జున సాగర్ క్రింద నల్గొండ, ఖమ్మం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 22 లక్షల ఎకరాలకు నీరు ఎలా వస్తుంది? మా బాధలు, కష్టాలు వీరికి ఏం తెలుస్తాయి? ప్రకాశం బ్యారేజీ దగ్గర మంచి నీటి కోసం అడుక్కోవాలి. ఈ రోజు వారు అడ్డగోలుగా మాట్లాడటం సరైంది కాదు.

శ్రీ ఎ. అమర్‌నాథ్ రెడ్డి (రాజంపేట): అధ్యక్షా, ఈ శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు మనసారా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగానికి వ్యతిరేకంగా, గతంలో దేశంలో జరిగిన విభజన సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఈ ముసాయిదా బిల్లు శాసనసభకు రావడం, నేను వైఎస్సార్ కడప జిల్లా రాజంపేట నియోజకవర్గ శాసనసభ్యునిగా, ప్రజల మనోభావాలకు అనుగుణంగా, ఈ ముసాయిదా బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. దాదాపు 180 రోజుల నుంచి సీమాంధ్ర ప్రాంతంలో ఏ ప్రజానాయకుడు, ప్రజాప్రతినిధి లేకున్నా స్వచ్ఛందంగా ప్రజలు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు ముందుకొచ్చి సీమాంధ్ర ఉద్యమానికి మద్దతునిస్తున్నారు.

ఉ.11.00 జివైజి/ఎస్ఎస్కె

దాదాపు స్వాతంత్ర్యోద్యమం తరువాత దాదాపు అలాంటి మహోన్నతమైన ఉద్యమం ఇది. తెలంగాణా ప్రాంతంలోనే కాదు సీమాంధ్ర ప్రాంతంలో కూడా రాష్ట్రం సమైక్యంగా ఉండాలని ఎంతో మంది మరణించడం జరిగింది. కుప్పం నుంచి శ్రీ కాకుళం దాకా రాయలసీమతో సహా అన్ని జిల్లాలు త్రాగునీరు, సాగు నీరు లేక ఉప్పునీటితో ఎడారిగా మారిపోయే ప్రమాదముంది. మా ప్రాంత ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా వుంచాలని కోరుకుంటూ ఈ విభజన బిల్లును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ శాసనసభ్యునిగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈరోజు సమయాభావం వలన దీనిపై పూర్తిగా మాట్లాడలేని పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మా భావాలను రాత పూర్వకంగా సమర్పించామని తెలియజేస్తూ మరొకసారి ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తున్నాను. తెలంగాణా ప్రాంతానికి చెందిన పి.వి.నరసింహా రావు గారిని ఈ దేశానికి అత్యున్నత పదవి అయిన ప్రధాన మంత్రిగా ఆ రోజున మా రాయలసీమ నుండి ఎన్నిక ద్వారా పంపించడం జరిగింది. ఏ రోజున కూడా మా ప్రాంత ప్రజలు ఆంధ్ర ప్రాంతం, తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతం అని ఆలోచించలేదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారత దేశంలోనే ఒక పెద్ద రాష్ట్రంగా దేశంలోనే ఈ రాష్ట్రానికి ఒక గౌరవం వుండాలనే మా ప్రాంత ప్రజలందరూ కోరుకోవడం జరిగింది. ఈ బిల్లును మేం పూర్తిగా వ్యతిరేకిస్తూ ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా వుంచి ఈ దేశంలో ఒక పెద్ద రాష్ట్రంగా వున్న మన రాష్ట్రంలోని ప్రజల నిర్ణయం ప్రకారమే రేపు భారత దేశంలో ప్రధాని కాబోయే అవకాశం కల్పించాలని ఆశిస్తూ ఈ బిల్లును మేం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ ఎన్.ఆనంద బాబు (వేమూరు): థాంక్యూ అధ్యక్షా, ఈ రోజు గౌ. భారత రాష్ట్రపతి ద్వారా పంపబడిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు,2013 మీద మాట్లాడే అవకాశం వచ్చినందుకు చాలా విచారిస్తున్నాను. ఈ రోజున సమైక్యాంధ్ర స్ఫూర్తితో రాష్ట్ర ప్రజల మనోభావాలకు, ఆకాంక్షలకు వ్యతిరేకంగా వుండే ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ, ఇతర రాజకీయ పక్షాలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.ఆంబేద్కర్ పేరును ఇక్కడ తీసుకురావడం చాలా విచారకరం. బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ గారు చిన్న రాష్ట్రాలకు అనుకూలమని ఆయన అనని మాటలను అన్నట్లుగా ఇక్కడ వక్రీకరించి సభను తప్పుదోవ పట్టించే విధానాలను కూడా నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. గుంటూరు జిల్లాలోని వేమూరు నియోజకవర్గానికి శాసనసభ్యునిగా వున్న నేను, కృష్ణా జిల్లాలోని పశ్చిమ డెల్టాకు ప్రాతినిధ్యం వహిస్తున్న నేను ఈ సందర్భంగా చెప్పదలచుకున్నదేమంటే గత ఐదారు సంవత్సరాలుగా మా ప్రాంతంలోని రైతాంగం పూర్తిగా వర్షాధారంగానే సాగుచేసుకునే పరిస్థితులేర్పడ్డాయి.

రాజశేఖర రెడ్డి గారు అధికారంలో వున్నప్పుడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులరేటర్ సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుండి 44 వేల క్యూసెక్కులకు పెంచడం వలన కృష్ణా డెల్టా బీడువారే పరిస్థితికి వచ్చింది. ఈ రోజున విభజన కనుక జరిగితే రాబోయే రోజుల్లో 13 లక్షల ఎకరాల ఆయకట్టున్న కృష్ణా డెల్టా మొత్తంగా బీడువారే పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో చంద్ర బాబు నాయుడు గారు అధికారంలో వున్నప్పుడు 485 అడుగుల నీటిమట్టం వున్నప్పుడు కూడా సాగర్ నుంచి డెడ్ లెవెల్ స్టోరేజీ వున్నప్పుడు సాగునీరందించి పంటలనాదుకున్న ఘనత చంద్ర బాబు నాయుడు గారిది. ఈ రోజున 510 అడుగుల నీటిమట్టం వుంటేనే కృష్ణా డెల్టాకు సాగు నీరు కాని, త్రాగు నీరు కాని అందించడానికి వీల్లేదని కోర్టు ఉత్తర్వులిచ్చినా ఆ కోర్టు ఉత్తర్వులను సవరించడానికి ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యా తీసుకోలేదు. ఇటువంటి పరిస్థితులో ఈ రాష్ట్ర విభజనకు కుట్ర జరుగుతున్నది. ముఖ్యంగా సీమాంధ్రకు చెందిన మొత్తం 175 శాసనసభ్యులకు గాను ఇప్పుడు 159 మంది శాసనసభ్యులు మాత్రమే ఇక్కడున్నారు. అందులో కూడా ఉప ప్రాంతీయ పార్టీ స్థాయిలో వున్న ఒక పార్టీ, అదేవిధంగా సీమాంధ్రలో వున్నటువంటి మా దళిత, గిరిజన సోదరులు కూడా కొంత మంది ఎఐసిసి స్థాయిలో కుట్రలు చేస్తున్నారు. ఈ రాష్ట్ర విభజనకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించవద్దని సీమాంధ్రలోని మా సోదర శాసనసభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తూ ప్రజా వ్యతిరేకంగా, రాజ్యాంగవ్యతిరేకంగా వున్న ఈ బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నమస్కారాలు తెలియజేస్తున్నాను.

డాక్టర్ బి.చంద్రావతి (వైరా) ః థాంక్యూ సర్ ఫార్ ది ఆపర్చునిటీ గివెన్. ఈ స్టేట్ రీఆర్గనైజేషన్ బిల్లును నేను సిపిఐ పార్టీగా బలపరుస్తున్నాను. తెలంగాణాలో ఉద్యమం ఏ రకంగా వుందో ఈ రోజున మనం చూశాము. మహిళలు, వృద్ధులు, యువకులు అందరు కూడా ఈ రోజున రాజకీయ నాయకుల కంటే ముందుండి నడిపిన ఉద్యమం ఇది. ఇటువంటి ఉద్యమం ఈ రోజున సఫలీకృతమై తెలంగాణా రాష్ట్రం ఏర్పాటవుతున్నది. ఇప్పటికైనా మాకు మంచి ఉద్యోగావకాశాలొస్తాయి, మా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అందరూ ఆశగా చూస్తున్నారు. ఈ 13 వ శాసన సభలో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో మేం కొత్తగా రాజకీయ జీవితం మొదలుపెట్టడం జరిగింది. గడచిన ఐదేళ్లుగా మేం అనేక ప్రజా సమస్యల మీద మాట్లాడాలని, మా నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం మా వంతు కృషి మేం చెయ్యాలని ఎంతో తపన పడ్డాము. ఈ అసెంబ్లీ సమావేశాల ముగింపు సమయంలో మాట్లాడడానికి ఈ విధంగా అవకాశం రావడం ఒకవైపు ఆనందంగా వున్నా మరొకవైపు కొంచెం ఇబ్బందిగా కూడా వుంది. ఇప్పుడున్న పరిస్థితులు చూస్తుంటే అన్ని రాజకీయ పార్టీలు కూడా ముందుగా ఒక నిర్ణయం చెప్పేసి ఈ రోజు వ్యక్తిగత రాజకీయ కారణాల చేత కావచ్చు, ఇతర కారణాల చేత కావచ్చు లేదా వారి రాజకీయ భవిష్యత్తునుకూడా దృష్టిలో పెట్టుకొని కావచ్చు యు టర్న్ తీసుకోవడం వల్ల అన్ని ప్రాంతాల్లోని ప్రజానీకంలో గందరగోళ పరిస్థితులేర్పడ్డాయి. కాట్టి నేను ఇప్పటికి కూడా రిక్వెస్ట్ చేసేదేమంటే ఒక రాజకీయపార్టీగా నిర్ణయం తీసుకున్నప్పుడు దానికి కట్టుబడి వుండి దానిని ముందుకు తీసికెళ్లే బాధ్యత శాసన సభ్యులుగా మనందరి మీదా వుంటుంది. కాబట్టి నేను ఆయా

ప్రాంతాల శాసనసభ్యులను  కోరేదేమంటే ఇప్పటికైనా  తీసుకున్న నిర్ణయాలలోని లోటు పాట్ల గురించి, ఆ లోటుపాట్లను ఏ విధంగా అధిగమించవచ్చునన్న వాటి గురించి  ప్రజానీకానికి అర్థమయ్యేలాగా నచ్చచెప్పి మన భవిష్యత్తును మరింత చక్కగా  ఏ విధంగా తీర్చిదిద్దుకోవచ్చనే విషయం పై దృష్టి పెడితే బాగుంటుందని సూచన ఇవ్వదల్చుకున్నాను. అందుకు ధైర్యం కూడా కావాలి.  ఆ విధమైన ధైర్యాన్ని అందరూ ప్రదర్శించాలని కోరుతున్నాను.  ఈ రోజు ఇరుప్రాంతాల్లో కూడా దళితులు,  గిరిజనులు బలహీన వర్గాల ప్రజలు అందరూ కూడా రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. ఉన్న రిజర్వేషన్లను అందిపుచ్చుకొని మాలాంటి వాళ్లం కొంతమంది  శాసనసభలో అడుగు పెట్టాము.  రాష్ట్రంలో రెండు ప్రాంతాలు ఉండటం వలన మా లాంటి వాళ్లకు అవకాశాలు మరింతగా పెరిగే అవకాశం ఉంది.  మా ఖమ్మం జిల్లాలో గిరిజనులు అత్యధికంగాఉన్నారు.  ఈ రోజున మనమందరం హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించే  మాట్లాడుకొంటున్నాము కాని మిగతా వెనుకబడిన జిల్లాల గురించి మాట్లాడుకోవడం లేదు.  ఎందుకంటే హైదరాబాద్  మన రాజధాని నగరం కాబట్టి  ఇక్కడ  అన్నింటికంటే ఎక్కువగా అభివృద్ధి జరిగింది.  మా ఖమ్మం  లాంటి గిరిజన జిల్లాల్లో  కూడా అభివృద్ధి  అన్నది దూరంగా ఉంది.  ఈ రోజున పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో చాలా  మంది  గిరిజనులు  భూనిర్వాసితులైనందున  వారికి  నష్టపరిహారం  మొదలైనవి న్యాయసమ్మతంగా  ఉండాలి.   ఆ  విషయం  మీద  దృష్టి  పెట్టాల్సిందిగా  నేను  ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**ఉ.11.10**

శ్రీ ఎ.మహేశ్వరరెడ్డి (నిర్మల్)ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు 2013 మీద మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు తమరికి  ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణా ప్రజల 60 సంవత్సరాల  ఆకాంక్షను గౌరవిస్తూ తీసుకువచ్చిన ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.  తెలంగాణా ప్రజల ఆత్మబలిదానాలు ప్రజల పోరాటాన్ని ఇక్కడ ఉన్న ప్రజలు నిర్విరామంగా ఎలాంటి హింస లేకుండా చేసిన ఉద్యమాలను గౌరవిస్తూ శ్రీమతి సోనియా గాంధీ గారు, యుపిఏ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును ప్రకటించినందుకు వారికి ధన్యవాదాలను తెలియజేస్తూ ఈ బిల్లును  పూరిగా స్వాగతిస్తున్నాను.

ఎక్కడైనా ఉద్యమాలలో పోరాటాలు చేస్తూ  అమరులైన వారిని ఎంతో మందిని  చూశాము. అలాంటి ఎంతో మంది ఉద్యమకారులకు, అమవీరులకు  ఈ తెలంగాణా పుట్టినగడ్డ.   అలాంటి తెలంగాణ గడ్డ మీద గత కొన్ని సంవత్సరాలుగా ఈ తెలంగాణాలోని యువత  ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం  ఉద్యమాలు చేస్తూ  ప్రత్యేక రాష్ట్రం ఏర్పడనందున నిరాశనిస్పృహలతో ఆత్మబలిదానాలను చేసుకున్నారు.  ఇది ప్రపంచ చరిత్రలో ఎక్కడా చూడలేదు.  వేలాది మంది ఆత్మ బలిదానాలను చేసుకున్న సంఘటనలను చరిత్రలో ఎక్కడా చూడలేదు.  ఇటువంటి పరిస్థితులలో

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును ప్రకటించినందుకు యుపిఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మా ప్రాంతానికి, మా ప్రాంత ప్రజలకు ఎంతో నష్టం జరిగినా కూడా మేము శాంతియుతంగా ఉద్యమాలను కొనసాగిస్తూ మా ప్రాంతంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళుతూ ఉంటే స్వయంగా ముఖ్యమంత్రిగారు నిన్న మాట్లాడుతూ 1956వ సంవత్సరంలో బూర్గుల రామకృష్ణారావు గారు ఏమి చేశారని ప్రశ్నిస్తూ మాట్లాడారు. ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా నేను చెప్పేదేమంటే బూర్గుల రామకృష్ణా రావు గారు తమ వ్యక్తిగత అభిప్రాయాలను ప్రక్కన పెట్టి పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు నడచుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అంతేకానీ మీలాగా ఇదే సభలో ఒకటి మాట్లాడి హైకమాండ్ ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించలేదని గుర్తు చేస్తున్నాను. ఇదే సభలో ముఖ్యమంత్రి గారు అనేకసార్లు మాట్లాడుతూ తెలంగాణ అనేది నా చేతిలో లేదు, అది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది, కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నానన్న మీరు ఈనాడు దానికి వ్యతిరేకంగా యూటర్న్ తీసుకొని ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో సభకు చెప్పవలసిన అవసరం ఉంది. నిన్న మీరు ముఖ్యమంత్రి హోదాలో ఈ సభలో చేసిన ప్రకటన రాజ్యాంగవిరుద్ధమని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు దాని మీద క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. అట్లాగే మీరు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకం జనాభా ప్రాతిపదికన జరగాలన్నారు. అది సరికాదు. ఏ ప్రాంతంలో ఎన్ని ఆస్తులను మీరు ఖర్చుపెట్టారో దానిని చూసినట్లయితే తెలంగాణాలో కేవలం 28 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. కాబట్టి మా వాటా ప్రకారం 28 శాతం మాత్రమే మాకు అప్పులను పంచాల్సిన అవసరముంటుంది.అంతేకానీ జనాభా ప్రాతిపదికన పంచడం సబబు కదు. అలా చేసినట్లయితే రాబోయే రోజుల్లో ఆ భారం మా మీద చాలా పడుతుంది.

ఇక హైకోర్టు విషయానికొస్తే ఉమ్మడి హైకోర్టు ప్రతిపాదనను తీసుకొచ్చారు. ఉమ్మడి హైకోర్టు ప్రతిపాదన వల్ల తెలంగాణాకు ఎలాంటి న్యాయం జరగదు. అది తెలంగాణా ప్రాంత ప్రజల గొంతునొక్కడమే అవుతుంది. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 37 మంది జడ్జీలు ఉంటే అందులో కేవలం 7 మంది మాత్రమే తెలంగాణా వారు. మిగతా 30 మంది సీమాంధ్ర వారే. ఈ విధంగా మా తెలంగాణా వారికి గత అనేక సంవత్సరాలుగా అన్ని విషయాల్లోనూ అన్యాయం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎ.మహేశ్వరరెడ్డి : గత 60 సంవత్సరాలుగా మా తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణా ప్రాంతంలో తెలంగాణా వారికే అన్ని విషయాలలో ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా నేను... (మైక్ ఆపివేయబడింది.)

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు (రాజమండ్రి): అధ్యక్షా, సమైక్య ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తికి కట్టుబడి ఉన్న వ్యక్తిగా నా నియోజకవర్గ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా, ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరియు నా వ్యక్తిగతంగానూ ఈ ముసాయిదా బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఈ 13వ శాసనసభలో నేను శాసనసభ్యుడిగా ఉన్న ఈ సమయంలో ఇటువంటి దురదృష్టకరమైన బిల్లు రావడం చాలా బాధాకరంగా ఉంది. అందువల్ల ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లులో రాష్ట్ర ప్రజల మనుగడకు అభివృద్ధికి ఆటంకం కలిగించే అంశాలు ఉన్న నేపథ్యంలో దీనిని నేను ఎంత మాత్రం సమర్థించలేను. భావోద్వేగాలు ఉన్నాయనో, అభివృద్ధి జరగలేదనో ఒక రాష్ట్రాన్ని విభజించడం అన్నది ఈ దేశ చరిత్రలో ఇంత వరకు జరగలేదు. ఒకసారి చరిత్రను చూసినట్లయితే ప్రపంచంలోనే ఎక్కడ కూడా ఇటువంటి సంఘటనలు జరిగినట్లు లేదు. 1960కి ముందు మన రాష్ట్రంలో 13 రాష్ట్రాలు ఉండగా ఆ తర్వాత కాలంలో 15 క్రొత్త రాష్ట్రాలు ఏర్పడి ప్రస్తుతం 28 రాష్ట్రాలు మన దేశంలో ఉన్నాయి. అయితే అయా రాష్ట్రాలు అక్కడ ఉన్న భౌగోళిక పరిస్థితుల కారణంగా ఏర్పడినవే గానీ భావోద్వేగాల కారణంగా ఏర్పడినవి కావు. ఇటువంటి సంఘటన ఎక్కడా జరగలేదు. కేవలం మన దగ్గరే జరుగుతున్నది. బహుశా ఈ దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర విభజన మంత్రుల కమిటీ రాష్ట్ర ప్రజల నుండి సూచనలు సలహాలను తీసుకుంటామని చెప్పినప్పటికీ ఏ విధమైన సలహాలను తీసుకున్నారు అధ్యక్షా? మనదేమైనా అమెరికా తరహాలో లాగా అభివృద్ధి చెందిన దేశమా? సదరు మంత్రుల కమిటీ సలహాలను, సూచనలను ఈ మెయిల్ ద్వారా తీసుకున్నారు అధ్యక్షా. ఈచట్ట సభల్లో ఎంత మంది సభ్యులకు ఈ మెయిల్ మీద అవగాహన వుందో నాకు తెలియదు కాని నాకు మాత్రం ఈ మెయిల్ మీద అవగాహన లేదు. మన రాష్ట్రంలో వున్న జనాభాలో అనేక మంది కర్షకులు, కార్మికులు వున్నారు. రైతులు అధికంగా వున్న మన రాష్ట్రంలో ఈ మెయిల్ ద్వారా అభిప్రాయ సేకరణ జరపడమన్నది ఎంత వరకు సమంజసమని నేను అడుగుతున్నాను. మన రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఇంతవరకూ ఎన్నడూ రాలేదు. అసలు ఈ బిల్లును తీసుకువచ్చిన పరిస్థితే చాలా దారుణంగా వుంది. మన రాష్ట్రానికి సంబంధించి ఆరేడు నెలల్లో ఎన్నికలు జరగబోతున్న తరుణంలో ఇలాంటి బిల్లును టేబుల్ అజెండా కింద తీసుకొచ్చారు. కొంతమందికి గంటల తరబడి మాట్లాడడానికి అవకాశమిచ్చారు. కాని నేను సీనియర్ శాసనసభ్యుణ్ణి కాబట్టి నాకు మాట్లాడడానికి ఒక ఐదు నిమిషాలు అవకాశమివ్వాలని కోరుతున్నాను. ఇవ్వాళ నా గుండె బాధపడుతుంది. ఎందుకంటే నా బిడ్డని తెలంగాణాలోని వారికిచ్చి పెళ్లి చేశాను. అందువలన నేను తెలంగాణాకు వ్యతిరేకమేమీ కాదు. నేను తెలంగాణాకు అనుకూలామే. అభిప్రాయ సేకరణను ఈ మెయిల్ ద్వారా చేయాలనుకున్నప్పుడు ఈ బిల్లును ఇక్కడికెందుకు అధ్యక్షా పంపించడం? 18 వేల ఈ మెయిల్స్ వచ్చాయన్నారు. అటువంటప్పుడు ఈ మెయిల్స్ ద్వారానే చట్టంచేయమనండి అధ్యక్షా.

శ్రీ కృష్ణ కమిటీని వేసి  ఆ కమిటీ చేసిన సిఫార్సులపై కేబినెట్‌లో చర్చించి   ఆ మేరకు నిర్ణయం తీసుకుంటామని గతంలో చెప్పడం జరిగింది.  అలా చేయకుండా ఈ మెయిల్స్ ద్వారా వచ్చిన అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకోవడం చాలా దారుణం. ఎక్కడైనా సరే, దేనికైనా సరే మెజారిటీ ప్రజల అభిప్రాయం అవసరమవుతుంది.  ఈ  హైదరాబాదులో దాదాపు 60, 70 లక్షల మంది ప్రజలున్నారు.     ఈ రోజున రాష్ట్ర విభజన కోసం  ఉద్యమాలు చేస్తున్న పార్టీకి  ఈ హైదరాబాదు నగరంలో ఒక్క కార్పోరేటర్  సీట్  కాని  ఒక్క ఎమ్మెల్యే  సీట్ కాని   గెలిచిన పరిస్థితి లేదు.     అలాంటప్పుడు    ప్రజల మనోభావాల పేరు చెప్పి ఈ బిల్లును వారి కోసం తీసుకురావడమేమిటి అధ్యక్షా?  నేను దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.  భారతదేశ చరిత్రలో కొత్త రాష్ట్రాల అవిర్భావ చరిత్రను ఒకసారి చూసినట్లయితే  1960కి ముందు 13  రాష్ట్రాలుండగా తరువాత కాలంలో మరో 15 రాష్ట్రాలేర్పడ్డాయి.  ఈ విధమైన బిల్లును తీసుకొచ్చిన చరిత్ర గతంలో ఎప్పుడూ లేదు.  చాలా తీవ్రంగా, దారుణంగా  ఈ బిల్లును  తీసుకొచ్చిన పరిస్థితి ఇది. శ్రీ కృష్ణ కమిటీని నియమించారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టారు.    వివిధ ప్రాంతాలు తిరిగి విభజనకు తీసుకోవలసిన  జాగ్రత్తలు,  చర్యలేమిటి, విభజిస్తే జరిగే పరిణామాలేమిటి  వంటివి అన్నీ వారి నివేదికలో  పొందుపరిచారు.  మరి ఆ నివేదికలోని అంశాలను  చట్టసభల్లోకి తీసుకొచ్చి చర్చించి వుంటే  ఇలాంటి పరిస్థితి ఏర్పడి వుండేది కాదు కదా అధ్యక్షా?  శ్రీ కృష్ణ   కమిటీ రిపోర్టును పట్టించుకోకుండా  తుంగలో తొక్కి  ఇవ్వాళ రాష్ట్ర విభజనకు పూనుకోవడం అన్నది రాజకీయ కారణాల చేత పూనుకున్న రాష్ట్ర విభజన లాగా వుంది కాని   ఉభయ ప్రాంతాలను ఒప్పించి  చేసే పరిస్థితి లేదు.

ఉ.11.20 bvk/asv

అలాగే ఈ రాష్ట్రం ఇప్పటికే ఎగువనున్న రాష్ట్రాలతో నదీజలాల సమస్యను ఎదుర్కొంటున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నదీజలాల సమస్య మరింత ఎక్కువవుతుంది. ఇప్పటికీ నదీజలాల విషయంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించాలని 30 సంవత్సరాల క్రితమే అప్పటి ముఖ్యమంత్రి తెలంగాణకు చెందిన టంగుటూరి అంజయ్య గారు శిలాఫలకం వేశారు. నేను వాస్తవాలే చెబుతున్నాను. ఆ శిలాఫలకం శిలాఫలకంలాగానే ఉండిపోయింది. కావేరి జలాలలో ఒక్క టీఎంసీ నీటి కోసం తలలు నరుక్కుంటున్నారు. గోదావరి నదీజలాలు ప్రతి సంవత్సరం 3000 టీఎంసీలు సముద్రంలో కలిసిపోతుంటే ఈ రాష్ట్రాన్ని పరిరక్షించలేకపోవడానికి ఈ చట్టసభలే కారణమని అడుగుతున్నాను. ఒక్క టీఎంసీ నీటి కోసం కూడా రాబోయే రోజుల్లో ఇబ్బందులు వస్తాయి. మహారాష్ట్ర బాబ్లీ ప్రాజెక్టు నిర్మించడంవలన, కర్ణాటక ఆల్మట్టి డ్యాం నిర్మించడంవలన ఇప్పటికే నీటి ఇబ్బందులను రాష్ట్రం ఎదుర్కొంటున్నది. ఇలాంటి సంఘటనలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర విభజన జరిగినచో విడిపోయిన తరవాత కొట్టుకొని చద్దామంటున్నారా?  మీరు సమయం ఇస్తే కొంత వివరంగా మాట్లాడతాను. గౌతమబుద్ధుడు సంతవ్సరాల కిందట ఏమి చెప్పాండో ఒకసారి చూడండి. బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు బౌద్ధమతం స్వీకరించడానికి నదీజలాలే కారణమని చెప్పారు. రాష్ట్రంలో పనికొచ్చే విషయాలపై చాలా తక్కువ

సమయం, పనికిరాని విషయాలపై ఎక్కువ సమయం సభలో కేటాయించడం జరుగుతోంది. పనికిరాని విషయాలపై గంటల తరబడి మాట్లాడతారు. మీరు ముగించమంటే ముగిస్తాను కానీ చెప్పాల్సింది చాలా ఉంది. నాకు కొంత సమయం ఇచ్చారు కాబట్టి కొన్ని విషయాలను చెప్పాలనుకుంటున్నాను. రాష్ట్ర విభజన గురించి వాస్తవాలు చెబితే ఈ సభలో నిజంగా తల దించుకోవాలి. అలాంటి సంఘటనలున్నాయి. హైదరాబాద్ రాజధానితోబాటు, విద్య, వైద్యం గురించి సభలో గంటల తరబడి మాట్లాడవచ్చు. కానీ చట్టసభలో మంచికి ఆస్కారం ఉండదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌ను ఇలాగే కొనసాగించాలని కోరుతూ, సమైక్యాంధ్రప్రదేశ్‌కు కట్టుబడి ఉంటూ ఈ బిల్లును మాత్రం వ్యతిరేకించకపోతే రాబోయే రోజుల్లో ఇది దేశ మనుగడకే గొడ్డలిపెట్టు, ప్రమాదకరమని తెలియజేస్తున్నాను. ఈ బిల్లుపై నా అభిప్రాయాన్ని గౌరవ సభాపతిగారికి రాతపూర్వకంగా పంపిస్తాను. దానిని కేంద్రానికి పంపించమని కోరుతూ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ కలిడింది సూర్యనాగ సన్యాసిరాజు (చోడవరం)ః అధ్యక్షా, ఈ బిల్లుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు, 2013ను విశాఖపట్నం జిల్లా చోడవరం నియోజకవర్గ ప్రజల మనోభావాలను అనుగుణంగా, నా వ్యక్తిగత అభిప్రాయానికి అనుగుణంగా తీవ్రాతితీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లు తెలుగు జాతి ప్రజల మనోభావాలను, మన రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీసే పరిస్థితి ఉంది కాబట్టి ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. సహజంగా ఏ బిల్లు రూపొందించినా ఆ బిల్లు రూపొందించడానికి కారణాలు తెలియజేయాలి. ఈ బిల్లును రాజకీయ కారణాలతో రూపొందించారు కాబట్టే ఆ విషయాలు పొందుపరచలేని పరిస్థితి ఉంది. అదే విధంగా ఈ బిల్లు ఆమోదం పొందితే ఏ విధమైన లాభాలు వస్తాయో కూడా ఈ బిల్లులో పొందుపరచలేదు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం గతంలో రాష్ట్ర విభజన నిర్ణయం 2009 డిసెంబర్ 9వ తేదీన ప్రకటించినపుడు జరిగిన పరిణామాల దృష్ట్యా జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని నియమించి, ఆ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పర్యటించి, నివేదికను రూపొందించి ఆరు సిఫార్సులను చేస్తే కనీసం ఆ సిఫార్సులను కూడా ఈ బిల్లులో పొందుపరచలేదు. అదే విధంగా ఈ రోజు ఈ సభలోని సభ్యులందరినీ కోరుతున్నాను. తొలి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. భగవంతుడి దయవల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది కానీ ఏ ఒక్కరి గొప్పతనం కాదు. కేవలం నైసర్గిక స్వరూపం వలన ఈ రాష్ట్రం ఏర్పడినది. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ఒకసారి అవగాహన చేసుకోవాలి. రాష్ట్రంలోని నదుల విషయానికొస్తే కోస్తా ప్రాంతంలో గోదావరి, కృష్ణా, వంశధార, రాయలసీమలో పెన్నా, తుంగభద్ర, తెలంగాణలో గోదావరి, మంజీర, మూసీ, పాలేరు, పెన్‌గంగ, ప్రాణహిత, కృష్ణా, భీమ నదులున్నాయి. ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, తెలుగు భాష మాట్లాడే వారందరినీ కలిసి ఉండాలనే ఉద్దేశంతో తెలుగు భాషా ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పరచడంతో ఈ విధమైన నైసర్గిక స్వరూపం వచ్చింది. అదే విధంగా రాష్ట్రంలోని కోస్తాలోని చాలా జిల్లాలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో అటవీప్రాంతం ఎక్కువగా ఉంది. అదే విధంగా

తెలంగాణ ప్రాంతంలోని ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్లు, నల్గొండ జిల్లాలలో అటవీప్రాంతం ఉంది. వాతావరణ సమతుల్యతతో అన్ని విధాలుగా చక్కని వాతావరణం ఉన్నది. అదే విధంగా ఖనిజాలకు సంబంధించిన విషయానికొస్తే మన రాష్ట్రంలో అన్ని రకాల ఖనిజాలు లభ్యమయ్యే పరిస్థితి ఉంది. (మైక్ కట్ చేయబడింది)

(తెలుగుదేశం సభ్యులు తమ సభ్యుల ప్రసంగం పూర్తి చేసేందుకు మైక్ కొనసాగించాలని కోరసాగారు)

శ్రీ బి.బిక్షమయ్య (ఆలేరు): అధ్యక్షా, చారిత్రాత్మక బిల్లుపై చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ బిల్లును సమర్థిస్తూ నా మద్దతు తెలుపుతున్నాను. ఈ బిల్లును పంపించిన గౌరవ రాష్ట్రపతి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదే విధంగా నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించిన శ్రీమతి సోనియాగాంధీ గారికి, ప్రధానమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

(తెలుగుదేశం సభ్యులు తమ సభ్యుల ప్రసంగం పూర్తి చేసేందుకు మైక్ కొనసాగించాలని కోరసాగారు)

MR.DEPUTY SPEAKER: Please conclude. KSNS Raju garu, please conclude.

శ్రీ కలిడింది సూర్యనాగ సన్యాసిరాజు: అధ్యక్షా, సభలో ఉన్న పెద్దలను మీద్వారా కోరుతున్నాను. తొలి భాషాప్రయుక్త రాష్ట్రంగా మన రాష్ట్రం ఏర్పడినది. మన రాష్ట్రంలో అటవీప్రాంతంతోబాటు సుదూరమైన సముద్రతీర ప్రాంతం ఉంది. మనమందరం కలిసి ఉండి నదీజలాలను ఉపయోగించుకొని అభివృద్ధి చేసుకోవాలి. ఈ విధంగా విభజన చేయడం తగదని నా అభిప్రాయం. నేనొక సూచన చేయదలచుకున్నాను. వెనుకబడిన ప్రాంతాలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్నాయి. అవసరమైతే ఈ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి మనమందరం కట్టుబడి ఉండి చట్టాలను రూపొందించేందుకు మనమందరం సిద్ధంగా ఉన్నామని తెలియజేసుకుంటున్నాను. వెనుకబాటుతం కారణంగా చూపిస్తే రాష్ట్ర విభజన చేయడం తగదని, కేవలం రాజకీయ కారణాలతో సోనియాగాంధీ గారు ఈ విధమైన నిర్ణయం తీసుకున్నందుకు విభజనను నేను వ్యతిరేకిస్తున్న విషయాన్ని, నా అభిప్రాయాన్ని భారత రాష్ట్రపతి గారికి పంపించవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎ.అన్నపూర్ణమ్మ (ఆర్మూరు): అధ్యక్షా, ఈ బిల్లుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. ఈ రోజు ముసాయిదా బిల్లు మీద చర్చ జరుగుతున్న వేళ ఒకపక్క తెలంగాణ వస్తుందని తెలంగాణ ప్రజలకు ఆనందమైతే, కొందరు సభ్యులు ఈ బిల్లుకు అడ్డుతగులుతామని, ఆపుతామని చెబుతున్న తీరు చూస్తుంటే బాధ కలుగుతున్నది. నిన్న ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు మాట్లాడుతూ సునామీని ఆపలేదు

గానీ తెలంగాణ బిల్లును అడ్డుకుంటానని చెప్పిన తీరు, నిన్న అసెంబ్లీలో మాట్లాడిన తీరు చూస్తుంటే మరలా తెలంగాణ కోసం తెలంగాణ విద్యార్థులు, యువకులు ఆత్మహత్యకు పాల్పడతారేమోనని భయం కలుగుతున్నది. ఈ రోజు తెలంగాణవాదం గట్టిగా ఎందుకు వినిపిస్తున్నదో మనం మాట్లాడుకోవాల్సిన అవసరముంది. ఇంతవరకు పరిపాలించిన పాలకులందరూ కూడా తెలంగాణ అభివృద్ధికి దోహదపడకుండా, పెద్ద మనుషుల ఒప్పందానికి కట్టుబడకుండా తొక్కిపెట్టడంతో తెలంగాణ అభివృద్ధికి నోచుకోకపోవడం వల్ల, యువతకు ఉద్యోగాలు రాక, అభివృద్ధి లేక వెనుకబడింది. వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రం రావాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ ఉంది. దీనికి కారణమేమంటే ఆచార్య జయశంకర్ గారు. వారు ప్రస్తుతం లేరు. వారిని నేను మా మేనమామగారితో వెళ్లి కలిశాను. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం సాకారమవుతున్న వేళ వారు లేకపోవడంతో తెలంగాణ ప్రాంత ప్రజలందరూ బాధపడుతున్నారు.

ఉ.11.30 ఏఎస్‌వి/కెఎంఎస్

అధ్యక్షా, ఆయన్ని తెలంగాణా జాతిపిత అని పిలుచుకుంటారు. ఒకసారి ఆయన్ని నేను కలిసినప్పుడు, ఆయన మాట్లాడే తీరు గానీ, తెలంగాణాకు జరిగిన అన్యాయం గురించి గానీ, వారు లెక్కల రూపంలో చెబుతుంటే, ప్రతి ఒక్క వ్యక్తి కూడా తెలంగాణాకు అన్యాయం జరిగిందని అన్యులు కూడా అనుకుంటున్న వేళ..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్..

శ్రీమతి ఏ.అన్నపూర్ణ: ఒక్క నిమిషం సార్. ఈ రోజు తెలంగాణా వస్తుందని మేమంతా ఎంతో ఆశతో ఉన్నాం. ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీశైలం ప్రాజెక్టు కట్టినప్పుడు దాని క్రింద ఉన్నటువంటి నిర్వాసితులకు, భూములు కోల్పోయినటువంటి రైతాంగానికి అందరికీ వడ్డీతోబాటు నిధులిచ్చారు. ఎస్సారెస్పీ కట్టి ఇప్పటికి 40 ఏళ్లు దాటుతోంది. అయినా నిర్వాసితులెవ్వరికీ ఇప్పటికీ కూడా డబ్బులివ్వలేదు. అధ్యక్షా, చెప్పి చెప్పి ...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్..

శ్రీమతి ఏ.అన్నపూర్ణ: ఒక్క నిమిషం సార్. చెప్పి, చెప్పి విసిగిపోయినటువంటి రైతులున్నారు. ఈ ప్రాజెక్టు క్రింద భూములు పోయాయి, ఇళ్లు పోయాయంటే మాత్రం మాకు పరిహారం ఇవ్వరు. అదే, శ్రీశైలం ప్రాజెక్టు క్రింద నిర్వాసితులైన వారందరికీ ఇంటింటికీ ఉద్యోగాలు, భూములు పోయిన వాళ్లందరికీ కూడా డబ్బులిచ్చారు. ఇది పక్షపాతం కాదా? అని నేను అడుగుతున్నాను. అక్కడి రైతులు, ఇక్కడి రైతులు అందరూ సమానమే. ఖచ్చితంగా ప్రాంతాల

వారీగా బేధాలు చూపించారు కాబట్టే, తెలంగాణా వాదం బలపడింది. కాబట్టి, తెలంగాణా రావాలి, తెలంగాణా రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

సార్, ఒక్క నిమిషం. నేను మా ప్రాంతానికి సంబంధించి కొన్ని సవరణలిచ్చాను. మా దగ్గర బ్రహ్మాండంగా పసుపు పంట పండుతుంది. మొన్నటి వరకు క్వింటాలుకు రూ.16,000/- ధర పలికింది. ఇప్పుడు రూ.6,000లకు పడిపోయింది. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటయ్యాక ఖచ్చితంగా పసుపు కొనుగోళ్లకు సంబంధించి ఒక బోర్డు ఏర్పాటు చేస్తే, రైతులకు గిట్టుబాటు ధర, మద్దతు ధర లభిస్తుంది. కాబట్టి, సవరణల్లో భాగంగా దీన్ని బిల్లులో పొందుపరచాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. అదేవిధంగా ఈ ముసాయిదా బిల్లు కూడా..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్..

శ్రీమతి ఏ.అన్నపూర్ణ: అధ్యక్షా, మేం మాటి మాటికీ లేవము. ఎప్పుడో ఒకసారి మాట్లాడతాము. మీరు అందరికీ రెండు నిమిషాలు టైమిస్తే, మాకు పది నిమిషాలు ఇవ్వాలి సార్.

MR.DEPUTY SPEAKER: Please conclude. I can spare maximum 3 minutes… Please conclude.

శ్రీమతి ఏ.అన్నపూర్ణ: థాంక్యూ సార్. ఇంకొక విషయం చెప్పాలి. దయచేసి ఈ ముసాయిదా బిల్లుకు ఎవ్వరూ కూడా అడ్డుపడకండి. నేను మొన్న ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు మాట్లాడాను. "సార్, మీ పార్టీ వారు తెలంగాణా ఇస్తామని చెప్పారు. మీరు తెలంగాణా ఇవ్వాలి. ఇవ్వకపోతే మీ పార్టీ మనుగడకే కష్టం. మీరు తెలంగాణా ఇస్తున్నారు. మీరు మాటి మాటికీ అడ్డుపడకండి" అని వారిని కూడా కోరాము. కాబట్టి, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాము. దయచేసి, మీరు ఈ బిల్లుకు అడ్డుపడకండి, ఖచ్చితంగా సహకరించండి అని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. ఈ ముసాయిదా బిల్లుకు నా సంపూర్ణ సహకారాన్ని, సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ జైహింద్.

శ్రీ బి. భిక్షమయ్య (ఆలేరు) : అధ్యక్షా, తెలంగాణా ముసాయిదా బిల్లుపై జరుగుతున్న చారిత్రాత్మక చర్చలో మాట్లాడడానికి నాకు ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లును సమర్థిస్తూ, మద్దతు తెలుపుతున్నాను. ఈ బిల్లు పంపిన గౌరవ రాష్ట్రపతి గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, ఈ నిర్ణయం తీసుకున్నటువంటి యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారికి, ప్రధానమంత్రి గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉద్యమంలో అమరులైన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

అధ్యక్షా, చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఈ రాష్ట్రపతి గారి మీద, రాజ్యాంగం మీద గౌరవం ఉన్నటువంటి సభ్యులు, రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన సభ్యులందరూ కూడా ఈ రోజు రాష్ట్రపతి పంపిన బిల్లును సమర్థించాలి. అలా సమర్థించకుండా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర నుండి సభ్యుల వరకూ దీన్ని వ్యతిరేకిస్తుండటం చాలా బాధాకరమైన విషయం. ఎందుకంటే, ఈ రాజ్యాంగ ప్రక్రియలో భాగంగా మనమందరం కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డటువంటి వాళ్లం. రేపు ఒకవేళ మీ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలు ఏమైనా ఉంటే వాటిని గురించి చెప్పాలి గానీ, రాష్ట్రపతి గారు పంపినటువంటి ఈ ముసాయిదా బిల్లును వ్యతిరేకిస్తున్నామని చెప్పడం నిజంగా చాలా బాధాకరమైన విషయమని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ రోజు నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ పారుతున్నా, నా ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలకు ఒక్క చుక్క నీరు కూడా అందడం లేదు. నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో బడుగు, బలహీన వర్గాలు శ్రమజీవులుగా మారి, ఆ రోజున దాని నిర్మాణంలో పాల్గొని అమరులైన వారు ఎంతోమంది ఉన్నారు. కానీ, ఈ రోజుకు కూడా నల్గొండ జిల్లాకు వెళుతుంటే నాగార్జున సాగర్‌లో నీళ్లు కనపడతాయి గానీ, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన నల్గొండ జిల్లాకి త్రాగడానికి గుక్కెడు నీళ్లు కూడా కరువన్న విషయాన్ని, ఈ జిల్లాను ఉదాహరణగా చూపించి చెబుతున్నాను. మరి దానికి పాలకులు ఏవిధంగా సమాధానం చెబుతారో చెప్పాలి. తమకు ఎలాంటి వ్యత్యాసం లేదని చెప్పడం ఎంతవరకు ధర్మం అధ్యక్షా? అందువల్ల మీ ద్వారా నేను కోరుతున్నాను. ఈ రోజు బీబీనగర్‌లో నిమ్స్ ఉంది. ఆ రోజు 2005–2006లో ఏర్పాటు చేసిన నిమ్స్ ఇప్పటి వరకు కూడా నిరుపయోగంగా ఉంది. అది రోగులకు పనికిరాకుండా, నిరుపయోగంగా ఉన్నదంటే ఇంతకంటే ఎక్కువ వ్యత్యాసం ఏముంది?

అధ్యక్షా, నేను ఒక్కటే విషయం అడుగుతున్నాను. ప్రతి ఒక్కరు కూడా ఇవాళ రాజ్యాంగబద్ధంగా లేకుండా వ్యవహరించడం సబబు కాదు. అన్ని పార్టీలను విచారించిన తరువాతే శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చింది. దాంట్లో రాష్ట్రాలను విభజించమని కూడా ఉంది. మీరు ఆ రిపోర్టును కూడా పరిహాసం చేసే విధంగా మాట్లాడుతున్నారు. ఈ రోజు మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలపడమే కాకుండా, జరిగినటువంటి అనేక అన్యాయాలను పరిశీలిస్తే.. ఇవాళ ఒకట్రెండు కాదు, అనేకం ఉన్నాయి. ఇక్కడున్నటువంటి తెలుగుదేశం పార్టీ గాని, వైఎస్సార్ సీపీ పార్టీ గాని, అనేక పార్టీలు ఆ రోజున 'తెలంగాణా మీరిస్తే మేం వద్దంటున్నామా?' అన్నారు. తరువాత జబ్బలు చరిచారు. తొడలు చరిచారు. 'తెలంగాణా మేమిస్తే మిమ్మల్ని దోషిగా నిలబెడతాం' అని చెప్పిన మాటలున్నాయి. అదే ఈ రోజు మా పార్టీలోని వాళ్లు గానీ, అక్కడున్న పార్టీలోని వాళ్లు గానీ ఒక నిర్ణయం తీసుకున్న తరువాత కూడా ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? ఇది ఈ ఒక్క రోజులో నిర్ణయమయ్యిందా అధ్యక్షా? చాలా రోజుల నుండి.. 1969 నుండి జరుగుతున్న చారిత్రాత్మకమైన పోరాటం ఇది. 2004లో, 2009 లో ఎన్నికల్లో జరిగిన పొత్తుల్లో కూడా తెలంగాణా అంశం అందరికీ గుర్తు లేదా? అన్ని పార్టీలకూ గుర్తు లేదా? ఇది

సుదీర్ఘమైన పోరాటం. అన్ని రాజకీయ పార్టీలతో అనేక కమిటీలు వేసి చర్చించి, ఇన్ని రోజుల సుదీర్ఘ పోరాటం తరువాత, ఇంతమంది అమరులైన తరువాత జరిగిన నిర్ణయానికి అందరూ సంపూర్ణంగా మద్దతు తెలపాలని అన్ని పార్టీల నాయకులను కోరుతున్నాను.

శ్రీ డి.వై. దాస్ (పామర్రు)ః అధ్యక్షా, ఈ రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించే నిమిత్తం, ఈ బిల్లులో ఉన్న సమస్యలన్నింటినీ కూడా చర్చించే విషయంలో మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

Firstly, AP State Division is being done in violation of the Constitution of India and ignoring the sentiments of majority of the people of the State. Sir, under Article-3 of the Constitution, a new State may be formed or established. Parliament may form a State or alter the boundaries etc., of existing states sand thereby change the political map of India.

ఉ.11.40 BVR – KMN

But, in a Democratic country, majority opinion shall always prevail. Unless the Article 3 is amended so as to come within the category of special majority for amendment and the bill referred to by the President to the Legislature of the State must be passed by the Legislature of that State, it can be inferred that the majority opinion which is a political as well as legal term in democracy, has not been honoured. In the present case, the bill is referred to only for expressing their views of the Legislature of A.P. State, but even though the majority views of the State Legislature are against bifurcation of the State the Parliament can go ahead with the introduction of the Bill in the Parliament, which is not in consonance with traditional and popular policy of democracy.

Further, as per 32nd amendment to the Indian Constitution, 1974 the Hon'ble President may by order with respect to the State of Andhra Pradesh provide, having regard to the requirements of the State as a whole, for equitable opportunities and facilities for the people belonging to different parts of the A.P. in the matter of public employment and in the matter of education, and different provisions may be made for various parts of the State.

Further, for amending or deleting the said amendment, as per Article 368, it must be effected by a majority of the total membership of each House of Parliament as well as by a majority of not less than 2/3 of the members of that House present and voting, whereas bifurcation of the State can be effected by simple majority.

Since, this 371 (D) is an amendment to the Constitution, the Centre shall first amend / delete the 371 (D), to facilitate introduction of Bill for bifurcation of the State. Otherwise, the present Bill will be un-constitutional, because this does not come within 1st schedule and 4th schedule and supplemental, incidental and consequential matter under Article 4. Therefore, the division of the State is not possible unless and until Article 371 (D) is amended or deleted.

MR.DEPUTY SPEAKER : Please conclude…Please conclude Das garu…

శ్రీ డి.వై. దాస్ః అధ్యక్షా, మేము దళిత కమ్యూనిటీకి సంబంధించిన వాళ్లం. మాకు ఎన్నో ప్రాబ్లమ్స్ ఉన్నాయి. దయచేసి, మీరు మాకు పది నిమిషాల టైమివ్వకపోతే మేమేమీ మాట్లాడలేము. సీమాంధ్రలో ఉన్నటువంటి ప్రాబ్లమ్స్ అన్నీ కూడా ఈ రోజు మీ నోటీసుకి తీసుకురావాలి. ఏదో కంటితుడుపుగా రెండు, మూడు నిమిషాలు మాట్లాడితే ఇక్కడ కుదరదు. మా మనోభావాల్ని, మా నియోజకవర్గంలో ఉన్నటువంటి మూడు లక్షల మంది ప్రజల మనోభావాల్ని తమరి ద్వారా హైకమాండ్‌కు, యూపిఏ గవర్నమెంట్‌కు చెప్పుకునే అవకాశమివ్వండి అధ్యక్షా. విమర్శలకి, ప్రతి విమర్శలకి ఎన్నో రోజులు ఇక్కడ మనం తగులబెట్టాం. ఎన్నో రోజులు వేస్ట్ చేశాము. కేవలం పదిహేను నిమిషాలివ్వమని అడుగుతున్నాం. Please permit me for 15 minutes. ఇంకా నాలుగు పేజీలు మాత్రమే ఉన్నాయి. దయచేసి, మీకు రెండు చేతులూ జోడించి అడుగుతున్నాను. దయచేసి మాకు టైమివ్వండి.

MR. DEPUTY SPEAKER: I am sorry. I cannot give you 15 minutes time. Your time is over. Please conclude..

SRI. D.Y.DAS: Mr. Speaker, sir, I would further like to bring to the notice of the Hon'ble Chair that there are several lacunae in the Bill. Every Bill has objectives and financial statements, but there is no statement of objectives and no financial statement in the bill. In my opinion, there is no objective in this bifurcation of the State, since nothing beneficial to the people of the State can be achieved except raising plethora of grievances of Seemandhra people and nothing concrete to be achieved for the welfare of the Telangana people except politically calculated advantages which may be realistic or not, but rendering lot of political uncertainty.

The Bill provides for a common Governor for both the successors states of Andhra Pradesh and Telangana for such period as may be determined by the President. The circumstances exist in Arunachal Pradesh are different from that of A.P. The constitutional history and sensitive location of Arunachal Pradesh necessitated while conferment of Statehood, to insert Article 371 (H) by the Constitution ($55^{th}$ amendment) Act, 1986, providing the Governor of Arunachal Pradesh special responsibility with respect to Law and order in the State. This requires constitutional amendment and therefore, it may not be feasible to incorporate a provision to that effect in the state reorganization Act relating to bifurcation of A.P.

MR. DEPUTY SPEAKER: Please conclude…… Das garu… Please conclude…Yes, Christina Lazarus….

SMT. CHRISTINA LAZARUS: Speaker Sir…. Hon'ble Member is on his legs..

శ్రీ డి.వై.దాస్ః (మైకు లేకుండా) అధ్యక్షా, దయచేసి అవకాశమివ్వండి. ఇంకా రెండు పేజీలు మాత్రమే ఉన్నాయి. మూడు నిమిషాలు సమయమివ్వండి. ఈ సభలో కొట్టుకోవడానికి గంటల తరబడి సమయమిస్తారు. మా వాదనలు చెప్పుకునేందుకు మాత్రం మాకు రెండు నిమిషాల సమయమివ్వరా? ప్లీజ్.. ప్లీజ్ .. రెండు నిమిషాల సమయమివ్వండి..

MR. DEPUTY SPEAKER: Please conclude. The rest of your speech, you please send a copy so that it will be treated on the records.

SRI D.Y.DAS: Sir, only two minutes. I am concluding. However, Group of Ministers felt that, considering internal security threats as well as the concerns of those people of the Hyderabad City, a special responsibility should be given to the Governors to ensure that issues related to the internal security, law and order and management of Government accommodation would be handled in even manner. But entrusting such responsibility to the Governor requires constitutional amendment and a provision cannot be incorporated in the bill.

It has been proposed to have a common Governor who will decide upon matters in the discharge of these functions, on the advice of Council of Ministers of the respective Successor States whose decision will be final. It is pertinent to mention here that there are all possibilities of difference of opinion in the advice to be tendered by the Council of Ministers.

There must be clear cut provision as to the safeguards on the life, liberty and properties of the Seemandhra people in Hyderabad and other parts of the Telangana.

It is not correct that without apparent constitutional backing, the provision for locating the capital of a state in the territory of another state as terming it common capital for both the states. Therefore it is appropriate to make Hyderabad Metropolitan Development Authority area as an Union Territory on the lines of New Delhi and Pondicherry. On the other hand, how a Chief Minister of State to governs from another State. Therefore, proposal for making HMDA area as an Union Territory is a feasible one.

(BELL)

The criterion adopted for apportionment of public debt is arbitrary, as it should be based on project specific outcomes, but no on the basis of population.

There are serious problems in regard to distribution of Krishna , Godavari and Thungabhadra Waters. River water sharing is a state subject and in order to avoid any further complications and troubles that may emanate there from, the State Legislature shall be allowed to resolve river waters distribution and insert the specifics that are agreed upon between Seemandhra and Telangana in the State reorganization bill. Water sharing being made a Central subject, we are already facing tough time after Brijesh Kumar Tribunal on Krishna Waters.

MR. DEPUTY SPEAKER: Please conclude. I am sorry. You have already taken much time.

SRI D.Y.DAS: Yes Sir, I am concluding. Only one minute. There is necessity to resolve power problem between two regions amicably before bifurcation of state level. More than 60% power produced in the state is being utilized in Telangana region where water for cultivation is pumped through lift irrigation schemes.

The draft bill is made without complying with constitutional provisions and proper home work has not been done as is evident from the draft bill that it did not get down to the specifics of various serious problems like employment, rivers water sharing, power etc. The employees of Seemandhra who have joined service in the present Andhra Pradesh State services must be given choice to opt the services either of two regions, as otherwise, for no fault of them, their living conditions would be forcibly distributed which is inhuman.

The proposal for common High Court would complicate the matters further, instead of resolving the existing split in the judiciary. It is always better to establish separate High Courts of both the regions in order to have smooth function of Judiciary. The Center should announce separate High Court for both the regions.

As it appears, the draft bill does not satisfy the people of both the regions.

Regarding Bhadrachalm, it is an undisputed fact that originally a part of East Godavari District; it was merged with Khammam District of Telangana region for administrative convenience in 1959, three years after the merger of Hyderabad State and Andhra Pradesh in 1956. Therefore, the claim of Seemandhra people over Bhadrachalam is justifiable. The Center shall insert a provision in the draft bill to the effect that Bhadrachalam will remain with the residuary State of Andhra Pradesh after bifurcation.

Though a provision has been inserted in the draft bill as to that the Central Government declared the Polavaram irrigation project as a National Project and the Central Government shall execute the project after consultation with the Government of the two successors states following all environmental, forests, and rehabilitation and settlement norms, it is always essential that specific modalities are inserted in the respective provision by making consultations with the two regions so as to avoid all complications / controversies / public agitations alter which may become hurdles in the progress of the project.

In view of what I said, the draft bill shall be returned to rectify legal defects such as 371 (D) and powers of Governor, etc., and unspecific on the issues of Employment, water, power, judiciary, safety of life, liberty and properties of Seemandhra people living in Hyderabad and other parts of Telangana. There should not be any hatred and the people of both the regions should live in peaceful atmosphere. Thank you for giving me this opportunity.

11.50 BVR/MAR

SMT CHRISTIAN LAZAROUS (Nominated Member): MS. CHRISTINE LAZARASS: Mr. Speaker Sir, our Hon'ble President His Excellency, Shri Pramod

Mukherjee addressed each legislator on the Reorganization of the Andhra Pradesh State and sought the views of each legislator and I thank you for giving me this opportunity to air my views and feelings on the Bill.

Sir, as the Anglo Indian Nominated representative completing three terms the 'issue at hand' was clearly a cause of deep concern for the people of Andhra Pradesh – Hyderabad & Secunderabad, Kazipet, Vijayawada, Rajamnudry, and various other parts of the State. Sir, I am deeply grateful that the Draft Bill has respected the Article 333 of our constitution to include a nominated MLA in each state and the community in the states of Telangana and Andhra are deeply grateful, for which our community is deeply grateful.

Sir, several Hon'ble Members spoke about British, but I would like to bring to your notice that missionaries that have come into our country some three hundred to four hundred years, they were all Anglo Indians who have contributed for education, health, social services and you are well aware that this very House has constituted a House Committee for the protection of the Christian minorities properties in the state. I hope and trust this Draft Bill will look into providing protection to those properties in both the regions.

My appeal through you to all my colleagues and also the Governments concerned to respect the rights of the minority. At the national level meeting at Delhi on education, we have had a detailed discussion. There is a grave need for constitution of minorities sub-plan on the line of SC-ST sub plan. You are aware of the gravity of the atrocities over the Christian minority people particularly the Pastor who was killed in the recent past, discretion or our churches and missionaries situated at various other parts of the state. Therefore, we earnestly appeal and demand the Governments to protect the lives and properties and churches and missionaries of Christian minorities in the state. We have every right to propagate our faith, but not to take life. Sir, I have repeatedly request the Hon'ble Chair for protection on par with the protection of SC-ST Atrocities Act.

Sir, the vulnerable issue of the Welfare Board for domestic workers and disabled and women working in difficult circumstances and who need the attention of the Governments both in Telangana and Andhra regions. Lastly, I would like to take this opportunity to thank the successive Governments and also Smt. Sonia Gandhi for initiating this Bill for bifurcation of the state of Andhra Pradesh and forming the state of Telangana. I believe that our community is deeply grateful to the Government of India for having incorporated a provision in the bill for nomination of two Anglo Indian representatives in both the states legislatures. All these things have been taken for the good of our people and that there should not be any place for hatred and we all have to live with peace and order.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్రసన్నకుమార్‌రెడ్డి గారూ..

శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (కొవ్వూరు): అధ్యక్షా రాష్ట్రం సమైక్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. తెలుగు ప్రజలు తెలుగు జాతి ఒక్కగా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకిస్తున్నాను. ఈ విభజన జరిగితే నెల్లూరు జిల్లాలోని రైతాంగానికి ప్రజలకు త్రాగు నీటి విషయంలో సాగు నీటి విషయంలో అనేక సమస్యలు తలెత్తుతాయి. ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు సీమాంధ్రలోని అన్ని ప్రాంతాల్లోనూ తెలంగాణాలోని అన్ని ప్రాంతాల్లోనూ అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గతంలో తెలంగాణలో గానీ సీమాంధ్రాలో గానీ ఇంత కంటే పెద్ద ఉద్యమాలు జరిగాయి. అప్పటి ప్రధాని ఆ ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేసింది. తెలుగు జాతి ఒక్కటిగా ఉండాలని, తెలుగు ప్రజలు ఒక్కటిగా ఉండాలని అత్తగారు ఆరోజున ప్రయత్నం చేస్తే కోడలు ఈ రోజు ఈ రాష్ట్రాన్ని ముక్కలు చేయాలనే ప్రయత్నం చేస్తోంది. ఈ రాష్ట్రం ఒక్కటిగా సమైక్యంగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. ఈ రోజు మీరు సమయం కొంచెమే ఇచ్చారు అందువల్ల మా వ్యూస్ అన్నీ ఒక లెటర్ ద్వారా తెలియజేస్తూ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ కొత్తకోట దయాకర్ రెడ్డి (మక్తల్): తెలంగాణ ముసాయిదా బిల్లు పై మా అభిప్రాయాలను చెప్పే అవకాశాన్ని కల్పించిన సభాపతి గారికి ధన్యవాదాలను తెలియజేస్తూ, ఈ తెలంగాణా ముసాయిదా బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. మా నియోజకవర్గం ప్రజల తరఫున మిగతా తొమ్మిది జిల్లాల తెలంగాణా వాదుల అందరి తరఫున ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. అయితే చాలా మంది మాట్లాడేటప్పుడు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన తెలుగుదేశం పార్టీ గురించి, ఆ పార్టీ చేసిన కార్యక్రమాలను గురించి కొన్ని విమర్శలను చేయడం జరిగింది.

అసలు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పుట్టింది? తెలంగాణా ప్రాంతానికి చెందిన స్వర్గీయ ఒక ముఖ్యమంత్రి గారికి విమానాశ్రయంలో జరిగిన ఒక అవమానకర సంఘటన తరువాత తెలుగుదేశం పార్టీ పుట్టింది. రెండు రాష్ట్రాలుగా విభజించబడినా ఇటు తెలంగాణాలోనూ అటు సీమాంధ్రలోనూ రెండు ప్రాంతాల్లో తెలుగు వారికి గౌరవమిచ్చిన పార్టీగా తెలుగుదేశం పార్టీ ఉండి తీరాలనేది మా అభిప్రాయం. అదే పార్టీ ఈ దేశానికి ప్రధానమంత్రిగా పని చేసిన పివి నరసింహారావు గారికి ఆనాడు తెలంగాణాలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎక్కడా అవకాశం ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు పార్లమెంటు మెంబర్‌గా పోటీ చేయడానికి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు, తెలుగుదేశం పార్టీ అవకాశమిచ్చి తెలంగాణాను గౌరవించిందనే విషయాన్ని గుర్తుంచుకోమని మనవి చేస్తున్నాను.

అదే పివి నరసింహారావు గారికి అవమానం జరిగినప్పుడు నోరెత్తని వాళ్లు తెలంగాణాలో ఉన్నారు. అటువంటి వాళ్లు మా గురించి ఈ రోజున మాట్లాడుతున్నారంటే సభ్యసమాజం ఆలోచన చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. తెలంగాణ విడిపోయినప్పుడు తప్పకుండా ఆ ప్రాంతాలకు చెందిన సభ్యులకు కొంత ఇబ్బంది కలిగే మాట వాస్తవం. వారికి కలిగే ఇబ్బంది 10 శాతమైతే మాకు

90 శాతం ఇబ్బంది కలుగుతుందని, దయచేసి సహకరించమని కోరుతున్నాము. ఈ యొక్క బిల్లుకు మీరు అడ్డుపడకండి, ఎక్కడైనా మీకు ఇబ్బందులుంటే చెప్పండి. ఆ ఇబ్బందులను తొలగించుకునే ప్రయత్నంలో మేము కూడా తప్పకుండా సహకరిస్తాం. కానీ ఈ బిల్లును ఆపి దాదాపు యాభై అరవై సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్య పరిష్కారమవుతున్న సందర్భంలో, పరిష్కరించబడే దిశగా తెలుగువారిగా కలిసుంటూ రాష్ట్రాలుగా విభజింపబడే విధంగా మీరు ప్రయత్నం చేయండి. పూర్తిగా సహకరిస్తామని మనవి చేస్తూ మీరిచ్చిన అవకాశానికి ధన్యవాదాలను తెలియజేస్తూ మరొక్కసారి ఈ యొక్క తెలంగాణా బిల్లును పూర్తిగా సమర్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: Members those who could not speak on the Bill, can forward their written speeches to the Chair.

మ.12.00 KV/RSS

Yes, Kista Reddy Garu.

శ్రీ పి.కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుపై మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చినందుకు తమరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు మా నాయకురాలు సోనియాగాంధీ గారు రాష్ట్రపతి ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై పునర్వ్యవస్థీకరణ బిల్లును రాష్ట్రానికి పంపించడం, ఇందులో భాగంగా మాట్లాడేందుకు అవకాశం దొరికినందుకు నేను చాలా సంతోషపడుతున్నాను. రాష్ట్ర విభజన గురించి ఈ సభలో చాలా మంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు.

గడచిన 57 సంవత్సరాల నుంచి తెలంగాణ ప్రజలు తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఎంతో మంది యువకులు ప్రాణాలు కూడా కోల్పోయారు. 1969 సంవత్సరంలో నేను అడ్వకేట్‌గా ఉన్నప్పుడు నన్ను కూడా విభజనవాది అని అరెస్ట్ చేశారు. దాని తర్వాత కూడా ఉద్యమంలో పాల్గొన్నాను. నా నియోజకవర్గమైన నారాయణ్‌ఖేడ్ నుంచి 5,000 మందిని జైలుకు కూడా పంపించారు. ఇందులో నేను కూడా జైలుకు వెళ్లి శిక్ష అనుభవించాను. ఇప్పుడు ఎంతో మంది మహానుభావులు ముందుకొచ్చి మేం తెలంగాణ కోసం ఉద్యమం చేశామని చెబుతున్నారు. గత 57 సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి మేం ఎన్నో రకాల ప్రయత్నాలు చేయడం జరిగింది.

అసలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని ఎందుకు కోరుకుంటున్నారని సీమాంధ్ర నాయకులు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అడిగే పరిస్థితులు సీమాంధ్రులే కల్పించారు. మేం కలిసుండటానికి చాలా ప్రయత్నాలు చేయడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉండాలని

యాభై సంవత్సరాలు ఓపికపట్టినప్పటికీ మీరు తెలంగాణ ప్రజలను అణచిపెట్టి, తెలంగాణ ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయం గురించి కూడా మీరెప్పుడూ పట్టించుకోలేదు. తెలంగాణ శాసనసభ్యులు కోరితే కూడా మీ మంత్రులు గౌరవించని పరిస్థితులున్నాయని గుర్తు చేస్తున్నాను. రాష్ట్రం సమైక్యంగా ఉండాలని సీమాంధ్రలో కూడా ఉద్యమాలు చేస్తున్నారు. కేవలం తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను, సెంటిమెంటును దెబ్బతీయాలని మాత్రమే చేస్తున్నారు కాబట్టి నేను ఈ బిల్లును హృదయపూర్వకంగా స్వాగతిస్తూ తెలంగాణ ఏర్పాటు వెంటనే చేయాలని కోరుకుంటూ రెండు సవరణలు చెప్పదల్చుకుంటున్నాను........

MR.DEPUTY SPEAKER: Please sit down. Yes, Sridhara Krishna Reddy Garu.

శ్రీ ఎం.శ్రీధర కృష్ణారెడ్డి (నెల్లూరు సిటీ)ః అధ్యక్షా, ఈ బిల్లు గురించి మాట్లాడేందుకు నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఎందుకంటే ఈ రాష్ట్రంలో అనేక మతాలు, అనేక రకాల కులాలు కలిసి జీవిస్తున్నప్పుడు రెండు ప్రాంతాల వాళ్లం కలిసి రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచలేమా? నిన్న బాలరాజు గారు చెప్పినట్లుగా గిరిజనులకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తామా? హైదరాబాదులో ముస్లిం సోదరులున్నారు కాబట్టి వారికొక ప్రత్యేక రాష్ట్రం ఇస్తామా? ఈ రకంగా విభజన చేయాలంటే మతానికి, కులానికొక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

అభివృద్ధికి సంబంధించి హైదరాబాదు చుట్టుపక్కల ఉన్న 200 కిలోమీటర్ల విస్తీర్ణంలో అన్ని రకాలుగా అభివృద్ధి జరిగింది. మద్రాసు నగరం మా నెల్లూరు జిల్లాకు కేవలం యాభై కిలోమీటర్లు. అయినప్పటికీ మేం మద్రాసును రాజధానిగా వదులుకొని 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాదుకు ఎందుకొచ్చామంటే తెలుగు వాళ్లందరం కలిసుండాలని, తెలుగు ఖ్యాతి అంతా ఒక్కటిగా ఉంటే ఢిల్లీలో మనకు గుర్తింపు ఉంటుందనే ఉద్దేశంతో హైదరాబాదును రాజధానిగా చేసినా మేం ఒప్పుకోవడం జరిగింది. అందువల్ల రాష్ట్రాన్ని విభజించడం కరెక్ట్ కాదని మేం భావిస్తున్నాం. మన రాష్ట్రం నుంచి 42 మంది ఎంపీలు ఉంటేనే కేంద్రంలో మనకు గౌరవం ఉంటుంది.

అదే విధంగా, హైదరాబాదు చుట్టుపక్కల అనేక రకాల సెంట్రల్ ఇన్‌స్టిట్యూషన్‌లు, ప్రైవేటు ఇండస్ట్రీలు, ఐ.టి పరిశ్రమలు, మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, మెట్రోరైలు వంటి సదుపాయాలన్నీ హైదరాబాదు రాజధాని కావడం మూలంగానే వచ్చాయని తెలియజేస్తున్నాను. అన్ని రకాలైన వసతులు వచ్చాయని మేం సంతోషించాం. హైదరాబాదు నగరం గ్రీన్ సిటీగా ఎన్నికైతే మేం సంతోషించాం.

శ్రీకృష్ణ కమిటీ రిపోర్టులోని 5వ అంశం ప్రకారం ప్రజాభిప్రాయం తీసుకోవలసిన అవసరమున్నది. అంతే కాకుండా శాసనసభలో ఓటింగ్ పెట్టాల్సిన అవసరమున్నది. ఎందుకంటే తెలంగాణ ప్రాంత ప్రజలు కూడా రాష్ట్రం సమైక్యంగా ఉండాలని కోరుకుంటున్నారు. గతంలో జరిగిన ఎన్నికలు ఉదాహరణగా తీసుకున్నా ఆ ఎన్నికలలో కూడా తెలంగాణ రాష్ట్ర సమితి గెలవలేదు. తెలంగాణ ప్రాంతంలో రెఫరెండం నిర్వహిస్తే యాభై శాతం మంది ప్రజలు రాష్ట్రం సమైక్యంగా ఉండాలని కోరుకుంటారు. కాబట్టి రెండవ ఎస్సార్సీ అయినా వేయాలి, లేదంటే తెలంగాణ ప్రాంతంలో రెఫరెండం పెట్టమనండి.

కేవలం రాజకీయాల కోసం రాష్ట్రాన్ని విభజించి తెలుగువారిని రెండుగా చీల్చడం ఇండియా నుంచి పాకిస్థాన్‌ను విభజించినట్లుగా ఉంటుంది. రాష్ట్రాన్ని విభజిస్తే రాబోయే రోజులలో నక్సలిజాన్ని, ఉగ్రవాదాన్ని పెంచి పోషించే అవకాశం లేకుండా చేయడానికి తప్పనిసరిగా ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ ఈ బిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Yes, you please send your speech in writing. Now, Balu Naik Garu.

SRI D.Y.DAS: Sir, though a provision has been inserted in the Draft Bill as to the Central Government to declare the Polavaram Irrigation Project as a National Project and the Central Government shall execute the project after consultation with the Government of the successor State and follow up the Environmental and Forest clearances and rehabilitation and settlement.

MR.SPEAKER: Yes Balu Naik Garu.

శ్రీ ఎన్.బాలూ నాయక్ (దేవరకొండ): అధ్యక్షా, చారిత్రాత్మకమైన బిల్లుపైన మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ రాష్ట్రపతి గారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ముసాయిదా బిల్లుకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నాను. తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు నా జోహారులర్పిస్తూ ఈ ఉద్యమంలో ప్రాణాలర్పించిన మొట్టమొదటి గిరిజన విద్యార్థి ప్రవీణ్ నాయక్. వారితోబాటుగా వేణుగోపాలాచారి, శ్రీకాంతాచారి, నరేష్ నాయక్ అనే వ్యక్తి నా నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తులు.

ఈ బిల్లు చూసిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో సుమారు 22 శాతం గిరిజనులుంటే వారి కళ్లలో ఆనందం చూసే విధంగా సోనియాగాంధీ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం చేసి ఈ బిల్లును రాష్ట్ర శాసనసభకు పంపించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ. 12.10 mms/rss.

ఈనాడు వివిధ పార్టీలకుచెందిన చాలా మంది నాయకులు మాట్లాడినటువంటి అంశాలను మీ ముందు ఉంచే ప్రయత్నం చేస్తాను. ఆంధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందని చాలా మంది సభలో చెప్పడం జరిగింది. కానీ వారి మాటలు వింటుంటే నాకు కొంచెం బాధనిపిస్తోంది. ఈ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత గిరిజన ప్రజానీకం ఇప్పటికీ తమ పిల్లలకు సరైన తిండి పెట్టలేనందున పిల్లలను అమ్ముకునే పరిస్థితి ఉంది. ముఖ్యంగా నల్లగొండ జిల్లా దేవరకొండ అయిన నా నియోజకవర్గమే అందుకు ఒక ఉదాహరణగా మీ ముందుంచుతున్నాను. మా జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. జిల్లాలోని వేల ఎకరాలకు సాగునీరు, ప్రజానీకానికి తాగు నీరు అందించే ప్రాజెక్టును మేం సాధించాం అని పదే పదే చెప్పుకుంటున్న సీమాంధ్ర నాయకులను చూస్తే బాధేస్తోంది. కానీ నాగార్జున ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురైన పేద గిరిజన ప్రజానీకం దేవరకొండ నియోజకవర్గంలో ఉంది. ముంపు గురైన గిరిజన ప్రాంతాల్లో ఈనాటి వరకు సరైన నష్టపరిహారాన్ని ప్రభుత్వాలు చెల్లించలేదు. ఈనాటికి కూడా గిరిజన గ్రామాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా కటిక దుర్భర జీవితాన్ని గడుపుతున్నాయి. జిల్లాలోని గిరిజన ప్రాంతాలు ఈనాటికి కూడా వెనకబడి ఉన్నాయి.

అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాలువ నా నియోజకవర్గ పరిధిలో ప్రవహిస్తుంది. అదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టు నీరు కూడా అదే మార్గంలో ప్రవహిస్తుంది. కానీ దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఆ రెండు కాలువల ద్వారా సాగు నీరు కానీ, తాగు నీరు గానీ దొరకనటువంటి దుర్భర పరిస్థితి సమైక్య రాష్ట్రంలో కనబడుతోంది. చాలా గ్రామాలకు తాగడానికి మంచినీరు లభ్యం కానటువంటి పరిస్థితి కూడా నెలకొని ఉంది. ఆ విషయాన్ని సభలో మాట్లాడుతున్న గౌరవ సభ్యులందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, రాష్ట్ర గిరిజన శాఖామాత్యులు శ్రీ పి.బాలరాజు గారు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని, భారత రాష్ట్రపతి గారు పంపిన విభజన ముసాయిదా బిల్లును సమర్థిస్తున్నట్టుగా నిండు సభలో తన అభిప్రాయాన్ని చెప్పినందుకు గాను వారికి గిరిజన ప్రజానీకం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. మంత్రి గారు ఇచ్చిన మాటకు కట్టుబడి బిల్లును సమర్థిస్తున్నట్టుగా తెలియజేశారు. చాలా మంది సభ్యులు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండనటువంటి పరిస్థితి ఉంది. నేను కొత్తగా వచ్చిన శాసనసభ్యుడిని. కానీ సభలో మాట్లాడుతున్న నాయకుల గురించి నేర్చుకోవాల్సింది చాలా ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రజలకు ఇచ్చిన మాట మీద నిలబడలేనటువంటి నైజం నాయకుల్లో ఈనాడు కనబడుతోంది. గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన మాటను తప్పుదోవపట్టించే నాయకులు సభలో ఉండటం దురదృష్టకరం. ప్రతిపక్షనాయకుడు, సభా నాయకుడు అదే విధంగా వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు అందరూ అదే దోవలో పయనిస్తున్నారు. అటువంటి నాయకులను సభలోచూసినప్పుడు సిగ్గనిపిస్తోంది. కానీ గిరిజన మంత్రివర్యులు నిజమైన పార్టీ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం తీసుకున్న మాటకు కట్టుబడి ముసాయిదా బిల్లును సమర్థించడం శుభపరిణామం.

సీమాంధ్ర ప్రాంతంలోని ప్రజల ఆకాంక్షను, వారి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూనే మంచి మాటను సభలో గిరిజన మంత్రి గారు చెప్పడం జరిగింది. తెలంగాణ గిరిజన ప్రజానీకం గిరిజన మంత్రి గారు చెప్పిన మాటలకు ఎంతో గర్విస్తోంది.

అధ్యక్షా, విభజన ముసాయిదా బిల్లును చట్ట సభల ముందుకు అభిప్రాయం నిమిత్తం పంపిన భారత రాష్ట్రపతి గారికి, తెలంగాణ ప్రాంత ప్రజల యొక్క ఆకాంక్షను నెరవేర్చిన యు.పి.ఏ.చైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారికి నా నియోజకవర్గ ప్రజల తరఫున, నాలుగు కోట్ల తెలంగాణ ప్రాంత ప్రజానీకం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ముసాయిదా బిల్లుపైన ప్రసంగించే అవకాశం కల్పించిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి (భువనగిరి): అధ్యక్షా, భారత రాష్ట్రపతి గారు పంపిన తెలంగాణ రాష్ట్ర విభజన ముసాయిదా బిల్లును సమర్థిస్తున్నాను. అదే విధంగా ఉద్యమం నేపథ్యంలో అమరులైన తెలంగాణ బిడ్డలకు, విద్యార్థులకు నివాళులర్పిస్తున్నాను. ఈరోజు మా తెలంగాణ ఉద్యమం గత యాభై యేళ్లుగా జరుగుతున్న ఉద్యమం. ఇన్ని రోజులకు మా కలలు నెరవేరుతున్న తరుణంలో సీమాంధ్ర ప్రాంత నాయకులు ముసాయిదా బిల్లుకు అడ్డుపడటం నిజంగా శోచనీయం. కొంత మంది సీమాంధ్ర నాయకులు మాట్లాడుతున్నారు. మా ఉద్యమం ప్రజల్లోనుంచి పుట్టుకొచ్చింది, ప్రజలందరూ ఒక త్రాటిపైకి వచ్చి ఉద్యమం చేస్తున్నారనే విధంగా వారు మాట్లాడుతున్నారు. కానీ వారి మాటలను వింటుంటే బాధేస్తోంది. తెలంగాణ ఉద్యమం ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చింది కాదా అని నేను ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, సీమాంధ్ర నాయకులది మూడు నెలల ఉద్యమమైతే మా తెలంగాణ ఉద్యమం గత యాభై యేళ్లుగా పోరాడుతున్న ఉద్యమం. ఏనాడు కూడా తెలంగాణ ప్రాంత ప్రజలు ఆంధ్ర ప్రాంతంలో కలవాలని కోరుకోలేదు. ఆరోజున ఎన్నో అభ్యంతరాలున్నప్పటికీ కొంత మంది పెద్దలు వారి స్వలాభాపేక్షతో తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్ర రాష్ట్రంలో కలపడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో ఈ విధమైన ఉద్యమం పెద్దయెత్తున ఎందుకొచ్చిందంటే పాలకుల తెలంగాణ ప్రాంతంపైన వివక్షత చూపడం వల్లే.

అధ్యక్షా, నల్లగొండ జిల్లా విషయానికొస్తే ఆనాడు ఎ.యం.ఆర్.పి. (ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్) పనులను స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొదలుపెడితే, తదుపరి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆ ప్రాజెక్టుకు లిఫ్టలను ఏర్పాటుచేసి జిల్లాలోని 90 చెరువులకు నీరు అందిస్తే, ఈనాటి ప్రభుత్వాలు ఆ ప్రాజెక్టుకు రెండు సంవత్సరాలుగా సొరంగాల ద్వారా గ్రావిటీ ద్వారా జిల్లాకు నీరు అందిస్తామనే మాటలను చెబుతూ కాలం గడుపుతున్నారు. ప్రాజెక్టు పనులు ఇంతవరకు అతి

గతి లేనటువంటి పరిస్థితి నెలకొంది. అదే పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ద్వారా  ఆఘమేఘాల మీద ప్రభుత్వం  రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలించుకుపోవడం జరిగింది. ఈ ప్రభుత్వం రెండు ప్రాంతాల మధ్య వివక్ష చూపుతోంది.  డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో  ఎన్నికలు రాబోయే తరుణంలో ఎన్నికల్లో లబ్ధిపొందే ఉద్దేశంతో  నల్లగొండ జిల్లా భువనగిరి ప్రాంతంలో నిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని చెప్పి ఆనాడు శంఖుస్థాపన చేసి తదుపరి నిధులు లేక మరుగున పడింది. అదే సమయంలో కడప జిల్లాలో ఏర్పాటు చేసిన రిమ్స్ ఆసుపత్రికి అధిక నిధులను కేటాయించి పూర్తి స్థాయిలో ఆసుపత్రి పనిచేసే విధంగా ప్రభుత్వం దోహదపడింది. కానీ కడప జిల్లా  రిమ్స్ ఆసుపత్రికి మరియు నల్లగొండ జిల్లా  నిమ్స్ ఆసుపత్రికి  ఉన్న వ్యత్యాసం చాలా ఉంది. రిమ్స్ ఆసుపత్రి పూర్తి స్థాయిలో  పనిచేస్తోంది గానీ నిమ్స్ ఆసుపత్రి మాత్రం నిధుల లేమితో ఎంతో వెనుకంజలో ఉంది.  ఎందుకు రిమ్స్ ఆసుపత్రి స్థాయికి నల్లగొండ జిల్లాలోని నిమ్స్ ఆసుపత్రిని  తీసుకుపోలేకపోయారో పాలకులే చెప్పాల్సి ఉంది. అది వివక్ష కాదా అని నేను అడుగుతున్నాను. నిమ్స్ ఆసుపత్రి విషయం గురించి సంబంధిత మంత్రి గారిని మేం అడిగిన సందర్భంలో వారు వ్యంగ్యంగా "మీ తెలంగాణ త్వరలోనే వస్తుంది కదా, అప్పుడు నిమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేసుకోవచ్చుకదా" అని అనడం జరిగింది.  ఏ విధంగా పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని వివక్షతతో చూస్తున్నారనడానికి ఆ సందర్భమే తార్కాణం.

అధ్యక్షా, తెలంగాణ ప్రాంత ప్రజాప్రతినిధులుగా మేం ప్రభుత్వాన్ని మీ ద్వారా ఒకటే డిమాండ్ చేస్తున్నాం. హైదరాబాద్ నగరాన్ని రెండు సంవత్సరాలకు మించి  కామన్ క్యాపిటల్‌గా ఉంచొద్దని నేను డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా గవర్నర్ పాలన క్రింద శాంతి భద్రతలు ఉండకుండా, ఏ రాష్ట్రం పరిపాలిస్తుందో ఆ రాష్ట్రం క్రిందనే శాంతి భద్రతలుండాలని నేను  డిమాండ్ చేస్తున్నాను.  అంతేగాకుండా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో హై కోర్టు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఉమ్మడి హై కోర్టు ఉన్నట్లైతే తెలంగాణ ప్రాంతం అన్యాయానికి గురౌతుంది. తప్పకుండా నేను ప్రస్తావించిన అంశాలన్నీ పరిగణనలోకి తీసుకోవాలని కోరుకుంటూ ముసాయిదా బిల్లు పైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి):  అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన ముసాయిదా బిల్లు 2013  రాష్ట్ర శాసనసభలో చర్చించబడుతోంది. ఈ బిల్లుకు నా సంపూర్ణ మద్ధతును తెలియజేస్తూ, ఈ ముసాయిదా బిల్లు ఈనాడు రాష్ట్ర శాసనసభ ముందుకు రావడానికి అరవై సంవత్సరాల తెలంగాణ ప్రజల యొక్క అనేక పోరాటల ఫలితమే కారణమని నేను భావిస్తున్నాను.  అదే విధంగా దాదాపు  పన్నెండు వందల మంది విద్యార్థులు, యువకులు, తెలంగాణావాదుల యొక్క ప్రాణ బలిదానాల ఫలితంగా ఈ బిల్లు శాసనసభ ముందుకు రావడం జరిగింది. అదే విధంగా తెలంగాణ కోసం తన జీవితాంతం పరితపించినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయ సాధన ద్వారా, గత పద్నాల్గు సంవత్సరాలుగా నిరంతర పోరాటంతో ప్రజలను చైతన్యవంతులుగా చేసి తెలంగాణ

రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్దేశింపబడిన ఈ ముసాయిదా బిల్లు రాష్ట్ర శాసనసభ ముందుకు రావడానికి దోహదపడినటువంటి తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడైన శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి స్ఫూర్తితో నిండు సభలో ముసాయిదా బిల్లుపైన మనం చర్చ జరుపుకుంటున్నాం. ఇది తెలంగాణ ప్రజల అరవై సంవత్సరాల ఆరాటం, ఆత్మ ఘోష, కడుపు కోత, కడుపు మంటే ఈ ముసాయిదా బిల్లు ప్రతిఫలమని నేను భావిస్తున్నాను. ముసాయిదా బిల్లుకు సంబంధించి సీమాంధ్ర ప్రాంత నాయకులు, నా సహచర మిత్రులు చాలా విషయాలను చర్చ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. కానీ ఒక విషయం గురించి వాళ్లు అర్థం చేసుకోవాలి.

మ.12.20 DVL / KKR.

ఈ బిల్లుకు సంబంధించి అనేక విషయాలపై ఆంధ్రాప్రాంతానికి సంబంధించిన చాలామంది మిత్రులు మాట్లాడుతున్నారు. వారు ప్రవర్తించిన ప్రవర్తనకు ప్రతిఫలంగా నేను చెబుతున్నాను. ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి గడచిన 57 సంవత్సరాల కాలంగా ఏ ఒక్క ఒప్పందం కూడా అమలు జరుగలేదు. ఆ ఒప్పందం నీటిలో కావచ్చు నిధులలో కావచ్చు, విద్యా అవకాశాల్లో కావచ్చు, ఉపాధి అవకాశాలలో కావచ్చు, ప్రతి ఒక్కటి కూడా వివక్షతతో కూడుకొని ఉన్న విధానాన్నే కొనసాగించారు తప్ప, ఏనాడైనా తెలంగాణా ప్రజానీకాన్ని అక్కున చేర్చుకొని కలుపుకు పోదామనే భావనతో ప్రవర్తించిన పరిస్థితిలేదు. దాని ప్రతిఫలంగానే ఈ నాటి ఇన్ని ఉద్యమాలకు, తెలంగాణా ముసాయిదాబిల్లు శాసన సభకు రావడానికి, తెలంగాణ ర్రాష్టం ఏర్పడడానికి కారణం అనేవిషయం అర్థం చేసుకోవల్సిన అవసరం ఉంది. అదే విధంగా దేశంలో కానీ రాష్ట్రంలో కానీ మనం అభివృద్ధిని కాంక్షిస్తాము అధ్యక్షా.

(బెల్)

వాస్తవంగా గత పది సంవత్సరాల కాలంలో మాట్లాడడానికి మాకు అవకాశం వచ్చిందే అరుదు. ఈ రోజు మాట్లాడే అవకాశం వచ్చింది మాట్లాడదాము అనుకుంటే రెండు, మూడు నిమిషాలలో మాట్లాడి ముగించమని మీరు చెప్పడం చాలా బాధగా ఉంది. అయినప్పటికి ఒకటి రెండు నిమిషాల్లో ముగిస్తాను. కొన్ని వాస్తవాలను అర్థంచేసుకోవాల్సిన అవసరం ఉంది. అవసరాలు పెరుగుతున్న కొద్ది ప్రాంతం పెరుగుతున్న కొద్ది దానికి అనుగుణంగా మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. 2002వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన రాష్ట్రాలకు సంబంధించిన విషయం ఏదైతే ఉందో వాటిపై ఒక విషయం చెపుతాను. The Association Chambers of Commerce and Industires of India వారు ఒక సర్వే వేశారు. ఆ సర్వే పరిధిలో మధ్యప్రదేశ్ నుండి ఛత్తీస్‌ఘడ్, బీహార్‌నుండి జార్కాండ్, ఉత్తరప్రదేశ్ నుండి ఉత్తరాఖాండ్ ఏర్పడిన కొద్ది కాలంగా ఆయా రాష్ట్రాలు అన్ని రంగాలలో పురోభివృద్ధిని సాధించి ముందుకు పోతున్నట్లుగా వెల్లడించిన విషయాన్ని మీరుఅర్థం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్‌ను విభజించడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ రెండు ప్రాంతాల అభివృద్ధి కోసం ఆలోచించకుండా కేవలం ఒక ప్రాంతం వైపు నుండే ఆలోచిస్తూ వారు చేస్తున్న వాదనలు చాలా విచిత్రంగా ఉన్నాయి. తెలంగాణా ప్రజలకు సంబంధం లేకుండా బలవంతంగా మీరు మాతో కలిసి ఉండాలని వారు కోరడం ఏదైతే ఉందో అది ప్రపంచంలోనే ఒక విడ్డూరమైన విషయంగా భావించాల్సిన అవసరం ఉంది. తెలంగాణా ప్రజలయొక్క ఆవేదనను అర్థం చేసుకోకుండా మాట్లాడడం భావ్యం కాదు. అదేవిధంగా వారికి ఏమైనా అనుమానాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి.

(బెల్)

ఇప్పటికే ఈ దేశంలో 14 రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఏ రాష్ట్రంలో ఏర్పడనటువంటి పరిణామాలు ఇక్కడ జరుతాయని అనుకోవడంలో అర్థంలేదు. వాటిని పరిష్కరించుకోడానికి ఎన్నో అవకాశాలు ఈ రాజ్యాంగంలో ఉన్నాయి. మీరు ఎటువంటి అనుమానాలు ఉంచుకోవల్సిన అవసరం లేదు. రెండు ప్రాంతాలూ కూడా సంపూర్ణమైన అభివృద్ధిని సాధించగలవు అనే విషయాన్ని గుర్తుంచుకొని ముందుకు సాగాలని కోరుతునాన్నాను. మిమ్మల్ని కోరేదేమనగా ఈ ముసాయిదా బిల్లుకు మీరు కూడా మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకొనుటకు ఎటువంటి అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని కోరుకుంటూ ఈ బిల్లుకు సంపూర్ణమైన మద్దతు తెలుపుతూ నేను ముగిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వెంకటస్వామి గారు..

శ్రీ లబ్బివెంకటస్వామి (నందికొట్కూర్ ): 2013 ఆధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు సంబంధించిన ముసాయిదా బిల్లును గౌరవనీయులైన సభాపతిగారు సభముందు ఉంచిన నేపథ్యంలో సమైక్యాంధ్రకు కట్టుబడి ఉన్న వ్యక్తిగా ఈ ముసాయిదా బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఈ రాష్ట్రంలో జరుగుతున్న ఈనాటి పరిస్థితులను గమనిస్తే రాష్ట్ర చట్టసభలకు గానీ, గతంలో ఉన్న నాయకత్వానికి గానీ, జాతీయ నాయకత్వానికి గానీ ఎంతో విలువలుతో కూడిన రాజకీయ నేపథ్యం ఉండేది. ఈరోజు అన్ని రాజకీయ పార్టీలను ఒకసారి చూస్తే, కేవలం ఓట్లుకోసం, సీట్లకోసమే ఈనాటి కార్యక్రమాన్ని నడుపుతున్న అంశాలని ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణా, రాయలసీమ, సీమాంధ్రా ప్రాంతాలలో ఉన్న వెనుకబాటుతనం గురించి కానీ, మరొక దానిని గురించి ఒకసారి విశ్లేసించుకుంటే ఎంతోమంది పెద్దలు కృషిచేసి సాధించుకున్న ఒకే సమైక్యాంధ్రప్రదేశ్ నిష్ప్రయోజనం అయిందన్న విషయాన్ని మనం గమనించాలి.

ఆ రోజు రాయలసీమ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని గమనించి కర్నూలును రాజధానిగా చేశారు. ఆ ప్రాంత ప్రజలు ఎటువంటి స్వార్థ ప్రయోజనాల్ని ఆశించకుండా రాజధానిని కర్నూలు నుండి హైదరాబాదుకు తరలించారంటే ఆనాటి ఆప్రాంత ప్రజల త్యాగనిరతిని మనం

గమనించాలి. శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఢిల్లీ నుండి వచ్చి ఎంతో వ్యయ ప్రయాసలతో కాలినడకన అక్కడకు చేరి శ్రీశైలం ప్రాజెక్ట్‌కు భూమి పూజ చేశారు.1981వ సంవత్సరంలో శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. 20 సంవత్సరాల క్రితం 44వేల ఎకరాల భూమిని కోల్పోయి భూ నిర్వాసితులుగా మిగిలింది కేవలం నందికొట్కూరు ప్రజలే. వారి త్యాగ ఫలంగానే ఈ రోజు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందనే విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను. ఆనాడు ప్రభుత్వంలో ఉన్న ప్రభుత్వాధిపతులు ఆనాటి భూనిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం కల్పిస్తామని, అన్ని రంగాల్లో ఆదుకుంటామని రాష్ట్ర సంపదలో వాటా ఇస్తామని ఎన్నో హామీలు ఇచ్చారు.

(బెల్)

అధ్యక్షా మీరు నాకు మాట్లాడేందుకు సమయం ఇవ్వాలి.

MR.DEPUTY SPEAKER: I can give you only two minutes and that two minutes time is over. Please conclude.

శ్రీ లబ్బి వెంకటస్వామిః అధ్యక్షా 20 సంవత్సరాలుగా 44,000 ఎకరాల భూమిని మా రైతాంగం ఈ దేశ సంపద, సౌబాగ్యాల కోసం త్యాగం చేసిన త్యాగ ఫలితం ఈరోజు నిష్ప్రయోజనం అవుతుంది. సమైక్యాంధ్రప్రదేశ్‌గా ఉంటేనే ఈ రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందనే ఉద్దేశ్యంతో ఎకరాకు రూ.1000నుండి రూ.2000లు తీసుకుని మా ప్రాంత రైతాంగం 44000 ఎకరాల భూమిని ధారాదత్తం చేసిన విషయాన్ని గుర్తించాలి. ఈ రోజున అదే నిర్వాసితులు ఎక్కడికో వెళ్లి అన్నమో రామచంద్ర అంటున్న పరిస్థితులు కూడా ఉన్నాయి అధ్యక్షా. ఈ రోజు పోతిరెడ్డిపాడు, హెచ్ఎన్ఎస్ఎస్ గురించి మాట్లాడుతున్న నాయకులకు నా విజ్ఞప్తి ఏమనగా కె.సి.కెనాల్‌కు 10టిఎంసీల నీటిని ట్రిబ్యునల్ ద్వారా మాకు హక్కు కల్పించిన నీటిని కూడా కొల్లగొట్టిన సందర్భాలు ఉన్నాయి. పోతిరెడ్డిపాడు ద్వారా గానీ, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా మిగులు జలాలను తీసుకునే విషయాన్ని కూడా ఈ దశలో గుర్తుచేస్తున్నాను. మా ప్రాంత ప్రజలు నష్టపోయినంత ఈ రాష్ట్రంలో ఏ ప్రాంతం, ఏ జిల్లా ప్రజలు నష్ట పోకూడదు అన్న విషయాన్ని మీకు తెలియజేసుకుంటున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ లబ్బివెంకటస్వామిః శ్రీ పి.వి. నరసింగారావుగారిని నంద్యాల పార్లమెంట్ ప్రజలు గెలిపించుకున్నారు. అటు తరువాత, అలాగే శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారి నాయకత్వంలో ఆనాటి భూ నిర్వాసితులకు ఎకరా భూమికి 10నుండి 15వేల వరకు నష్టపరిహారం క్రింద ఇవ్వడం జరిగింది. ఆనాటి నుండి ఈరోజు వరకు, ఏదైతే జీవో.నంబరు 98ద్వారా నీటిముంపు బాధితులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారో అది ఇంతవరకు ఇవ్వలేదు. కేవలం శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో ఇటీవల 1200 ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఈ శాసన సభలో ఇది ఒక చారిత్రాత్మకమైన సంఘటన. ఈ బిల్లును చర్చించడానికి అవకాశం ఇచ్చిన సభాపతి గారికి నా విన్నపములు తెలియజేస్తున్నాను. ఉద్యోగాలు కోల్పోయామని, వెనక బాటుతనం కలిగి ఉన్నామని 13 సంవత్సరాల నిరంతర పోరాటంలో టీఆర్ఎస్ పార్టీ చేసిన కృషి వల్ల ఈ రోజు ఈ ముసాయిదా బిల్లు చర్చకు రావడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఎన్నో జాతులు, కులాలు, మతాల వారు ఉపాధి అవకాశాలు కోల్పోయి, 20 సంవత్సరాలుగా ఉద్యోగాలు చేస్తున్న కొన్ని కుల సంఘాలు, ఏబిసిడి అంశం తీసుకొచ్చాయి. ఈ సభ ద్వారా వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు గానీ, చంద్రబాబు నాయుడు గారు గానీ ఎస్సీల వర్గీకరణకు సంబంధించి ఈ సభ ద్వారా వారు తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఆ రోజు యూపిఏ ప్రభుత్వం ఉషా మెహ్రా కమిటీని వేసింది. ఆ కమిటీ ఇప్పటి వరకు రెండు సార్లు కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.

MR.DEPUTY SPEAKER: All the Whips, please tell your Members to maintain the time. All the Whips have to take that responsibility.

శ్రీ లబ్బి వెంకటస్వామి : అధ్యక్షా, ఇంతమంది ఘోష,... ఈ రోజు ఏ ప్రాతిపదికనైతే ఈ విభజనకు కొంతమంది అడ్డుపడుతూ, కొంతమంది సహకరిస్తూ ఉన్నా ముసాయిదా బిల్లు వచ్చింది. అధ్యక్షా, ముసాయిదా బిల్లుతో పాటు ఏబిసిడి వర్గీకరణను కూడా కొన్ని కోట్ల మంది కోరుకుంటున్నారు, కాబట్టి సభ్యులందరూ ఏబిసిడి వర్గీకరణకు కూడా సహకరించాలని కోరుకుంటూ, శాసన సభలో మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరి మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వాల్సిందిగా కోరారు.)

MR.DEPUTY SPEAKER: Yes, Kavitha garu….

(INTERRUPTIONS FROM TDP)

(పోడియం వద్దకు చేరిన తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకరు గారి పక్షపాత వైఖరి మార్చుకోవాలని, తమకు మాట్లాడానికి సమయం పెంచాలని, We want justice అని నినాదాలు చేయసాగారు)

I know what is to be done. I am coming as per the order only. You want a break? Please sit down Ramarao garu. I know the procedure. I know what is to be done. Now please sit down.

(అప్పటికే పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకరు గారి పక్షపాత వైఖరి మార్చుకోవాలని, తమకు మాట్లాడానికి సమయం పెంచాలని, We want justice అని నినాదాలు చేయసాగారు.)

Please go back to your seats.

(అంతరాయం)

(ఆందోళనల మధ్యనే శ్రీమతి ఎమ్. కవిత గారు తన ప్రసంగం ప్రారంభించారు)

శ్రీమతి ఎమ్. కవిత (మహబూబాబాద్): అధ్యక్షా, ఈ బిల్లుపై మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం. 60 ఏళ్ల పోరాటంలో మేము సభ్యులుగా ఉన్నప్పుడు ఈ తెలంగాణా బిల్లును ప్రవేశపెట్టడం ఎంతో సంతోషం. వివరాలకు పోకుండా ముఖ్యంగా 60 సంవత్సరాల్లో ఈ సమైక్యాంధ్రలో గిరిజనులకు జరిగిన వివక్షతను మీ ముందు ఉంచుతున్నాను. ఈ 60 ఏళ్లలో ముఖ్యంగా గిరిజనులందరూ తెలంగాణా రాష్ట్రంలో ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అయితే ఇప్పటికీ సరైన మంచినీటి వసతి లేక చాలామంది చనిపోతున్నారు. ఇప్పటికీ ఈ సమైక్య రాష్ట్రంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా మంచినీటి వసతి కోసం ఎటువంటి బడ్జెట్ కేటాయించలేదు. కానీ ముఖ్యమంత్రి గారు తన సొంత జిల్లాకు దాదాపు రూ.6,000 కోట్లు మంచినీటి కోసం కేటాయించుకుంటే, అందులో దాదాపు 10 శాతం అయినా ఈ గిరిజన ప్రాంతాల కోసం ఎందుకు కేటాయించలేదు? ఈ సమైక్య రాష్ట్రంలో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనులకు రాజ్యాంగ అధికారం వస్తే కనీసం ఇప్పటికైనా బాగుపడుతామనే ఉద్దేశంతోనే తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుని కోరుకుంటున్నాం. అదే విధంగా మా గిరిజనులందరూ చదువుకుంటాం పిజి చేస్తాం మొర్రో మాకు యూనివర్శిటీని ఏర్పాటు చేయండని అంటే, మీరు మీరు కొట్టుకొని చావండని ఖమ్మం జిల్లాలో గిరిజన తెగలకు ఒక బెటాలియన్ ఏర్పాటు చేశారు. మా గిరిజనులు చదువుకోకూడదా? పైకి రాకూడదా, ఉద్యోగాలు చేయకూడదా? మహబూబా బాద్‌లో చదవుకున్న గిరిజనులు అధికంగా ఉన్నారు కాబట్టి తెలంగాణా రాష్ట్రంలో మహబూబా బాద్‌లో ఒక గిరిజన యూనివర్శిటీని ఏర్పాటు చేస్తే సంతోషం వ్యక్తం చేస్తాం .

అంతేకాదు, 1/70 చట్టం తుంగలో తొక్కి, ఖమ్మం, వరంగల్‌లో వేల ఎకరాల గిరిజనుల భూములు సమైక్యాంధ్రలోని పెత్తందారులు ఆక్రమించకోవడం జరిగింది. 60 ఏళ్ల సమైక్య రాష్ట్రంలో గిరిజనులకు ఆడబిడ్డల అమ్మకం మాత్రమే మిగిలింది తప్ప, గిరిజనులను బాగుచేసింది ఏమీ లేదు. అంతేకాదు అధ్యక్షా, అందరూ పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు. ఖమ్మం జిల్లాలో ప్రాజెక్టు కట్టడం వల్ల దాదాపు రెండు లక్షల మంది గిరిజనులు నిరాశ్రయులయ్యారు. సమైక్యాంధ్రాలో మాకు ఇచ్చిన బహుమానమా ఇది? ఇదే పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు నష్టపరిహారంలో కూడా వివక్ష జరిగింది. ఈస్ట్ గోదావరిలో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తే, తెలంగాణాలోని భద్రాచలంలో నష్టపోయిన రైతులకు ఎకరానికి

రూ.2 లక్షలు మాత్రమే ఇచ్చారు. ప్రాజెక్టు ఒకటే, రాష్ట్రమూ ఒకటే ముఖ్యమంత్రీ ఒకరే, కానీ వారికి కేటాయించే నష్టపరిహారంలో మాత్రం వివక్షత చూపించారు. మీరంతా ఈ విషయంలో గమనించాలి. గిరిజనులందరికి మేలు చేయాలన్నా, బాగుపరచాలన్నా తప్పకుండా తెలంగాణా రాష్ట్రం వచ్చి తీరాలి అని మిమ్ములందరిని కోరుకుంటున్నాను. ముఖ్యంగా సమైక్యాంధ్ర శాసన సభ్యులందరికీ.. ప్రత్యేకంగా టిడిపి, వైఎస్ఆర్‌సిపి పార్టీల వారు మాకు సహకరించాలి, మా గిరిజనులు బాగుపడాలంటే, తెలంగాణా రాష్ట్రం రావాలి, మాకు రాజ్యాధికారం రావాలి. దయచేసి మీ అందరికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తూ తెలంగాణాకు సహకరించాలని కోరుతున్నాను. 60 ఏళ్లలో ఎవరూ చేయలేనిది మా సోనియమ్మ, అందరి పోరాటం ద్వారా తెలంగాణా రాష్ట్రం ఇస్తున్నందుకు మరొక్కసారి ఆమెని తెలంగాణా దేవత అని అభినందిస్తూ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(పోడియం వద్దనే ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకరు గారి పక్షపాత వైఖరి మార్చుకోవాలని, నినాదాలు కొనసాగించారు)

Please go back to your seats. Don't cross your limits .

(INTERRUPTIONS)

What is this? I cannot allow.

(INTERRUPTIONS)

There are certain rules and regulations. You cannot take the House to ransom. Please go back to your seats.

I don't expect you to behave like this.

(INTERRUPTIONS)

I am calling as per the strength. Now please go back.

Is this your party's stand? Is this the Telugu Desam Party's stand. I am sorry. I don't expect this. Please go back to your seats. Don't cross your limits. Please go back. This is not proper.

("We want justice", "We want justice", slogans by TDP Members)

Please go back. What is this?

MR.DEPUTY SPEAKER: Narendra garu, is this your party's stand? I am asking the whip, is this your party's stand. Is this the Telugu Desam Party's stand? Narendra garu, take the mike. I am giving the mike to Narendra garu.

(INTERRUPTIONS)

Narendra garu, if you don't take this opportunity I cannot help it. If you want to spoil the House by sending your people into the well, it is not proper. This is not the way. Take the mike Narendra garu. Take the mike. Why are you sending your people into the well and spoiling the House timings. I am sorry. This is not the way.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for five minutes.

(The House then adjourned at 12.37 p.m. )

మ. 1.40 కె.యు./వై.ఎం.ఆర్.

(సభ విరామానంతరం తిరిగి మ. 1.45 నిమిషాలకు ప్రారంభమైంది)
(గౌరవ ఉప సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రిగారూ మట్లాడండి.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ కె. తారకరామారావు తన సీటు వద్ద నిలబడి ఒక రూల్ బుక్‌ను చూపించి మైకు ఇవ్వమని కోరసాగారు)

MR. DEPUTY SPEAKER: Rama Rao garu.. Yes, what is your point of order?.

SRI K.TARAKA RAMA RAO: I am speaking under the Rule 168 about privilege motion. I would like to bring to your kind notice that the Hon'ble Chief Minister on 22nd February, 2011, had categorically said on the Floor of the House. ఇదే శాసనసభా వేదికగా ఒక మాటను ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. 'తెలంగాణ సమస్య కొత్తది కాదు. ఇది గత యాభై సంవత్సరాలు నుంచి వివిధ దశలలో, వివిధ అంశాల వారీగా వస్తుంది. కేంద్రప్రభుత్వం కూడా దాని ప్రాముఖ్యతను గమనించి, శ్రీకృష్ణ కమిటీని వేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి సలహాలను ఇవ్వడానికి.. శ్రీకృష్ణ కమిటీ రిపోర్ట్‌ను అన్ని పార్టీల వారికి ఇవ్వడం జరిగింది. అన్ని పార్టీల వారు సంబంధిత రిపోర్ట్‌ని చదివి, వారి అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతనే ఈ రాష్ట్ర భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకుని, కేంద్రప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా దానిని తూ.చ. తప్పకుండా పాటించడానికి మేం సిద్ధంగా ఉన్నామని' గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.

(Interruptions from Sri Ashok Gajapati Raju garu)

Ashok Gajapati Raju garu please cooperate with me.

MR. DEPUTY SPEAKER: Ashok Gajapati Raju garu, Please sit down.

శ్రీ కె.తారక రామారావు: స్పీకర్ సర్, తేది 22, ఫిబ్రవరి 2011 నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు శాసన సభా వేదికగా ఇచ్చిన మాట ఇది. గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న చాలా స్పష్టంగా ఇదే శాసన సభా వేదికగా 'నేను కేంద్ర ప్రభుత్వం పంపించిన ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను' అనే మాట ఏదైతే చెప్పారో, ఖచ్చితంగా అది మా సభ్యుల హక్కుల ఉల్లంఘనల కిందకు వస్తుంది. I am moving the privilege motion against the Chief Minister and placing it on the table. మాకు వాగ్దానం ఇచ్చి, అమలు చేయనందుకు దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారి మీద ఖచ్చితంగా మీరు చర్య తీసుకోవల్సిందిగా కోరుతున్నాను. The Chief Minister had broken a tradition, పార్లమెంట్ రికార్డ్స్‌ను శాసనసభలో చదివేటప్పుడు ముందుగా నోటీసు ఇవ్వాలనే సంప్రదాయాన్ని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు విస్మరించారు. 1972వ సంవత్సరంలో అప్పుడు పార్లమెంట్‌లో శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఏం చెప్పారనేది చెప్పారు. దానికంటే ముందు అప్పటి పార్లమెంట్ సభ్యులు 1956వ సంవత్సరంలో పార్లమెంట్ సభ్యులు ఏం చెప్పారనేది కోట్ చేశారు. వేరే సభకు సంబంధించిన రికార్డ్స్‌ను ఈ శాసనసభలో కోట్ చేయడం అనేది సంప్రదాయం కాదు. సభానాయకుడే దాన్ని ఉల్లంగించడం మంచిది కాదు. చివరగా నేను ఒక్కటే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. You have been referring to him as the Leader of the House, the Chief Minister is a Leader of divided House. Please don't refer him as the Leader of the House. మా హక్కులను ఉల్లంగించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిపై చర్య తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.50 KU/GRV

SRI P.ASHOK GAJAPATHI RAJU(Vizianagaram): Sir, often the Constitution of India is violated, Parliamentary Practices are violated, Rules of the House are violated and points of order are invited. The point of order is not raised, point of privilege and point of personal explanation all this is not raised. Sir, I am not in anybody's defense, with respect to the Members of the august House, the problem is that we are trying to Hijack the House and do not allow normal working of the House. Please correct the situation and do not allow this.

MR.DEPUTY SPEAKER: Yes. Kiran Kumar Reddy garu.

## భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (కొనసాగింపు)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: సర్, కొందరు సత్యదూరమైన అంశాలను పదే, పదే ప్రజలకు చెప్పి, ప్రత్యేకంగా తెలంగాణ ప్రజలకు చెప్పి, ఒక అపోహ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ

ప్రజలకు అన్యాయం జరిగింది అని పదే, పదే నమ్మించే ప్రయత్నం చేస్తూ వచ్చారు. దురదృష్టవశాత్తు, ఇతరులు లేదా ముఖ్యమంత్రులు ఎవరున్నా కూడా 'వాళ్ళేదో మాట్లాడుకుంటున్నారు, మనకెందుకులే అని, మనమెందుకు దానికి భిన్నంగా చెప్పాలని' నిశ్శబ్దంగా ఉంటూ వచ్చారు. ఎంత వరకు ఈ ఉద్రేకాలను పెంచారంటే, ఒకరిని ఒకరు దూషించుకునే విధంగా, ఒకరిపైన ఒకరికి అపనమ్మకం ఏర్పడే విధంగా, 'సీమాంధ్ర ముఖ్యమంత్రులు అందరూ తెలంగాణాకు అన్యాయం చేశారు' అనే ఒక భావం ఏర్పడే విధంగా ప్రయత్నం చేశారు. దానిని తొలగించే ప్రయత్నమే చేస్తున్నాను.

1956 వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు జరిగిన కొన్ని అంశాల గురించి చెప్పాను. జీ.ఓ.610లో, నియామకాల విషయంలో ఉన్నటువంటి కొన్ని అపోహల గురించి నిన్నటి రోజున సభలో చెప్పడం జరిగింది. ఆ ప్రయత్నంలోని భాగమే....

(అంతరాయం)

మేమైతే సమైక్యం కావాలని కోరుకుంటున్నాం. మీరు విభజన కావాలని కోరుకుంటున్నారు. శ్రీమతి ఇందిరా గాంధీ గారు చెప్పినట్లు, విభజన జరిగినా, కలిసి ఉన్నా, ప్రజల మధ్య విద్వేషాలు ఉండకూడదు. అది తొలగించే ప్రయత్నమే నేను చేస్తున్నానని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

దయచేసి ఓపిగ్గా వినండి. మీకేమైనా అనుమానాలుంటే వాటిని వ్రాసి పెట్టుకోండి. నేను ఖచ్చితంగా వాటిని తొలగించే ప్రయత్నం చేస్తాను. విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉండకూడదు. ఉంటే, మనకు దీర్ఘకాలంలో... ఏ ప్రాంతం వారైనా కూడా తెలుగు మాట్లాడే మనమంతా ఒక్కటే. బంధుత్వాలు కలిశాయి. మనమంతా ఒక కుటుంబం మాదిరిగా ఉన్నాం. అదే విధంగా కొనసాగాలనే ఉద్దేశంతోనే నేను ఈ విధమైన ప్రయత్నాలు చేస్తున్నానని తెలియజేసుకుంటున్నాను.

(ఈ సమయంలో కొంత మంది తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులందరూ తమ తమ స్థానాల్లో కూర్చొని, తమ రెండు చెవులలో పూలు పెట్టుకొని కనిపించారు)

అధ్యక్షా, ఇరిగేషన్ గురించి చెపుతాను. 1956 వ సంవత్సరంలో ఉన్న వంద శాతం ఇరిగేషన్ పరిస్థితి చూసినట్లైతే, మొత్తం 65,69,000ల ఎకరాలు సాగులో ఉంది. దీనిలో ఆంధ్ర ప్రాంతంలో సుమారుగా 41,00,000ల ఎకరాలకు సాగునీరు అందింది. రాయలసీమ ప్రాంతంలో 8,10,000ల ఎకరాలు, తెలంగాణ ప్రాంతాలలో 16,40,000ల ఎకరాలకు సాగునీరు అందింది. అంటే ఆంధ్ర ప్రాంతంలో 62 శాతం, రాయల సీమ ప్రాంతంలో 12.3 శాతం, తెలంగాణ ప్రాంతంలో 25 శాతం పంట పొలాలకు సాగునీరు అందింది. అదే, 1956 వ సంవత్సరం నుండి నేటి వరకు, డెవలప్ చేయబడిన, క్రియేట్ చేయబడిన ఆయకట్టు వివరాలను చూసినట్లైతే, ఆంధ్ర ప్రాంతంలో 40.96 శాతం మాత్రమే ఉంది. రాయల సీమ ప్రాంతంలో 13.36 శాతం మాత్రమే ఉంది. తెలంగాణ ప్రాంతంలో 25 శాతం నుంచి 48.68 శాతం ఇరిగేషన్ క్రిందకు వచ్చింది.

(అంతరాయం)

1956 నుండి ఇప్పటి దాకా ఉన్న ఆయకట్టు పరిస్థితి గురించి చెప్తున్నాను. ఎకరాల వారీగా కావాలంటే, ఆ వివరాలు కూడా ఇస్తాను.

1956 నుండి ఇప్పటి వరకు... రూ.1,01,365 కోట్లు ఖర్చు పెడితే, ఆంధ్ర ప్రాంతంలో రూ.31,360 కోట్లు, అనగా 30.95 శాతం; రాయలసీమ ప్రాంతంలో రూ.25,855 కోట్లు, అనగా 25.50 శాతం; అదే తెలంగాణ ప్రాంతంలో రూ.44,150 కోట్లు, అనగా 43.55 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. అంటే ఈ విషయంలో కూడా తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరగలేదు. ఈ ఖర్చు 'జలయజ్ఞం' మొత్తానికి కాదు, ఈరోజు వరకు అయిన ఖర్చు మాత్రమే.

(ఈ సందర్భంలో కొందరు తెలంగాణ ప్రాంత కాంగ్రెస్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులను 'రెండు చెవులలో పెట్టుకున్న పూలను కంటిన్యూ చేయండి' అంటూ వారి స్థానాలనుంచే కోరసాగారు.)

అధ్యక్షా, ఏ సమయంలో, ఏ ప్రాంతంలో, ఎంత ఆయకట్టు క్రియేట్ చేయబడింది అనే వివరాలను స్పష్టంగా తెలియజేస్తాను. 1956 నుంచి ఇప్పటి వరకు జరిగిన ఖర్చు వివరాల్లోకి వెళితే, 1956 వ సంవత్సరం నుండి 1982-83 సంవత్సరం వరకు రూ.1,470 కోట్లు ఇరిగేషన్ క్రింద ఖర్చు పెట్టడం జరిగింది. 1983 నుండి 2003 సంవత్సరం వరకు రూ.14,479 కోట్లు ఇరిగేషన్ క్రింద ఖర్చు పెట్టబడింది. 1984 నుండి ఇప్పటి వరకు సుమారుగా రూ.85000 కోట్లు ఖర్చు పెట్టడం చేయడం జరిగింది. ఇప్పటి వరకూ చేసిన ఖర్చులో... తెలంగాణ ప్రాంతానికి 46 శాతం ఖర్చు పెట్టడం జరిగిందని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు గురించి నిన్న సభలో మాట్లాడడం జరిగింది. రెండు ప్రాంతాలు కలిసి ఉన్నాయి కాబట్టే, దాదాపు 70,000 ల ఎకరాలకు పైగా ముంపుకు గురైనప్పటికీ, ఆ ప్రాంతాల ప్రజలు త్యాగం చేసి మనకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు వచ్చేట్లు చేయడం జరిగింది. కృష్ణా డెల్టాలో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 1955 వ సంవత్సరంలో శ్రీ జవహర్ లాల్ నెహ్రూ గారు పునాది రాయి వేయగా, 1967 వ సంవత్సరంలో శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రారంభించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు మరియు ప్రకాశం బ్యారేజి... ఈ రెండింటి పరిధిలోని ఆయకట్టు వివరాలను చూసినట్లైతే, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 27,67,000 ఎకరాలు సాగులో ఉండగా, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో 6,57,000 ఎకరాలు సాగులో ఉన్నాయి. మొత్తం ఈ ప్రాజెక్టు పరిధిలో 34,25,000 ఎకరాలు సాగులో ఉన్నయనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది.

మ.2.00 KRR-KSV

శ్రీశైలం ప్రాజెక్టు క్రింద 88,000 ఎకరాలు ముంపుకు గురైనాయి. దీన్ని మొట్టమొదట పవర్ ప్రాజెక్టుగా, తరువాత ఇరిగేషన్‌కు కూడా తీసుకోవడం జరిగింది. దీని ద్వారా మనకు 26 లక్షల ఎకరాలు సాగులోకి రావడానికి ఆస్కారముంది. ఇందులో కొంత నికర జలాలు, కొంత మిగులు జలాలు ఉన్నాయి. మిగులు జలాల గురించి తరువాత వివరిస్తాను. ఇటీవలే పులిచింతల ప్రాజెక్టును ప్రారంభించాం. 13 లక్షల ఎకరాలు స్థిరీకరణ చేయడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. ఇది నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఉపయోగకరంగా ఉంటుంది. 1855లోనే 4.5 నుండి 5 లక్షల ఎకరాలు  కృష్ణా డెల్టా క్రింద ఉంది. ఇప్పుడు మధ్యలో 43 కట్టడాలు వచ్చాయి. ఇవేగాకా ఆల్మట్టి డ్యాం వచ్చింది. వీటితోపాటు నారాయణపూర్ డ్యాం కూడా వచ్చింది. మనకు నీరు ఆగస్టు తరువాత వస్తుంది. కాబట్టి, కృష్ణా డెల్టాను (కృష్ణా నది క్రింద ఉన్న తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ) ఏ విధంగా కాపాడాలని ఢిల్లీ ఐ.ఐ.టీ, వారితో  స్టడీ చేయమని కోరాం. ఐ.ఐ.టీ వారు స్టడీ చేసి మనకు రిపోర్టు పంపించారు. దగ్గర దగ్గర మనకు నికర జలాలు దానికి అదనంగా 1038 టి.ఎం.సీ.లు వాడుకుంటున్నాం. మనకు నికర జలాలు 811 టి.ఎం.సీ.లు అయినా కూడా ఎక్కువగా వాడుకునే వెసులుబాటు మనకున్నది. మనం 227 టి.ఎం.సీ.లు ఎక్కువగా వాడుకుంటున్నాం. కాని ఇప్పుడు నిర్మిస్తున్న ప్రాజెక్టులన్నీ కూడా పూర్తి చేసుకోవాలి.  281 టి.ఎం.సీలు మాత్రమే వాడుకోవాలంటే అన్ని ప్రాంతాలకు తక్కువ పడుతుంది. ఇలా ఉంటే అన్ని ప్రాంతాలకు ఇబ్బంది వస్తుంది. మనకు కరువు ఉన్నప్పుడు కేవలం 59 నుంచి 100  టి.ఎం.సీ.లు మాత్రమే వస్తుంది. ఇలా వస్తే అన్ని ప్రాంతాలకు ఇబ్బంది కలుగుతుంది. నీరు బాగా ఉన్నప్పుడు మనం వాడుకోడానికి వెసులుబాటు ఉంది కాబట్టి మనం వాడుకుంటున్నాం. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పుతో మేము ఏకీభవించడం లేదు. సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు వెళుతున్నాం. దీని ప్రభావం దేశంలోనే కాకుండా ప్రత్యేకంగా మన రాష్ట్రంపై ఉంటుది. కనుక కేంద్ర ప్రభుత్వానికి అఖిలపక్షంతో వెళ్ళి ఒక రెప్రజెంటేషన్ ఇచ్చాం. దానిని ప్రధానమంత్రి గారు పరిశీలిస్తున్నారన్నారు. మనకు సుమారుగా 74, 75 లక్షల ఎకరాలు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల క్రింద వస్తుంది. మనకు ఆగస్టు తరువాత నీరు వస్తుంది. వర్షాకాలంలో మనకు వచ్చే  నీరు పంటకు ఉపయోగకరంగా ఉండదు. మనం నాట్లు వేసేప్పటికి  నీరు అందుబాటులో లేకుండా పోతుంది. జూన్‌లో పంటలు వేసుకోగలిగితే, 170 టి.ఎం.సీ.ల నీరు ఆదనంగా వచ్చే ఆస్కారముంటుంది. ఇది గాక పులిచింతల, పోలవరం పూర్తిచేసుకోవాలి. దుమ్ముగూడం టేల్‌పాండ్ నుంచి 165 టి.ఎం.సీ.లు నాగార్జునసాగర్, ఖమ్మం, నల్గొండలకు లిఫ్ట్ చేసుకోగలిగితే జూన్ నెలలో నీరు ఇవ్వచ్చు. నీరు పుష్కలంగా ఉన్నప్పుడు  75 లక్షల ఎకరాలు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనకు ఆగస్టులో నీరు ఇచ్చేటప్పటికి సీజన్ దాటిపోతున్నది. తుఫానులు, వరదల వల్ల పంటలు దెబ్బతింటున్నాయి. దీనికంతటికీ పరిష్కారం మనం రైతుకు జూన్‌లో నీరు ఇవ్వాలి. నీరు జూన్‌లో ఇచ్చే విధానం చెప్పడం జరిగింది. ఈ విధానంతోనే పోలవరం, దుమ్ముగూడం ప్రాజెక్టులను పూర్తిచేసే ప్రయత్నం చేస్తున్నాం. పులిచింతల పూర్తి అయ్యింది. రాష్ట్రం కలిసి ఉన్నప్పుడే ఈ 75 లక్షల ఎకరాలు మనకు ఉపయోగకరంగా ఉంటుంది. రాష్ట్రం విడిపోతే తెలంగాణ ప్రాంతం 'అప్పర్ రైపేరియన్ స్టేట్' అవుతుంది. ఆర్డర్‌లో కూడా చూస్తే, కర్ణాటకకు ఒకే బేసిన్, మహారాష్ట్రకు వేరే

బేసిన్ ఉంటే నికర జలాలు వేరే బేసిన్‌కు తీసుకోపోవడానికి వెసులుబాటు కల్పించలేదు. కాని మన రాష్ట్రానికి ఆ నీటిని ఉపయోగించడానికి వెసులుబాటు కల్పించారు. నీరు వచ్చినపుడు దానిని వాడుకోడానికి వెసులుబాటు మన రాష్ట్రానికి ఉంది కాబట్టి తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు పంచుకొని ఇబ్బందిలేకుండా చేసుకొనే పరిస్థితి మనకున్నది. దురదృష్టవశాత్తు రాష్ట్ర విభజన జరిగితే, నా చేతుల మీదుగా ప్రారంభించిన కొన్ని ప్రాజెక్టులకు నీరు వచ్చే పరిస్థితి ఉండదు. భీమ ప్రాజెక్ట్‌కు సంబంధించి 20 టి.ఎం.సీ.లు కృష్ణా డెల్టా నుంచి ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేసింది. కృష్ణా డెల్టాకి సంబంధించిన పనులు పూర్తి కాకుండా విభజన జరిగితే ఆ 20 టి.ఎం.సీ.లు వెనుకకు పోతుంది. నెట్టెంపాడు, కల్వకుర్తి, ఏఎంఆర్‌పి లు ఫ్లడ్‌ఫ్లో ప్రాజెక్టులు.'అప్పర్ రైపేరియన్ స్టేట్' అయితే నీరు వాడుకునే వెసులబాటు పోతుంది. వీటి విషయమై తెలంగాణ వారు ఆలోచించాల్సిందిగా నేను కోరుతున్నాను. 11,13,000 ఎకరాలకు సాగునీరు వచ్చే మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో రూ.12,700 కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్టులు పూర్తవుతాయి. లేకపోతే ఆ నిధులన్నీ 'బూడిదలో పోసిన పన్నీరవుతుంది' ఆ నీరు వృథా అవుతుంది, వాడుకోడానికి వీలుండదని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

(కొంతమంది తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు చెవులలో పూలు పెట్టుకొని వారి వారి స్థానాల్లో కూర్చొన్నారు.)

ఇన్ని రోజులు ఆ పూలు తెలంగాణ ప్రజలకు పెట్టారు, దాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్నాను. వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది.

మ.2.10 కెఆర్‌ఆర్/కెఎంఎస్

అధ్యక్షా, మనం కలిసుంటామని నేను ఆశిస్తున్నాను. విడిపోవాలని మీరు ఆశిస్తున్నారు. కానీ, తెలంగాణా, సీమాంధ్ర ప్రజల మధ్య విభేదాలు రాకూడదనే ఉద్దేశంతో, నేను దాన్ని సరిచేసే ప్రయత్నం చేసున్నానని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఇప్పుడే ఢిల్లీ నుండి కమ్యూనికేషన్ వచ్చింది. దీన్ని స్పీకరు గారికి పంపిస్తున్నాను. దీంతోబాటు... you want to make an announcement..

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: I will do that. You please continue….

(అప్పటికే తె.రా.స.పార్టీకి చెందిన సభ్యులందరూ తమ చెవుల్లో పూలు పెట్టుకుని, తమ స్థానాల వద్ద కూర్చుని ఉన్నారు. వారి వైపు చూడాలని కొందరు అధికారపక్ష సభ్యులు ముఖ్యమంత్రిని కోరారు)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః పెట్టుకోండి. చాలా అందంగా ఉన్నారు... బాగా కనిపిస్తున్నారు. అధ్యక్షా, ఇదేగాక మనకు ఒక వెసులుబాటు ఉంది. ఏ ప్రాజెక్టులోనైనా నీరు తక్కువైనప్పుడు అడ్జస్ట్‌మెంట్ చేసుకునే వెసులుబాటు మనకు ఖచ్చితంగా ఉంది. ఈ వెసులుబాటు మనకు ఎందుకంటే..

శ్రీ టి.హరీష్‌రావుః (మైకు లేకుండా) అధ్యక్షా, పొన్నాల లక్ష్మయ్య గారికి మాట్లాడే అవకాశం ఇస్తే, ముఖ్యమంత్రి గారి కంటే బాగా చెబుతారు. ముఖ్యమంత్రి గారు చెప్పేది తప్పు అని ప్రక్కనే కూర్చుని మంత్రి గారు చెబుతున్నారు...

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః నోరు అదుపులో పెట్టుకో హరీష్, నోరు, చేష్టలు అదుపులో పెట్టుకో. ఎక్కువ దీంట్లో ఉండకూడదు ఎప్పుడూ కూడా.. దయచేసి, కొంచెం కంట్రోల్‌లో ఉండాలి మనిషి, ఏదంటే అది మాట్లాడే పద్ధతుల్లో ఉండకూడదు. ఏదంటే అది మాట్లాడకూడదు. It is not correct. You are a senior politician today. కాబట్టి, మీకు నోరు గాని, చేష్టలు గాని, చేయి గాని ఎప్పుడూ కూడా కంట్రోల్‌లో ఉండాలి. ఎక్సైటై ఏదంటే అది అనకూడదు. మీ స్టేచర్ పెరిగింది, మీరొక లీడర్‌గా ఎమర్జ్ అయ్యారు. ఒక లీడరుగా ఉన్నప్పుడు లీడర్‌గా ప్రవర్తించాలి. కొత్త పద్ధతుల్లో ప్రవర్తించకూడదు.

శ్రీ టి. హరీష్‌రావుః (మైకు లేకుండా) సార్, సభానాయకుడిలా ముఖ్యమంత్రి గారు ప్రవర్తించి ఉంటే, నేను కూడా అలాగే వ్యవహరించేవాడిని. మీరు సభానాయకుడిగా కంటే, సీమాంధ్ర నాయకుడిగా మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, దీంట్లోని అంశాలు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం మనకున్నది. Inter basin change అనేది ఉంది. మనకు కృష్ణా డెల్టాలో గాని, మరెక్కడైనా నీరు తక్కువగా ఉన్నప్పుడు నీటిని మార్చుకునేందుకు మనకు వెసులుబాటు ఉంది. పోయినసారి కృష్ణా డెల్టాలో ఖరీఫ్‌లో చాలా కొద్ది శాతం నీటిని మాత్రమే మనం రైతులకి ఇవ్వగలిగాము. 40, 45 టిఎంసిల నీటిని మాత్రమే ఇవ్వగలిగాము. కానీ, గోదావరిలో ఖమ్మం నుండి, మున్నేరు, పాలేరుల నుండి నీరు వచ్చి దాదాపు 60 టిఎంసిల నీరు కృష్ణాలోని ప్రకాశం బ్యారేజీకి వచ్చి, 13 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. అదే రకంగా 2012లో రబీలో 9 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే పరిస్థితుల్లో, కేవలం ఆఖరి 15, 20 రోజుల్లో నీరు తక్కువై ఎక్కువ నీరివ్వాల్సిన పరిస్థితి ఉండింది. అంటే ఒక పక్క కరెంటు లేక ఇబ్బంది పడే పరిస్థితి. మరోపక్క 9 లక్షల ఎకరాల పంట మనకు చేతికి రాకుండా పోయే పరిస్థితి. ఈ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని, కేవలం మనం 1.2 టిఎంసిల నీటిని ఆఖరి 15, 20 రోజుల్లో ఇస్తే, బంపర్ క్రాప్ వచ్చింది. అది సీలేరు నుండి ఇచ్చాం. ఇక్కడ నాగార్జునసాగర్‌లో గానీ, శ్రీశైలం ప్రాజెక్టులో గానీ ఉత్పత్తి అయ్యే కరెంటు 1 టిఎంసికి 5.5 లేదా 5

మి.యూ. అయితే, సీలేరులో 17 మి.యూ. ఉత్పత్తి అవుతుంది. అటువంటి నీటిని మనం డైవర్ట్ చేసినందువల్ల, 9 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పరిస్థితి మనకు వచ్చింది.

శ్రీ టి. హరీష్‌రావుః (మైకు లేకుండా) తెలంగాణాలో నీరు లేకపోవడంవల్ల, సీలేరులో కరెంటు లేకపోవడంవల్ల తెలంగాణా ప్రాంతంలోని పంటలు ఎండిపోయాయి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః నల్గొండ జిల్లాకు కూడా లిఫ్ట్ ద్వారా నీరివ్వడం జరిగింది. వీటన్నింటికీ కూడా వెసులుబాటు కలిసున్నాం కాబట్టి ఉందని తెలియజేస్తున్నాను. ఒక ప్రాంతానికి కరువొచ్చినా, కాటకమొచ్చినా మీకు వచ్చే పంట ఇస్తాం, ఈ పంట వీరికిస్తామని రైతుల్ని కన్విన్స్ చేసి, రైతు నాయకులు రాజకీయ నాయకుల పైన ఒత్తిడి పెట్టి, రాజకీయ నాయకులు ప్రభుత్వంపైన ఒత్తిడి పెట్టి ఇలా జరుగుతూ ఉంది. కానీ, రేపు మేనేజ్‌మెంట్ మారితే, నీటి వనరులు కేంద్ర పరిపాలనలోకి పోయే పరిస్థిది వస్తే ఏమౌతుందన్న విషయం ఒకసారి ఆలోచన చేయండి. ఇది ఒక ప్రాంతం కాదు, మూడు ప్రాంతాలకు సంబంధించిన విషయం నీరు అనేది స్టేట్ సబ్జెక్టు. బిల్లుపైన చర్చకు వచ్చిన సందర్భంలో నేను అవన్నీ మాట్లాడుతాను. కేంద్రం వాళ్ల పరిధిలోకి ఎందుకు తీసుకోవడానికి అధికారం లేదనేది మాట్లాడతాను.

విభజన జరిగితే మూడు రకాల ఇబ్బందులున్నాయి. కరువొచ్చినప్పుడు రెండు రాష్ట్రాల మధ్యలో ఇబ్బందికరమైన పరిస్థితి తలెత్తుతుంది. అన్ని జిల్లాల వారు నీరు కావాలంటారు. కేంద్రం వారు ఈ నీటిని ఇచ్చే దానికి అవకాశం ఉండదు. కేంద్రం నుండి మేనేజ్ చేసేదిగా ఉంటే, ఈ విధంగా మనకు అడ్జస్ట్‌మెంట్‌లు ఉండవు. అదికాకుండా మూడవ ప్రధానాంశం వరదలు. దురదృష్టవశాత్తూ, 2009 మన రాష్ట్రంలో పెద్ద వరద వచ్చింది. 13 నుండి 14 లక్షల క్యూసెక్కుల నీటిని నిల్వ చేసే సామర్థ్యం శ్రీశైలం డ్యాంలో ఉంటే, 24, 25 లక్షల క్యూసెక్కులు వరద నీరు రావడం జరిగింది. అప్పుడు డ్యాం పడిపోతుందేమోనన్నంత భయం ఏర్పడింది. ఆ రోజు ఏవిధంగా రక్షణ కలిగిందంటే– ప్రభుత్వ పరిపాలనా పరంగా మహబూబ్‌నగర్, కర్నూలు కలెక్టర్లు, ఇంజనీర్లు అందరూ కూడా యూనిఫైడ్ కమాండ్ క్రింద, రాజకీయ యంత్రాంగం క్రింద, మన ప్రభుత్వం క్రింద ఉండి అడ్మినిస్ట్రేషన్, టెక్నికల్ స్టాఫ్ అందరూ వారి జీవితాలను రిస్క్ చేసి, మా ప్రాణాలు పోయినా ఫర్వాలేదని నాగార్జున సాగర్ డ్యాంలోకి వెళ్లి కాపాడారు. కాబట్టే ఆ రోజున శ్రీశైలం గాని, నాగార్జున సాగర్ డ్యాంలు గానీ నిలిచాయి. కృష్ణా డెల్టాకు ఇబ్బందిలేకుండా పోయింది. ఇది యూనిఫైడ్ కమాండ్ ఉండటం వల్లే సాధ్యమైంది. వేర్వేరు రాష్ట్రాలైతే నీరేమో వేరే వాళ్లిస్తారు. టెక్నికల్ టీం, కలెక్టర్లు వేరే రాష్ట్రం వాళ్లుంటారు. అటువంటి పరిస్థితి ఏవిధంగా ఉంటుందనేది ఒక్కసారి ఆలోచన చేసుకోవాలని సభ్యులను, ప్రజలను కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః (మైకు లేకుండా) అధ్యక్షా, బాక్రానంగల్ నీటిపై రెండు దేశాలు ఆధారపడ్డాయి. సట్లైజ్ నది నీటిని 6 దేశాలు పంచుకుంటున్నాయి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, భాక్రానంగల్ ప్రాజెక్టు గురించి వారు మాట్లాడుతున్నారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ఛైర్మన్ ఎవరైతే ఉన్నారో, అతన్ని కాల్చి చంపారు. బాక్రానంగల్ ప్రాజెక్టుని మిస్ మ్యానేజ్ చేశాడని ఆ ఛైర్మన్‌ని కాల్చి చంపారు. ఆ విషయం మీకు తెలియదేమో! యూనిఫైడ్ కమాండ్ ఉంటే వేరే విషయం. అలా లేనప్పుడు ఎన్నో ఇబ్బందులు, ఆటంకాలు వస్తాయి. వరదలొస్తే పరిస్థితి ఏమిటనే విషయాన్ని ఒక్కసారి గమనించమని కోరుతున్నాను. అదేకాదు, ముఖ్యంగా మన ప్రాజెక్టులన్నీ కూడా..

శ్రీ టి. హరీష్‌రావుః (మైకు లేకుండా) గోదావరి నది మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా పోతుంది. మరి రెండు రాష్ట్రాలను కలిపేద్దామా?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, ఎక్కడైనా కూడా ఒక నది అనేది ఒక ప్రాంతం అయిపోయిన తరువాత, వేరే ప్రాంతంలోకి ప్రవేశిస్తుంది. ఇది అట్లా కాదు. మధ్యలో 250, 300 కి.మీ.లు బార్డర్‌లో రెండు ప్రక్కల వేరే రాష్ట్రాలు వచ్చే విధంగా ప్రవేశిస్తోంది. ఇటువంటి పరిస్థితి ఎక్కడా లేదు. అది గమనించాలి. అన్నింటికీ ఇబ్బందులుంటాయి. ఇదే కాదు.

మ.2.20 ni/nsk

మన రాష్ట్రానికి పవర్, ఇరిగేషన్‌కు రెండింటికి కలిపి ప్రాజెక్ట్స్ ఉన్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ అన్నీ కలిసి ఉన్నాయి. కాబట్టి లెవెల్స్ మెయింటెయిన్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఈ లెవెల్స్‌కు సంబంధించి ఒక్కో ప్రాజెక్టుకు ఒక్కో లెవెల్ ఉంటుంది. కరెంట్, నీరు యూనిఫైడ్ కమాండ్‌లో ఉంటే ఒక రాష్ట్రంలో ఉంటే మేనేజ్ చేయవచ్చు. శ్రీశైలంలో 872 అడుగులకు పైన మనకు హంద్రీనీవా కాలువకు నీరు పారుతుంది.దాని పైన కేవలం 65 టిఎమ్‌సిలు మాత్రమే మనం నిలుపుకోగలుగుతాము. 65 టిఎమ్‌సిలు అంటే మనకున్న ఎలక్ట్రిసిటీ కెపాసిటి అక్కడ 1670 మెగావాట్సు అనుకుంటాను. అది రోజుకు రెండు ప్రక్కల మహబూబ్‌నగర్‌లో 900, కర్నూల్ బ్యాంక్‌లో 770 ఉంది. ఈ రెండూ కూడా మనం వాడుకుంటే రోజుకు 7.26 టిఎమ్‌సిల నీరు అవుతుంది. అక్కడ హంద్రీనీవా ఫుల్ కెపాసిటీ ఉన్నా కూడా నీరు వస్తూ ఉన్నా మిస్ మేనేజ్ చేసి ఆరు రోజులలో పూర్తిగా హంద్రీ నీవా నుండి నీరు వెళ్లిపోతుంది. దాని తరువాత 118 టిఎమ్‌సి అంటే 857 అడుగులకు 20 రోజుల పాటు ఎస్ఆర్‌బిసి, జిఎమ్ఎస్ఎస్, కెసి కెనాల్, టిజిపి అన్నిటి క్రింద 13 లక్షల ఎకరాలు సాగులోకి వస్తున్నాయి.

(At this juncture Dr. Nagam Janardhan Reddy and Sri N.M. Srinivasa Reddy entered the Well of the House and began arguing with the Chair.)

Dr. NAGAM JANARDHAN REDDY(Without mike): I want to straighten the records. Sorry, Sir. He cannot give such an answer. What he is saying is lie. He is lying. I want to straighten the records. Give me mike.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః ఇవన్నీ 20 రోజులో నీటిని పవర్‌కు వాడితే ఈ ప్రాజెక్టుకు ఇవ్వడానికి ఉండదు. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేసుకుంటే పవర్ కాని ఇరిగేషన్ కాని బ్యాలెన్స్ చేసుకొని అవసరాలను బట్టి దానికి వాడుకుంటూ పవర్ అవసరాలను బట్టి రెండింటికి వాడుకోవలసిన అవసరం ఉంది. దానివల్లనే మనం చేయడం జరిగింది. ఇవన్నీ దురుద్దేశంతో చెప్పడం లేదు. రాబోయే సమస్యలను, మన ముందున్న సవాళ్లను ఏ విధంగా ఎదుర్కోగలమో ప్రజలకు తెలియ చేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉందని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

ప్రాణహిత, చేవేళ్ల ప్రాజెక్టు తీసుకున్నాము. మహారాష్ట్రతో ఒప్పందం ఎంటర్ అయ్యాము. తరువాత మనం దానిని వేగవంతంగా పూర్తి చేయడానికి నేషనల్ ప్రాజెక్ట్‌గా చేయడానికి సంబంధించి 8 నుండి 9 పర్మిషన్స్ వరకు వచ్చాయి. ఇంకా కొన్ని పర్మిషన్స్ రావలసిన అవసరం ఉంది. కాని ఇంతవరకు ఎవరూ కూడా దానికి వ్యతిరేకంగా మాట్లాడలేదు. ప్రాణహిత, చేవెళ్లకు సంబంధించి ఎవరూ అభ్యంతరం పెట్టలేదు, ఏ సీమాంధ్ర వారు కూడా అభ్యంతరం చెప్పలేదు. తెలంగాణా ప్రాంతానికి నీరు ఇవ్వాలని స్పష్టంగా చెప్పారు.

Dr. NAGAM JANARDHAN REDDY:(Without mike) I will ask him only two questions.

MR. DEPUTY SPEAKER: Go back to your seat. Go back to your seat. Please sit down.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: సీమాంధ్ర ప్రాంతం వారు ఎవరూ కూడా దీనికి అభ్యంతరం చెప్పలేదు. కాని పోలవరానికి సంబంధించి తెలంగాణా ప్రాంతం వారు ఎందుకు అబ్జక్షన్ చెబుతున్నారు? ఆ విధంగా అబ్జక్షన్ చెప్పడం సమంజసమేనా? ఒకసారి దీని గురించి ఆలోచన చేసుకోవలసిన అవసరంఖచ్చితంగా ఉన్నదని సభాముఖంగా తెలియ చేస్తున్నాను.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి మూడు సమస్యలున్నాయి. ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, ఖమ్మం ప్రాంతాలలో కొన్ని సమస్యలున్నాయి. ఒరిస్సాలో కేవలం 8 ఊర్లు ఉన్నాయి, 1620 ఎకరాల భూమి ఉంది, 1000 కుటుంబాలున్నాయి. వారంతా ఇబ్బంది పడతారని పోలవరం ప్రాజెక్టు రాకుండా చేయడానికి వారు కోర్టుకు కూడా వెళ్లి మనల్ని ఇబ్బంది పెడుతున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో కేవలం 4 ఊళ్లు, 2335 కుటుంబాలు, 1966 ఎకరాలకు సంబంధించి ఇబ్బంది ఏర్పడుతుంది. ఖమ్మంలో 205 ఊళ్లు, 35 వేల కుటుంబాలు, 42వేల ఎకరాలకు ఇబ్బంది అవుతుంది. దీనిని పూర్తి చేయాలంటే మనం కలిసి ఉంటేనే జరుగుతుంది. రీహ్యాబిలిటేషన్‌కు ఇబ్బంది అవుతుంది. ఆ విధంగా చాలా ఇబ్బందికర పరిస్థితులు వస్తున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పుడు జరిగిందంతా ఒక అంశమైతే ఇంకా జరగవలసింది చాలా ఉంది. జరగవలసిన దానిలో మనకు సమస్యలు, ఇబ్బందులు చాలా వస్తాయి. దీనిలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పెద్దయెత్తున చేసుకోవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: Go back to your seats. Go back to your seats. Janardhan Reddy garu, go back to your seat.

శ్రీ ఎస్. కిరణ్ కుమార్ రెడ్డి: నాలుగు సంవత్సరాలలో తెలంగాణాలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు మనకు 175 మిలియన్ యూనిట్ల పవర్ కావాలి. 86 శాతం రెక్వైర్‌మెంట్‌కి సంబంధించిన కరెంటు తెలంగాణా ప్రాంతంలో కావాలి. తెలంగాణాలో కావలసిన లిఫ్ట్ ఇరిగేషన్‌లో 175 మిలియన్ యూనిట్సు పవర్ కావాలి. అంటే దాదాపు రూ.40 వేల కోట్లు పెట్టుబడి కావాలి. బొగ్గు లేదు, గ్యాస్ లేదు, కరెంటు ఉత్పత్తి కావడానికి ఆస్కారం లేదు. ఇదీ కాక నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్సును పూర్తి చేయాలంటే తెలంగాణా ప్రాంతంలోనే ఇంకా రూ.60వేల కోట్లు కావాలి. ఈ ప్రాంతంలో రూ.60 వేల కోట్లు ఖర్చు పెట్టాలంటే కష్టమైన పరిస్థితి వస్తుంది. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులను ఉమ్మడిగానే తీసుకోవాలని కేంద్రంలో చెప్పడం జరిగింది. ఎందుకంటే ఈ ప్రాజెక్ట్స్ అన్నీ పూర్తి చేస్తేనే ఫస్ట్ ఎస్ఆర్‌సి ఆశించిన విధంగా రైతులకు ఉపయోగకరంగా ఉంటుందనే అభిప్రాయం మనకు రావడం జరిగింది. ఇవన్నీ పూర్తి కావాలంటే రాష్ట్రం సమైక్యంగా ఉంటేనే పూర్తి చేయగలము. నిధులు వస్తాయి. అప్పుడే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని సభాముఖంగా తెలియ చేయడం జరుగుతుంది.

1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అప్పుడు రాష్ట్రం అంతా 4930 పంపుసెట్సు ఉంటే తెలంగాణా ప్రాంతంలో 231 పంపుసెట్సు మాత్రమే ఉన్నాయి. సీమాంధ్రలో 4699 పంపుసెట్సు ఉన్నాయి. అటువంటిది 2012వ సంవత్సరం నాటికి సీమాంధ్రలో 13 లక్షల పంపుసెట్సు ఉంటే, తెలంగాణా ప్రాంతంలో 17 లక్షల పంపుసెట్సు ఉన్నాయి. 57 శాతం పంపుసెట్సు రైతులకు మనం ఉచితంగా కరెంట్ ఇచ్చేది తెలంగాణా ప్రాంతంలోనే ఎక్కువగా ఉన్నదని సభాముఖంగా తెలయచేస్తున్నాను. సుమారు 57 శాతం పంపుసెట్సుకు 10 సంవత్సరాలలో టోటల్ పవర్ సబ్సిడీ రూ.33వేల కోట్లు రైతులకు ఇచ్చాము.

మ.2.30 bvk/nsk

దానిలో ఎక్కువ శాతం లాభం తెలంగాణ ప్రాంతంలోని రైతులకే కలిగింది. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించడంవలన రూ.19,377 కోట్ల రూపాయలమేర మేలు తెలంగాణ ప్రాంత రైతులకు జరిగింది. ఆ విధంగా తెలంగాణ ప్రాంత రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ వలన వారు బ్రహ్మాండంగా సాగు చేస్తున్నారు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఆ విషయాన్ని కొరిలేట్ చేస్తున్నాను. తెలంగాణలో వ్యవసాయం ఏ విధంగా పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. అది మీకు మాత్రమే కాదు, తెలంగాణలోని ప్రజలందరికీ తెలియాలి.

తెలంగాణ ప్రజలను వీరు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం కచ్చితంగా ఉన్నది, ఉన్నది, ఉన్నదని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఇదే కాదు.

(Sri Nagam Janardhan Reddy was standing in the Well of the House and arguing with the Chair.)

MR.SPEAKER: It is not appropriate. Janardhan Reddy garu, please go back to your seat. 2 ½ hours' time was given to you. Please go back to your seat.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః రాష్ట్రంలో వినియోగమవుతున్న విద్యుత్‌లో ఎక్కువ శాతం ............

(వెల్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నిజం చెబితే ఉలిక్కిపడుతున్నారు. నిజాన్ని విని , జీర్ణించుకొనే ధైర్యం, సాహసం ఉండాలి. నిజాలకు ఉలిక్కిపడాల్సిన అవసరంలేదు. ఈ నిజాలన్నీ ప్రభుత్వ రికార్డుల నుంచే చెబుతున్నానని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: I am advising the Members to go back to their seats. It is not appropriate. Go back to your seats.

(ఏమి చేస్తారో, చేయండి, సస్పెండ్ చేయండి అని డా.నాగం జనార్ధనరెడ్డి అన్నారు)

(At this juncture some of the Hon'ble Members belonging to TRS Party also entered the Well of the House.)

MR.SPEAKER: Please go back to your seats. Please go back to your seats. You are all senior members. Please go back.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః రాష్ట్ర విభజన జరిగితే విద్యుత్‌లో ఎక్కువ శాతం అన్యాయానికి గురయ్యేది తెలంగాణ ప్రాంతమే. ఇక్కడ అవసరం కన్నా ఉత్పత్తి చాలా తక్కువగా ఉంది కాబట్టే ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది. గత సంవత్సరం పది, పన్నెండు శాతం ఉత్పత్తి తక్కువ కావడంతో కరెంటు లేక రాష్ట్రంలో ఉడికిపోయాం, రైతులు ప్రభుత్వం మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటప్పుడు తెలంగాణ ప్రాంతంలో 40 నుంచి 50 శాతం కరెంటు ఉండదని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈ విధమైన వాస్తవాలను అందరూ గ్రహించాల్సిన అవసరం ఉంది.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు కూడా వెల్ లోకి వచ్చారు)

MR.SPEAKER: Please go back to your seats. ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరవాత మీకు అవకాశమిస్తాను. అప్పుడు మీరు చెప్పండి.

(తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఏ విషయాలను మీరు ప్రస్తావించాలనుకుంటున్నారో మీరు అపుడు మాట్లాడండి. Please go back to your seats.

డా.నాగం జనార్ధన రెడ్డిః కృష్ణా నది నీటిని ఏ విధంగా ఞఞ • చేశారో చెపుతాం సార్.

మిస్టర్ స్పీకర్ః మీకు అవకాశం వచ్చినపుడు తప్పకుండా మీరు చెప్పండి. మీరిలా సమయం వృథా చేయడం బాగాలేదు. Please go back to your seats. Nothing is going on record. Janardhan Reddy garu, do not get excited yourself. Please go back to your seat. You speak when time is given to you.

డా.నాగం జనార్ధన రెడ్డిః కృష్ణా నది గురించి ఆయన మాట్లాడేది ఞఞ • తప్ప నిజాలు కాదు.

(తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ సభ్యులు డా.నాగం జనార్ధనరెడ్డి గారికి మైక్ ఇవ్వాలని కోరసాగారు)

అవునండీ, మీకు సమయం వచ్చినపుడు మీరు మాట్లాడండి. లేదా ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరవాత మీకు అవకాశమిస్తాను. అప్పుడు మాట్లాడండి. I will give you opportunity. Please go back. This is not appropriate.

శ్రీ కె.తారక రామారావుః వారు గంటలు గంటలు మాట్లాడుతున్నారు. ఇలా అబద్ధాలు చెబితే ఎలా సార్? వారు అయిదు గంటలు మాట్లాడుతారట.

MR.SPEAKER: This is not appropriate. Please go back to your seats. ఈ విధంగా సభను అడ్డుకోవడమంటే it is not appropriate.

శ్రీ కె.తారక రామారావుః చెవుల్లోనుంచి రక్తం కారుతోంది. ఇంత సేపు మాట్లాడితే ఎలా సార్? మాకు మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరవాత మీకు అవకాశమిస్తాను. దయచేసి కూర్చోండి.

---

• Expunged as ordered by the Chair

• Expunged as ordered by the Chair

శ్రీ కె.తారక రామారావుః క్లారిఫికేషన్ మీద అడుగుతాం.  Irrigation is very important subject. ఒక అవకాశం ఇవ్వండి.  We are requesting.

Dr. NAGAM JANARDHAN REDDY: (Without mike) We want to correct whatever statements he has made.  How Krishna water is taken from Krishna basin I will establish it.  This is unfortunate thing.

MR.SPEAKER: This is not appropriate. Why you are getting so agitated? Go back to your seats.  సభా సంప్రదాయాలు, మర్యాదలు మీరు పాటించాలి. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతుంటే ఈ విధంగా వెల్‌లోకి రావడం ఏ మాత్రం సబబు కాదు. దయచేసి మీరు మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి. మీకు మరలా అవకాశమిస్తాను. Please go back to your seats.

Please go back to your seats.  మీకు అవకాశం ఇస్తాను. నిన్న ఇచ్చాను కదా! ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరవాత మీకు మాట్లాడటానికి ఇస్తాను.  After the Chief Minister concludes his speech I will give you opportunity.  Please go back to your seats.

శ్రీ ఈటెల రాజేందర్ః(మైక్ లేకుండా) ఒక్క నిమిషం ఇవ్వండి. తరువాత ముఖ్యమంత్రి గారు బ్రహ్మాండంగా మాట్లాడుకోవచ్చు.

(వెల్‌లో ఉన్న కొంత మంది తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లారు)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః సార్, ఇంకా సమయం ఉంది. కాబట్టి మనకు ఇంకా కొన్ని రోజులు అసెంబ్లీ ఉండే అవకాశముంది. కచ్చితంగా ప్రతి ఒక్క అంశానికి సంబంధించి పూర్తిగా సమాధానం చెబుతాను.  నిజాలు తెలంగాణ ప్రజానీకానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నాను. తెలంగాణ ప్రజలలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దు.  మనమంతా అన్నదమ్ములలాగా కలసిమెలసి బ్రతకాలి, కలసి ఉండాలి, కలిసి జీవించాల్సిన అవసరం కచ్చితంగా ఉంది. మీరు ఎన్నో సార్లు మీ అభిప్రాయం మార్చుకోవడం జరిగింది.

(డా.నాగం జనార్ధన రెడ్డి గారు మరలా వెల్‌లోకి వచ్చారు)

Dr. NAGAM JANARDHAN REDDY: I need clarification on Krishna basin.

MR.SPEAKER: I advise the Member to show some restraint.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, పదే పదే మా ప్రాంతంలోని బొగ్గును ఆంధ్ర ప్రాంతానికి తరలించుకుపోతున్నారని, వాడుతున్నారని, తెలంగాణ ప్రాంతలోని సింగరేణి కాలరీస్ సంస్థ ఉత్పత్తి చేసే బొగ్గును ఆంధ్ర ప్రాంతంలో వాడుతున్నారని పదే పదే మా బొగ్గు మాకు ఇస్తే చాలు, మీరెవరూ తీసుకెళ్లడానికి వీలులేదంటున్నారు.  దురదృష్టవశాత్తు సింగరేణి కాలరీల సంస్థ వెలికితీసే బొగ్గును

రాష్ట్ర ప్రభుత్వం కేటాయించదు. కేంద్ర ప్రభుత్వం మాత్రమే అలకేట్ చేస్తుంది. 2007 నుంచి కేంద్ర ప్రభుత్వం ఈ బొగ్గును అలకేట్ చేస్తుంది. బొగ్గు కేటాయింపుల గురించి సభ్యులందరూ బాగా వినాలి. సింగరేణి బొగ్గు ఏయే ప్రాంతాలకు వెళుతుందో చూడాలి. తెలంగాణ ప్రాంతంలోని ప్రాజెక్టులకు 185.60 లక్షల టన్నుల బొగ్గు సింగరేణి సంస్థ నుంచి పోతుంది. ............

(డా.నాగం జనార్ధన రెడ్డిచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఇలా అడ్డుపడితే ఎలా?

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః రాయలసీమలోని ప్రాజెక్టులకు 38.80 లక్షల టన్నుల అలకేషన్ ఉంది. ఆంధ్ర ప్రాంతానికి ఒక్క టన్ను బొగ్గు కూడా కేటాయింపు సింగరేణి నుంచి లేదు. అదే విధంగా మనకు అవసరమైన బొగ్గు చాలా తక్కువగా ఉంది కాబట్టి, అందులోనూ కోల్ ఇండియా కేటాయించిన తాల్చేరు గనుల నుంచి వస్తుంది. బొగ్గు అదనంగా అవసరమైనపుడు వేలంలో వేరే ప్రాంతాల నుంచి ఏ విధంగా కొనుగోలు చేస్తున్నామో మన రాష్ట్రంలోని జెన్‌కో ప్లాంట్లకు కూడా అదే విధంగా కొనుగోలు చేస్తున్నాం.

మ.2.40 tmk/ku

మామూలు రేటు ఎఫ్ గ్రేడ్‌కి రూ.690 అయితే యావరేజ్‌గా టెండర్ రేటు రూ.1894కు కొనుగోలు చేస్తున్నాం. రూ.510 బి గ్రేడ్‌కు ఉంటే రూ.1735 తో మనం కొనుగోలు చేస్తున్నాం. బొగ్గు కొనుగోలులో ఉన్న టోటల్ అలకేషన్‌లో 57 శాతం తెలంగాణ ప్రాంతానికే ఉపయోగం జరుగుతున్నది. రాయలసీమకు 15 శాతం మాత్రమే అలకేట్ చేస్తున్నారు. 24 శాతం ఇతర రాష్ట్రాలు కొనుగోలు చేయడం జరుగుతున్నది. దయచేసి ఆలోచన చేయండి. ఇతర రాష్ట్రాలకు అలకేషన్ ఉంది గానీ ఆంధ్ర ప్రాంతానికి అలకేషన్ లేదు. రాష్ట్ర ప్రభుత్వం అలకేషన్ చేయలేదని సభాముఖంగా తెలియచేయడం జరుగుతోంది. అసత్యాలు పదే పదే చెబుతూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం ఏదైతే చేస్తున్నారో దానికి వ్యతిరేకంగానే ప్రజలకు వాస్తవాలు తెలియాలి. సింగరేణిలో ఆంధ్ర ప్రాంతానికి ఒక టన్ను కూడా బొగ్గు అలకేషన్ లేదనేది సభాముఖంగా తెలియచేస్తున్నాను. రాజేందర్ గారు రెండు ప్రాజెక్టులకు గ్యాస్ ఇవ్వలేదని చెప్పారు.

(శ్రీ పొన్నాల లక్ష్మయ్య మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

(ఈ సందర్భంలో శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి వెల్‌లోకి వచ్చి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు – అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః సభలో అందరూ సహకరిస్తేనే సభ జరుగుతుంది. రెగ్యులేట్ చేసుకోవాలి. ఈ విధంగా ఎవరు బడితే వాళ్లు వచ్చి మైక్ ఇవ్వమంటే ఆ విధంగా ఇవ్వలేము. ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత తప్పకుండా మీకు అవకాశం ఇస్తాను. మంత్రి గారికి కూడా ఇస్తాను. Please go back to your seats.

శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి : సార్, ముఖ్యమంత్రి గారు మాట్లాడిన విషయం మీద క్లారిఫికేషన్ అడుగుతాను.

MR.SPEAKER: Please go back to your seats. We cannot run the House like this.

శ్రీ నాగం జనార్ధన్ రెడ్డిః సార్, నేను ఎవర్నీ విమర్శించను. నాకు మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రి గారి ప్రసంగం పూర్తి కానివ్వండి. నేను అవకాశం ఇస్తాను.

శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి : స్పీకర్ గారూ రెండు చేతులు జోడించి అడుగుతున్నాను. నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః సభ ఏ విధంగా జరుపుకోవాలో మీకు బాగా తెలుసు. మీరు చాలా సీనియర్ శాసన సభ్యులు. దయచేసి మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇస్తానంటున్నాను గదా! ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత మీరు క్లారిఫికేషన్ అడగండి. సభను అడ్డుకోకండి.

శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి(వెల్‌లో నుంచి)ః సార్ నన్ను సస్పెండ్ చేయండి వెళతాను.

(అంతరాయం)

MR.SPEAKER: You must cooperate. I will give you an opportunity. Please go back. Let him complete.

(ఈ సందర్భంలో శ్రీ ఈటెల రాజేందర్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః ఎంత మంది మాట్లాడతారు? Several people are asking for so many things how is it possible? Please go back.

శ్రీ ఎస్.కిరణ్ కుమార్ రెడ్డిః సార్, మనకు ఒక వారం సమయం వచ్చింది. నేను 10, 15 నిమిషాల్లో పూర్తి చేస్తాను. తరువాత వాళ్లకు అవకాశం ఇవ్వండి. 30వ తేదీ వరకు టైము వచ్చింది కాబట్టి నేను మాట్లాడిన తరువాత వారిని అడగమనండి. నేను సమాధానం చెబుతాను.

(ఈ సందర్భంలో కొంత మంది టిఆర్ఎస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

MR. SPEAKER: You must co-operate. మీకున్న అభ్యంతరాలు గానీ, మీకున్న అనుమానాలు గానీ క్లారిఫికేషన్ అడగండి. ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ కె.టి.రామారావు : సార్  మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) గారికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు 10 నిమిషాల్లో కన్‌క్లూడ్ చేస్తామన్నారు. ఆయన కంప్లీట్ చేయగానే మీకు, మంత్రి గారికి కూడా అవకాశం ఇస్తాను. For any clarification, I will give. I have always allowed that opportunity.  Please sit down. Please go back.

(అంతరాయం)

సభా సమయం కొంత మందిది కాదు. ప్రతీ సభ్యుడికి మాట్లాడటానికి అవకాశం రావాలి. దయచేసి కూర్చోండి.  This is not correct. You cannot do like this. Please go back to your seats.

శ్రీ కె.టి.రామారావు : సార్ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)గారు అలిగి వెళ్లిపోయారు.

మ.2.50 tmk/ku

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు 10 నిమిషాల్లో పూర్తి చేస్తారు. ఆయన పూర్తి చేసిన తరువాత అవకాశం ఇస్తాను. Please go back to your seats.

(అంతరాయం)

You must go back.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సార్, వాళ్లు డిస్టర్బ్ చేస్తే నేను రేపు మాట్లాడతాను. నాకేమీ ఇబ్బంది లేదు. ఇంకా 7 రోజుల టైముంది. రేపు మాట్లాడతాను.

MR. SPEAKER: The Business of the House should be regulated. You must co-operate.  దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

మీరు ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు, మీకు తప్పకుండా అవకాశం ఇస్తాను అని చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు మాట్లాడటం పూర్తి కాగానే మీకు ఇస్తానంటున్నాను.

(అంతరాయం)

The House is adjourned for ten minutes.

**(The House then adjourned for ten minutes at 2.52. p.m.)**

మ. 3.50 BVR

**(AFTER THE BREAK, THE HOUSE REASSEMBLED AT 3.55 PM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

## ప్రకటన

## భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నుండి వచ్చిన సమాచారం గురించి

MR.SPEAKER: I have to announce to the House. Further to the message dated 12th December, 2013, to-day I have received another message from the President of India under Article 3 of the Constitution of India. Now the Secretary, Legislature will lay the said message as received from the President of India on the Table of the House

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

SECRETARY, LEGISLATURE: With the permission of the Hon'ble Speaker, I beg to lay on The Table of the House the message dated 23rd January, 2014 received from the President of India under Article 3 of the Constitution of India:

**Message from the Hon'ble President of the Republic of India dt. 23rd January, 2014, Government of India.**

**WHEREAS the Government of India, after taking into consideration all factors, propose that a Bill to provide for the formation of the State of Telangana by reorganisation of the existing state of Andhra Pradesh and for matters connected therewith, should be introduced in Parliament as early as practicable;**

**AND WHAREAS in pursuance of the privoso to article 3 of the Constitution of India, the Bill entitled "The Andhra Pradesh Reorganisation Bill 2013, " has been referred to the Legislature of the State of Andhra Praedesh for expressing its views thereon by the 23rd of January 2014;**

**AND WHEREAS the Government of Andhra Pradesh considers it expedient to seek further period till the 20th day of February, 2014 for the Legislature of the State of Andhra Pradesh for expressing its views on "The Andhra Pradesh Reorganisation Bill 2013";**

**NOW, THEREFORE, in pursuance of the proviso to article 3 of the Constitution of India and after considering the need for expeditious introduction of the Bill in Parliament, I hereby allow a further period till the thirtieth day of**

**January, 2014 to the Legislature of the State of Andhra Pradesh for expressing its views on "The Andhra Pradesh Reorganisation Bill 2013".**

**Sd/-**
**(PRANAB MUKHERJEE)**
**PRESIDENT OF INDIA**

MR.SPEAKER: Now that the President of India has allowed further time till 30th January, 2014 to debate over "The Andhra Pradesh Reorganization Bill, 2013", I am calling for the meeting of the Business Advisory Committee in my chambers.

Now I am adjourning the House to meet again after the BAC meeting is over.

(The House then adjourned at 3.59 p.m. for the purpose of holding the meeting of the Business Advisory Committee, to meet again immediately after the BAC meeting was over.)

సాం.5.30 BVR/KV

(After the break the House re-assembled at 5.37 P.M., with the Hon'ble Deputy Speaker in the Chair)

MR.DEPUTY SPEAKER: I am to inform to the House that during the course of the Meeting of the Business Advisory Committee which has just now concluded. It has been decided to conduct the Business of the House upto 30th January, 2014.

Now, the House is adjourned to meet again tomorrow at 9.00 A.M on Friday, the 24th January,2014.

(Then the House was adjourned at 5.39 P.M., to meet again tomorrow at 9.00 A.M on Friday, the 24th January,2014).